# Telugu Jyothi

A Literary Magazine fro
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక




పాఠకులకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు



New Year & Sankranthi Greetings to our readers


Visit TFAS Home Page http://www.tfas.net ❁ December 2001 – January 2002


PRSRT STD
US Postage PAID

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/977

# From the President

December 2001/January 2002

తెలుగు జ్యోతి పాఠకులకు,

నూతన సంవత్సర శుభాకాంక్షలు.

అతి సులభంగా విలువలు మారుతున్న ఈ ప్రపంచంలో, మారని విలువలు అపురూపమని తెలియచేసే ఈ 2002 సంవత్సరం తిరిగేసి చదివినా విలువ మారనిది. ఈ ప్రత్యేకత సహస్రాబ్దికోమారు వస్తుంది.

కిడాంబి రఘునాథ్ గారు వ్రాసిన విధంగా క్రొత్తొక పాతైనప్పటికీ - పాత ఒక రోత కాకుండా ఉండాలనే సదుద్దేశంతోనే ప్రస్తుత కార్యవర్గం పదవులనుంచి తప్పుకుంటున్నారు. నూతన సంవత్సరంలో, నూతన కార్యవర్గ నాయకత్వంలో తె.క.స. నిత్య నూతనంగా వెలగాలని మా కోరిక.

ఆంధ్రులు అమెరికాకు వలస వచ్చి మూడు దశాబ్దాలు నిండిన పిదప, ప్రప్రథమంగా ఒక ప్రవాసాంధ్రుడు న్యూజెర్సీ అసెంబ్లీకి ఎన్నికవడం తెలుగువారందరికీ గర్వకారణం. శ్రీ చివుకుల ఉపేంద్రగారి గౌరవార్థం, డిసెంబర్‌లో తె.క.స. జరిపిన విందు కార్యక్రమంలో మన భారతీయులకు హితుడు - సన్నిహితుడైన N.J. Congressman Frank Pallane ముఖ్య అథిగా విచ్చేయడం - స్వల్ప వ్యవధిలో 120 మందికి పైగా హాజరై సభను విజయవంతం చేయడం - తె.క.స. కార్యవర్గమునకు ముదావహం. ఆనాడు వెచ్చేసిన వారందరికీ తె.క.స. తరపున కృతజ్ఞతాభివందనములు.

భోగి పండుగ రోజున ప్రతి ఇంట భోగి మంటలు లేకున్నా క్రమం తప్పకుండా న్యూజెర్సీ తెలుగు వారు ఇంటింటా భోగిపళ్ళు పోసారు. జనవరి 13వ తేదీన తె.క.స సభ్యులు, శ్రేయోభిలాషులు, శ్రీ బండారు రాజారావుగారి షష్ఠిపూర్తి మహోత్సవం వారి సతీమణి సారథ్యంలో, స్వగృహంలో చక్కగా సరదాగా జరిగినది. అదే రోజున మన సభ్యులు శ్రీకొవ్వాలి గోపాల కృష్ణగారింట ఎడిసన్‌లో తెలుగు పాఠశాల ప్రారంభమైంది. తొలిదినమే 30 మంది పిల్లలు వచ్చారు. Plainsboro ప్రాంతంలో కూడ తెలుగు స్కూలు ప్రారంభించవలెనని సంకల్పం. సంగీతమూర్తి త్రయదినోత్సవం మార్చి 16 వ తేదీన బ్రిడివాటర్ దేవాలయప్రాంగణంలో జరుగనున్నది.

సంక్రాంతి కార్యక్రమానికి దాదాపు 100మంది చిన్నారులు పాల్గొనవలెనని ఉత్సాహంగా ముందుకు రావడం గుర్తించదగ్గ విషయం. ఏటేటా ఇదే విధంగా "సంక్రాంతి"కి ప్రత్యేక పిల్లల కార్యక్రమం జరపడం చాలా అవసరం. Youth Excellence Award for "General Excellence" చి. దీపక్ (డా. పినిశెట్టి ప్రసాద్‌గారి కనిష్ఠ పుతుడు) కు ఇవ్వడమైనది. ప్రతిభావంతుడైన ఈ చిరంజీవికి తె.క.స. శుభాకాంక్షలు.

ఈ సంవత్సరం "తానా" సభ్యత్వ రుసుము (10/person/2years) హెచ్చించడమైనది. మార్చి1వ తేదీలోగా ఈ రుసుము కట్టవలసి ఉన్నది. లేనిచో - రానున్న తానా ఎన్నికలలో అభ్యర్థులుగా -ఓటర్లుగా పాల్గొనేందుకు అర్హులుకారు. దయయుంచి తె.క.స. సభ్యులందరూ ఈ విషయం తీవ్రంగా ఆలోచించి మీ సభ్యత్వ రుసుము (TFAS-TANA Membership) తె.క.స. అధ్యక్షురాలికి వెంటనే పంపవలసింది. లేదా తానా సంస్థలో జీవిత సభ్యత్వం తీసుకోవలసినదిగా కోరుతున్నాము.

గత నాలుగేళ్ళుగా తె.క.స. చేపట్టిన సాంస్కృతిక - సారస్వత కార్యకలాపములకు చేయూతనిచ్చి సహకార బలంతో ఈ సంస్థను పెంపొందించిన ఘనత సభ్యులందరిది. మనస్ఫూర్తిగా వండి సాయపడిన అన్నపూర్ణలకు, కోరిన విధంగా చక్కని నృత్యములను తీర్చిదిద్దిన నాట్యకళాకారిణులకు, తె.క.స. స్టేజీకి వన్నె తెచ్చిన మన చిన్నారి యువతకు, పసందైన పాటలతో పేరు తెచ్చిన గాయనీ గాయకులకు, భావరసగర్భితంగా తెలుగు నాటకములను ప్రదర్శించిన నటీనటులకు, కార్యక్రమాలకు తప్పక హాజరై ప్రోత్సాహించిన ప్రేక్షకులకు, కార్యవర్గం చేసిన పొరబాట్లను మనస్ఫూర్తిగా మన్నించి ఆదరించిన సభ్యులకు, తె.క.స. క్షేమంకోరి చక్కని విశ్లేషణలతో సలహాలిచ్చి సాయపడిన స్నేహితులకు, తెలుగుజ్యోతి ప్రచురణలో శ్రమదానం చేసిన సాహితీ ప్రియులకు, ప్రస్తుత కార్య వర్గం తరపున ధన్యవాదాలర్పిస్తున్నాము.

త్రికరణ శుద్ధిగా నేను చేసిన పనులన్నింటికీ వెనుక తమ బుద్ధి బలంతో కర్ణ చక్షువులుగా పనిచేసి, నన్ను అర్థం చేసుకొని నన్ను తీర్చిదిద్దిన పెద్దలు- జ్ఞాన వృద్ధులు శ్రీ దామా వెంకయ్యగారు, Dr. K.V.Rao గారు, శ్రీ భావరాజుమూర్తిగారు, శ్రీ చలికొండ రామకృష్ణగారు. వీరికి నేనెంతో ఋణపడిఉన్నాను. విరామం లేని కార్యకలాపాలకు చేదోడుగా నిలిచి సహకరించిన శ్రీవారు శ్రీ కొచ్చెర్లకోట కృష్ణగార్కి తోటికార్యవర్గపు సభ్యులకు వారి జీవిత భాగస్వాములకు, ఇంకా ఎందరెందరో మహానుభావులు ఆప్తులు- ఆత్మీయులు అందరికీ నా కృతజ్ఞతాభివందనములు.

కళాసమితి అధ్యక్షురాలిగా అందుకోండి నా తుది నమస్కారాలు.

"అనుకోలేదని ఆగవు కొన్ని - అనుకున్నామని జరగవు అన్నీ,
జరిగేవన్నీ మంచికనీ - అనుకోవడమే మనిషిపని".

మీనేస్తం. జనని

సంక్రాంతి ముగ్గులు








ఉప్పల అలేఖ్య
ఎడిసన్, న్యూజెర్సీ

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)
10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 18 సంచిక : 6

డిసెంబరు 2001 - జనవరి 2002

**Board of Trustees 2000 &2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
16 Fela Dr.
Parlin, NJ 08859
(732) 525-3156
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com
**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala

## మా మాట

జనవరి 8, 2002, భారత అమెరికన్ల చరిత్రలో లిఖించవలసిన రోజు. నెల్లూరు లో జన్మించిన గౌరవనీయ చివుకుల ఉపేంద్ర న్యూజెర్సీ శాసనసభలో మొట్టమొదటి ఏషియన్ అమెరికన్ శాసనసభ్యుడిగా పదవీస్వీకారం చేశారు.. ఆయన మన సంఘకార్యక్రమములో పలుసార్లు పాల్గొన్నారు. మనందరిలాగే వలసవచ్చి ఎన్నో ఒడిదుడుకులను దాటి ఈ స్థానాన్ని సాధించారంటే తెలుగువారందరికీ గర్వకారణము. మనమందరము ఆయనకు అండగా నిలబడి ఆయన కర్తవ్యనిర్వహణలో సంపూర్ణసహకారాలు అందించాలి. ఇంకో రెండేళ్ళలో మళ్ళీ ఎన్నికలు జరుగుతాయి. మళ్ళీ ఆయన్ను గెలిపించడానికి తగిన ప్రయత్నాలు ఇప్పటినుండే మొదలుపెట్టాలి. ఇంకా మున్ముందు ఎన్నో ఉన్నతశిఖరాలను అధిరోహించుటకు తగిన ప్రోత్సాహం యిస్తారుగా!

ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఏదోరకమైన ఉగ్రవాద ఉపద్రవం ముంచుకొస్తున్నది. సంఘం తమ సంఘేతరధోరణులను నిరసించిందనే ఉద్రేకంతో ఆ సంఘాన్నే మారణహోమంతో రూపుమాపు చేయాలనే ఉద్దేశ్యాలు ప్రమాదమైనవి. పరిస్థితులు ఈ దశకు చేరుకోకముందే ప్రభుత్వాలు, సంఘాలు, ప్రజలు తగిన సామరస్య చర్యలను చేపట్టాలి. కాలం, ప్రజలు ఒకేరకంగా ఉండవు.. మనుష్యుల మనస్తత్వాలు, ఆశలు మారుతూవుండడం సహజం అయితే ఈ మార్పులు సంఘు మనుగడకే ముప్పువచ్చేటట్టయితే, ఆ మార్పులలోనీ సాధకబాదకాలను క్షుణ్ణంగా చర్చించి ఆ మార్పులలో చేర్పులు చేయాలి. ఉగ్రవాదాన్ని గర్హించాలి. విసర్జించాలి. మరి మీరేమంటారు.

ఇట్లు మీ నేస్తం...... కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1 | అధ్యక్షుని తొలిపలుకు | 3 |
| 2 | మామాట | 4 |
| 3 | హైదరాబాదు లేఖ -ప్రొ. ముదిగొండ శివప్రసాద్ | 5 |
| 4 | సంక్రాంతి | 6 |
| 5 | Passing through ….. -Vijay Palaparty | 7 |
| 6 | Garlic : the Indian panacea - Dr. S.Vedavathy | 9 |
| 7 | బుద్ధుని శాపము - ప్రొ. ముదిగొండ శివప్రసాద్ | 13 |
| 8 | శ్రీ మహాగణాధిపతి కృతులు -ద్వారంవి.జె.లక్ష్మి | 15 |
| 9 | ఈ తెలంగాణా కోటి యుద్ధాల వీణ | 18 |
| 10 | చావు నా చేతిలో లేదు - పద్మశ్రీ ఎస్.వి.రామారావు | 21 |
| 11 | పడతి - పతాక -సుప్రభ | 21 |
| 12 | రేపు - సీ యస్సీ మురళి | 23 |
| 13 | చిరస్మరణీయుడు ఆత్రేయ -శ్రీ రాజా | 27 |
| 14 | ప్రవాసాంధ్ర కానుక-పులవర్తి రామరాయ కవి | 31 |
| 15 | మెఱుపులు - వేమూరి వేంకట రామనాథం | 32 |
| 16 | Happy New Year - Bulusu Lakshman | 33 |
| 17 | Sri Krishna Deva Rayalu - P.V.Arunachalam | 35 |
| 18 | Matrimonials | 37 |

### ముఖచిత్రం

డూడూ బసవన్న

చిత్రకారిణి : శ్రీమతి ఈశ్వరి అవనిగడ్డ

**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# హైదరాబాదు లేఖ - జనవరి 2002

(క్రమం తప్పకుండా శ్రీ ముదిగొండ శివప్రసాద్ గారు తమ లేఖలను పంపిస్తూనేవున్నారు. కానీ, తెలుగు జ్యోతి ప్రచురణ సమయానికి అందక, తరువాతి జ్యోతిలో ప్రచురిద్దామంటే విశేషాలు పాతబడిపోయాయనే ఉద్దేశ్యంతో కొన్ని ప్రచురింపబడలేదు. ఇకమీదట సకాలంలో ప్రచురింపజేయమనుకుంటాము. ఈ లేఖలో కొన్ని సాంస్కృతిక వార్తలు పాతవయినా కొంతమంది తెలుగు జ్యోతి పాఠకులకు ఇంకా క్రొత్తవిగానే ఉంటాయనుకుని ప్రచురిస్తున్నాము. పాఠకులు తమ ఉద్దేశ్యాలను తెలుపుతారుగా.. .... కి.ర.)

సంక్రాంతి పండుగ రంగవల్లులతో తెలుగునాడు కళకళలాడింది. సరిహద్దులలో ఉద్రిక్తత హైదరాబాదుతో సహా దేశంలో అనేకప్రాంతాలలో వ్యాపించిన ఉగ్రవాద కార్యకలాపాలు జాతిని దిగ్భ్రాంతులను చేస్తున్నది. రాష్ట్రంలో చంద్రబాబుకు, కేంద్రంలో ప్రజాప్రతినిధులకు భద్రతలేకుండా పోయింది. ఇంత జరుగుతున్నా బిన్‌లాడెన్‌ను ఇండియాలో కొన్నిచోట్ల సమర్ధించడం ఆశ్చర్యకరం. పార్లమెంటులోనే కొంతమంది దేశద్రోహనేరం క్రింద పట్టుబడ్డారు.

నోరి నరసింహశాస్త్రిగారి జయంతి ఉత్సవాలు బాగా జరిగాయి. నవ్యసాహితీ సమితి తమ స్వర్ణోత్సవాన్ని జరుపుకొన్నది. శ్రీ మద్దాళి సుబ్బారావుగారు ఆంగ్లంలో శ్రీ రమణమహర్షి మీద వ్రాసిన గ్రంథం ఆవిష్కరింపబడింది. ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ యం.వి.ఆర్. శాస్త్రిగారు రచించిన కాశ్మీర్ కథ గ్రంథం బహుళప్రచారం పొందింది. తెలుగులో కాశ్మీర్ సమస్యమీద వచ్చిన మొట్టమొదటి సమగ్రగ్రంథం ఇది. స్వదేశీ జాగరణ్ మంచ్ వారి స్వదేశీ మేలా, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన లక్షలాది ప్రేక్షకులను ఆకర్షించింది. నగరాన్ని అందంగాదిద్దే నిమిత్తం ఫ్లైఓవర్లు నిర్మించారు. ఎన్‌టిఆర్ నందనోద్యానాలు రూపొందించారు. అయితే సామాన్యుడి ఆర్థికస్థాయి దరిద్రరేఖను దాటలేదు.

సుప్రసిద్ధ సినీకళాకారులు అశోక్ కుమార్, శివాజీ గణేశన్‌లు పోవటం అందరినీ దుఃఖంలో ముంచివేసింది. శ్రీ విద్య సేవాసమితి రూపగుంత ప్రసాదరావుగారు, స్వాతంత్ర్యసమరయోధులు కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు, మాదల వీరభద్రరావుగారు, సుప్రసిద్ధ కథకులు, విమర్శకులు ఆర్. ఎస్. సుదర్శనంగారు పోవటం విచారకరం.

తెలుగుచలనచిత్రరంగం దాదాపు పతనావస్థకు చేరుకుంది. టీనేజ్‌పిల్లల సినిమాలతో థియేటర్లు నిండిపోయాయి. రసము, కథ, ఔచిత్యము అన్నీ నశించిపోయాయి. టీవి సీరియల్స్ గురించి ఎంత తక్కువ వ్రాస్తే అంతమంచిది.

తుమ్మపూడి కోటేశ్వరరావుగారు రచించిన ఆముక్తమాల్యద - సౌందర్యలహరి వ్యాఖ్యానము అనే బృహద్గ్రంథం జాతీయపరిషత్‌వారిచే హైదరాబాదులో ఆవిష్కరింపబడింది. గోదాదేవివర్ణనను లలితాసహస్ర నామములతో సమన్వయం చేయటం ఈ గ్రంథం ప్రత్యేకత.

ప్రముఖకాంగ్రెసునాయకుడు ద్రోణంరాజు వారు కాంగ్రెసునుండి, బి.జె.పి నాయకుడు నరేంద్ర బి.జే.పి నుండి బయటకు వచ్చారు. ప్రత్యేక తెలంగాణా కావాలి అనే నినాదం మళ్ళీ ఊపునందుకుంది.

ఘంటసాల పాటలపోటీలు, సినీప్రముఖులకు వార్షిక పురస్కారాలు ఏకపద్ధతిలో నీరసంగా సాగుతున్నాయి. తిరుమల రామచంద్రగారి హంపీనుండి హరప్పాదాకా పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. ( ఈ పుస్తకం అజోవిభోవారు ప్రచురించారు. కావలసినవారు శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ, (973) 688-4773, గారిని సంప్రదించండి..... కి.ర. ) దేవాలయాలలోని అర్చకులపై ప్రభుత్వవేటు పడింది. ముఖ్యంగా హిందూదేవాలయాల నిధులను అన్యథా వినియోగించటం వివాదాస్పదమయింది. తిరుపతివంటి పుణ్యక్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తారుట.. శుభం !! క్రొత్త ఆంగ్లసంవత్సరం, క్రొత్త ఆశలు - అంతా చిత్రభాను కోసం ఎదురు చూస్తున్నారు. మళ్ళీవ్రాస్తాను. శుభాకాంక్షలతో,

*మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132 బి. సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు - 500 013, ఆం.ప్ర. ఫోను (040) 761 4668.*

## గతనెలలలోని విశేషాలు

భారతదేశంలో పోస్టల్ రేట్లు, కార్డు 50 పైసలు, కవరు 4 రూపాయలు, బుక్‌పోస్ట్ 3 రూపాయలకు పెరిగాయి. చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నా, నక్సలైట్ల బెడద, ప్రత్యేక తెలంగాణా ఉద్యమం రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్నాయి. తానాసభలకు యోగ్యులకన్నా, అయోగ్యులను ఒత్తిడిచేసి పిలిపించుకున్నారని తీవ్రంగా విమర్శలు వచ్చాయి. నగరంలో సభలసంఖ్య పెరిగింది. జనం పలుచబడ్డారు. ప్రముఖ చలనచిత్ర దర్శకులు ప్రత్యగాత్మ, తిరుపతిస్వామి కన్నుమూశారు. సూపర్‌స్టార్లతో తీసిన సినిమాలు ఫ్లాప్‌కావటం, చిన్న నటులతో శ్రీ రామోజీరావుగారు తీసిన నువ్వేకావాలి సూపర్ హిట్ కావటం చలనచిత్రరంగంలో సంచలనం సృష్టించింది. సద్గురు శివానందమూర్తిగారు వారంరోజులపాటు సంగీత, సాహిత్య, సాంస్కృతిక సభలను నభూతోనభవిష్యతి అన్నట్లు హైదరాబాదులో నిర్వహించారు. సుప్రసిద్ధ యాదగిరినరసింహస్వామి ఆలయంలో దొంగలు పడ్డారు. తిరుపతిలో లడ్డులు చాలటం లేదని మరొక లడ్డు వంటశాలను ప్రారంభించారు!! ఆధ్యాత్మికత ఎవరికి కావాలి? ఆర్టీసీ సమ్మెతో చంద్రబాబుపై ప్రతిపక్షాలు కక్ష సాధించాయి. మధ్యన సామాన్యపౌరులు నలిగిపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పు 42,000,00,00,000 (నలభైరెండువేలకోట్ల రూపాయలు). ఎవరు తీరుస్తారో? ముందు అనావృష్టి, తరువాత అతివృష్టి, ఈ రెండూ ఈసంవత్సరం రాష్ట్రాన్ని దెబ్బతీసాయి. వందరూపాయలనోటుకు విలువలేకుండా పోయింది. అందుకని ఒక మంచి వందరూపాయలనోటుకు, మూడు వందరూపాయల దొంగనోట్లు ఇచ్చే వ్యాపారం సికిందరాబాదులో, విజయవాడ కనకదుర్గ సాక్షిగా జరుగుతుంటే పోలీసులు ఆరెస్టు చేశారు. ఆశాభోంస్లేకు ఈ సంవత్సరం దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం లభించింది. మహా విద్వాంసులు రవ్వా శ్రీ హరిని ద్రవిడియన్ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నిర్ణయించి ప్రభుత్వం మంచిపని చేసింది. తెలుగు విశ్వవిద్యాలయంలో అవినీతిపై పరిరక్షణసమితి పేరుతో పోరాటం జరుగుతున్నది. అవార్డులు అమ్మకానికి పెట్టారని అరోపణలు వచ్చాయి. ప్రముఖ కళాకారులు రామకృష్ణ (సినీరంగం), చుండూరి మధుసూదనరావు (నాటకరంగం), రాజ్యం సిన్హా (సాంస్కృతిక రంగం) కన్నుమూశారు. జ్యోతిష్యం శాస్త్రం అవునా కాదా అని చర్చ జరుగుతోంది. హేతువాదులు, సౌమ్యవాదులు, ఎన్‌డియే ప్రభుత్వ వ్యతిరేకులు జోస్యం పాఠ్యాంశంగా బోధించకూడదు అంటూ గొడవచేస్తున్నారు. కిన్నెర థియేటర్స్‌వారు రావుగోపాలరావు నాటకోత్సవాలు, నృత్యకిన్నెర వార్షికోత్సవాలు, స్థానం నరసింహారావు శతజయంత్యోత్సవాలు పెద్ద ఎత్తున జరిపి ప్రశంసలనందుకున్నారు. నృత్యకిన్నెర అధినేత్రి శ్రీ మతి ఉషాగాయత్రికి హంస పురస్కారం లభించింది. అంత్రాక్స్ భయం భారతంలో కూడా ప్రారంభమయింది. ప్రజలు నిరోధక ఇంజక్షన్లు తీసుకుంటున్నారు. ఫిబ్రవరిలో హైదరాబాదులో పురపాలకసంస్థ ఎన్నికలు జరుగబోతున్నని. ఏమౌతుందో చూడాలి...

# సంక్రాంతి

సంక్రాంతి, లేదా సంక్రమణము అంటే మారడం అని అర్థం. సూర్యుడు మేషాది ద్వాదశ రాసులందు క్రమంగా పూర్వరాశి నుంచి ఉత్తరరాశిలోకి ప్రవేశించడం సంక్రాంతి. అందుచేత సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులు వుంటాయి. అయినా పుష్యమాసంలో హేమంత ఋతువులో శీతగాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే 'మకర సంక్రాంతి'కి ఎంతో ప్రాముఖ్యం వున్నది. ఇది జనవరి మాసంలో వస్తుంది. మకర సంక్రాంతి రోజున, అంటే జనవరి 14 తేదీన సూర్యుడు ఉత్తరాయణ పథంలో అడుగుపెడతాడు. ఈరోజు నుంచి స్వర్గద్వారాలు తెరచి వుంటాయని పురాణాలు పేర్కొన్నాయి.

సంక్రాంతి ముందురోజు భోగిపండుగ. సంక్రాంతి మరునాడు 'కనుము' పండుగ.

రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో సంక్రాంతి పండుగ వస్తుంది కాబట్టి రైతుల పండుగగా దీన్ని అభివర్ణిస్తారు. పండుగ నెలరోజులు వాకిళ్ళలో ప్రతిరోజు పేడతో కలయాపి చల్లి రంగురంగుల ముగ్గులు ఎన్నెన్నో తీర్చిదిద్దుతారు. ఆవుపేడతో గొబ్బిళ్లు చేసి పసుపు కుంకుమలు అద్ది, బంతిపూలతో అలంకరించి స్త్రీలు పూజలు చేస్తారు. సంక్రాంతి అసలు స్వరూపం చూడాలంటే పల్లెటూళ్ల నెలవులు. రంగురంగుల నూతన దుస్తులు ధరించి ఒక వంక కన్నె పిల్లలు గొబ్బి పాటలు పాడుతూ, బొమ్మల కొలువు పెట్టి నృత్యాలు చేస్తుంటే, మరోవంక భిక్షాటన చేసే రకరకాల వారు ప్రత్యక్షమవుతారు.

'డుబుడుబు డుక్కుడుక్కుమని' బుడుబుక్క కొడుతూ, జోస్యపు కబుర్లు చెబుతూ బుడబుక్కల వాళ్ళు రాగా, 'అంబ బలిబలి జగజ్జననీ పల్కుమటుంచు' పంబల వాడు వస్తాడు.

'అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికి దండం పెట్టు' అంటూ గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తూ కొత్తగా వచ్చిన ధాన్యాన్ని అడుక్కుంటారు.

నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా 'హరి హరి రంగ హరిలో రంగ' అంటూ సాతాని జియ్యరు వస్తాడు.

రుద్రాక్ష పూసలతో కుట్టిన గోపురాకారపు టోపీదాల్చి – కనురెప్పలను కూడా కలిపి కణతల వరకు ఫాలమున విభూతి కట్లు పెట్టుకుని– గంట గణగణమ్రోగిస్తూ 'హరహరా పాహి! మాంపాహి! శరణు శరణు శంకరా' అంటూ జంగమదేవర ఓంకార శంఖారావంతో తరలివస్తాడు. కోడి పుంజాల పందాలు, పొగరెక్కిన పొట్టేళ్ల బలప్రదర్శన కూడా ఈ పండుగ సందర్భంలో జరుగుతాయి.

మూయబడెన్ యమాలయపు ముఖ్య కవాటము ప్రాణికోటికిన్
తీయబడెన్ సురాలయపు దివ్య కవాటము, దక్షిణాయనా
ధ్యాయ సమాప్త్యనంతర మనంత విహాయస చారి సూర్య నా
రాయణు డుత్తరాయణ పరాయణుడైన శుభాహమందునన్



పసిడి గన్నేరు పూల పట్టు పీతాంబర
చ్ఛవులు దిక్కుల నిండ చౌకళింప
నింగి రంగు హెరంగు వంగపూరైక బు
త్తడి యురమ్ము భరమ్ము తడబడంగ
కొదమ రాయంచల గుమి నవ్వు మొల్ల పు
వ్వుల దండ పేరురస్థలి చలింప
పొగవన్నె మంచు ముసుగు దుకూలమునుండి
మిసిమి మైచాయ క్రమ్మించు లీన

ఘన వినీల కచగ్రంథి కలిత హరిత
మరువక దళ నిబద్ధ సేమంతి దామ
మంజరీ సౌరభ ఘుమం ఘుమాయిత హరి
దంతమయి వచ్చె మకర సంక్రాంతి లక్ష్మి

తెల్లని ముత్తెముల్ చిదిమి తీరిచినట్లు రచించు ముగ్గుల పం
దిళ్లను గొబ్బిదేవర ప్రతిష్ఠ లొనర్చుచు నాంధ్రసుందరుల్
చల్లిరి కుంకుమల్ పసుపు, చారుకర ప్రచల త్ప్రశస్త వి
ద్యుల్లతి కాభ హేమవలయోత్థ ఘలంఘల మంజు ఘోషలై

- పల్లా దుర్గయ్య

## సంక్రాంతి లక్ష్మి

రావమ్మా మహాలక్ష్మి రావమ్మా!
రావమ్మా మహాలక్ష్మి రావమ్మా!

నీ కోవెల ఈ యిల్లు కొలువై ఉందువుగాని!
నీ కోవెల ఈ యిల్లు కొలువై ఉందువుగాని
కొలువై ఉందువుగాని – కలుముల రాణి! ||రా||

గురివిందా పొదకిందా – గొరవంకా పలికే
గోరింట కొమ్మల్లో కోయిల్లు పలికే
తెల్లారి పోయింది – పల్లె లేచింది
పల్లియలో ప్రతి యిల్లూ కళ్ళూ తెరచింది ||రా||

కడివెడు నీళ్ళూ కలాపిచల్లి గొబ్బిళ్ళో గొబ్బిళ్ళు
కావెడు పసుపూ గడపకు పూసి గొబ్బిళ్ళో గొబ్బిళ్ళు

ముత్యాల ముగ్గుల్లో ముగ్గుల్లో గొబ్బిళ్ళు
రతనాల ముగ్గుల్లో ముగ్గుల్లో గొబ్బిళ్ళు
కృష్ణార్పణం ||రా||

– కృష్ణశాస్త్రి

## యదుకుల కాంభోజి–ఆది

కొలని దోపరికి–గొబ్బిళ్ళో యదు
కుల స్వామికిని –గొబ్బిళ్ళో!

కొండ గొడుగుగా –గోవులు గాచిన
కొండొక శిశువుకు –గొబ్బిళ్ళో!
దుండగంపు దై–త్యుల కెల్లను తల
గుండు గండనికి – గొబ్బిళ్ళో!

పాపవిధుల శిశు–పాలుని తిట్టుల
కోపగానికిని –గొబ్బిళ్ళో!
ఏపున కంసుని –ఇడుమల బెట్టిన
గోపబాలునకు –గొబ్బిళ్ళో!

దండి వైరులను –తరిమిన దనుజుల
గుండె దిగులునకు –గొబ్బిళ్ళో!
వెండి పైడియగు –వేంకటగిరిపై
కొండలయ్యకును –గొబ్బిళ్ళో! – అన్నమయ్య

కుంకుమంబులు చల్లి గొబ్బిముద్దలు వెట్ట
పగడాల సొగసును పరిహసింప
పక్షివ్రాలిన భంగి పసుపు ముగ్గులు దీర్ప
పుష్యరాగంబులు పొలుపు మీఱు
రంగార దీర్చిన రంగవల్లిక గుంపు
కన్నెతీగల వోలె వన్నె గుల్క
జడలోని మల్లెలు జాఱి యుండిన చోటు
ముత్యాల సొగసుతో ముచ్చటాడ

చీర కుచ్చిళ్ళు పదముల చిందులాడ
తెనుగు వాకిండ్ల దిరిగెడు తీగ బోండ్లు
సరస సల్లాపములు సేయు సమయమందు
పుట్టినింటికి వచ్చెను పుష్యలక్ష్మి

కాళ్ళ కడియాలు కరముల కంకణాలు
మధుర మధుర స్వరంబుల మాటలాడ
ఆంధ్ర గృహము గారాబుటాడు బిడ్డ
వనిత సంక్రాంతి యిల్లన వచ్చునపుడు

–దేవులపల్లి రామానుజరావు 'పచ్చతోరణం'

(ఈ వ్యాసం, పాటలు గేయాలు, డా. ద్రోణవల్లి రామమోహనరావు గారు ప్రచురించిన 'దేశభాషలందు తెలుగు లెస్స' అనే సంకలనంనుండి వారిసౌజన్యంతో ప్రచురించాం. తెలుగు సంస్కృతికి ప్రతీకలైన ఈ సంక్రాంతి వేడుకలు ఆంధ్రదేశంలో ఏ కొద్దిప్రాంతాలలో తప్ప, చలనచిత్రాలలోకానీ, దూరదర్శన్‌లో కానీ, ఫోటోలలో కానీ చూడవలసిందేకానీ, ఈ తరంవాళ్ళు ప్రత్యక్ష అనుభవానికి నోచుకోలేదు. భవిష్యత్తులో పునర్భవం అవుతాయని ఆశిద్దాం.... కి.ర. )

తెలుగు జ్యోతి కి రచనలను పంపండి.

### *Passing Through The Train Station at Varkala*

*Men and women weave a tense Indian tapestry*
*pushing for a seat in the rusted train cars.*

*A beggar fills my eye,*
*smiling on his way.*
*I close my eyes and look at the ground.*

*Little girls in old frayed skirts run in circles.*
*They find a one rupee coin in the middle of the dusty station.*

*The men who labor on the tracks stop to smoke*

*The beggar tramples in his affairs.*
*Perhaps there is no scope to quench his thirst or hunger.*

*The little girls run up to the tea stall to buy*
*some chocolate with the coin.*

*The men still on the tracks laugh*
*as they feed a big cloud of smoke.*

*The beggar spills on to the tracks to reach the next station.*
*Tomorrow holds an afterlife of doubt for him.*

*I wait for the next train to zip the cold and open tracks.*
*My destination: Cochin.*

**Vijay Palaparty, Pittsburgh, PA**

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

---

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

---

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# Garlic - the Indian panacea

**Dr. S.Vedavathy, Tirupati AP**

***Garlic*** (English), ***Allium sativum*** (Latin), ***Lasan*** (Hindi) ***,Lasun, Mahakanda, Shuklakanda*** (Sanskrit), ***Tellagadda*** (Telugu), ***Vellapundu*** (Tamil)

**History:** Garlic medicinal uses have been documented for centuries. Hippocrates used garlic vapours to treat cervical cancer. Garlic is said to have given strength to pyramid builders, courage to the Roman legions and fighting spirit to English game cocks. When plague ravaged, Europe people ate garlic daily as a protection against disease. Colonists arriving in America discovered that the Indians knew about the healing powers of a native species of garlic and relied on the plant to treat a variety of medical problems from snakebite to intestinal worms. Taking a cue perhaps from the Europeans, New England settlers strapped garlic cloves to the feet of small pox victims as a cure for the disease. Garlic may well have helped to cure many diseases because it is a potent antiseptic. It was used for that purpose in both World War I and World War II and garlic poultice were placed on wounds, as it is an inexpensive and apparently quite effective replacement for antibiotic. In 1858 Louis pasteur verified garlic antiseptic properties.

**Identification:** It is a perennial herb with underground compound bulbs. The bulb composed of small cloves is identified by its pungent odor. The plant grows to 2 feet with flat long pointed leaves. The flowers (June- July) range from pink to white and usually sterile. The garlic can be cultivated in gardens and fields but requires sunny warm climate. It is cultivated in India and other countries in orient, South Russia, S. E. Europe, Italy, & USA. The plant is a member of the family ***Liliaceae.*** The bulb is used extensively as a spice for chutneys in seasoning vegetables and curries and for flavoring pickles.

**Chemical Constituents:** Garlic contains an acrid volatile oil, which is the active principle allicin. This is produced during crushing and distillation of garlic bulb. It is unstable and by distillation or in the presence of water and oxygen is decomposed into polysulphides which are responsible for the unpleasant smell of volatile oil. Altogether garlic contains three s-alkyl cysteine sulphoxides capable of producing thiosulphinates. Allin or s-2- propenylcysteine sulphoxide is another compound present in the bulb and it constitutes approximately 85% of three sulphoxides. Ajoene is another stable compound discovered after incubation of chopped garlic in methanol and it has antithrombotic effect and the ability to reduce hypelipidaemia (High blood fats).

In addition to organically bound sulphur compounds used traditionally as a nutritional supplement the bulbs are rich in iodine and salicic acid combinations apart from important nutrient and complementary substances containing vitamins of the B group, flavonoids, minerals and trace elements.

**Action & uses**: For centuries garlic has been favored not only as a culinary herb but as a remedy for colds and other respiratory infections, gas pain and intestinal worms.

**Ayurveda & Siddha says-**: It has all rasa except amla
*Root-* katu, *Stem-* kashayam, *Leaf-* tikta, *Top-* lavana
*Bulb-* mathura,
Katu, mathura rasam, katu vipaka, ushna veeryam, snigdham, brahmanam, vrishyam, panchanam, tikshanam, rasayanam, in swasakasam, khustam, krimi, agnimandyam

**Uses in Unani-** Hot3, dry3, paralysis, forgetfulness, tremor, colicky pains of the intestine, internal ulcers of the lungs, secrets semen, chronic fevers. (Nadkarni-vol I p 68)

A German firm (A- Broautigam & Co 29-30, Creman Hamburg 8 ) prepared garlic oil capsules in a cold process without any chemical constituents using only clove of garlic. These capsules renew the blood, cleanse it of all impurities, regulates the digestion and removes all parasites in the intestines and are recommended for diseases of the lungs, arterio-sclerosis, high blood pressure, gout, rheumatism asthma, chronic bronchial catarrah, loss of appetite constipation and worms.

Garlic is applied externally for deafness and pain. Garlic juice mixed with 3 or 4 parts of ordinary or distilled water has been used as a lotion for washing wounds and foul ulcers. ( Nadkarni, Indian Materia Medica, Vol 1, 68, 69)

**Garlic decoction by Chakradatta –** Take of garlic 30 tolas, Water 2 seers, Milk 4 seers: Boil together till the water is evaporated and then strain. Dispensed with milk in small doses in hysteria, flatulence, sciatica and heart problems.

**Svalparasuna pinda** –Take a garlic 12 tolas, asfoetida, cumin seeds, rock salt, sonchal salt, ginger, long pepper, and black pepper each one eighth of a tola: powder them finely and mix. Dose is about 20 grains every morning with decoction of the root of castor oil plant in facial paralysis, hemiplegia, sciatica, paraplegia, and convulsive affections. This medicine should be continued for a month.( Nadkarni)

**Lasunakalka : Sarangadharath**

" Pakva kandhara sonasya gulica nistushee krithaha
patayithvacha madhyastham dhuree kuryata danguram

thadhugra grandanasaya ratrowtakre vinikshipeth
apaneeyacha thanmadya chilayam peshaye tatthaha

Thanmadye panchamamsena churnamesham vinikshipeth
sowvarchalam yavaneecha bharjitham hinghusindavam

katutrikam jeerakascha samabagani churnayeth
ekeekrithya tataswaram kalkam karshapramanathaka

kadhedhagni balapekshi ruthudoshadya pekshaya
anupanam tatakurya deranda srithamanvaham

sarvani kanghajam vata mardischa patantrakam
apasmaram tadhinmada urustambascha gridhaseem

urah prishta kati parsva kuksha peeda krimikshayeth
ajeerna mathapam rosham taptaneeram payogudam

rasonamasnapurusha styejedeta nirantharam
madyam mamsam tadamlscha rasam seneta nityasaha".

(Yogaratnakaram- madhyamakandam PP: 581, 365- 373 )

To remove unpleasant smell garlic cloves are kept one night in buttermilk and removed in the morning and ground into paste. Sowrchalavanam, ajawan, fried asafetida, rock salt, trikatukam, (pepper, long pepper, ginger) cumin in equal quantities is taken and powdered. The powder is added to the paste in the ratio of 1:5 (paste 5 parts) and ground well. Karshaka size medicine is taken along with castor root decoction basing on the condition of the patient to cure vata dosha of the entire body, or one part, unconsciousness, madness, diseases of the thigh, sciatica, chest, back & stomach pain. The patients while taking the medicine should not take the food that causes indigestion, avoid strolling in the sun, and should not be excited. The patient should avoid hot water , jaggery, liquor, mutton and acid foods.

The ancient scriptures have mentioned many therapeutic properties of garlic. The lasuna is useful in whooping cough, bronchitis, asthma, fever, facial paralysis, flatulance, colic, constipation, a tonic dyspepsia, helminthiasis, duodenal ulcers, pulmonary and laryngeal tuberculosis, leprosy hysteria, haemorrhoids, sciatica, otalgia, lumbago, swellings, splenopathy, hepatopathy, pneumopathy, arthralgia and dental caries.

*References:*


1. Astangahrdayam, Uttarasthanam. 39
2. Bhavaprakasam
3. Astangahrdayam, Sutrastanam. 6
4. Susrutasamhita, Sutrastanam. 46
5. Charakasamhita, Sutrasatanam.27
6. Dhanvantarinighantu
7. Rajanighantu
8. Saligramanighantu
9. Rajavallabham
10. Kaidevanighantu.


**Role of garlic in Cancer:** Science is beginning to prove the medicinal properties of garlic that our ancestors took for granted. Recently researchers in Pennysylvannia have shown that by injecting a compound called diallyl disulphide (formed when raw garlic is cut or crushed) that tumors can be reduced by half and that a further compound (S- allylcysteine) can stop cancer causing agents from binding to human breast cells. It is well known that garlic can strengthen the immune system, which is vitally important for fighting cancer. Scientists have correlated garlic intake with reduced nitrite levels in people and fewer deaths from stomach cancer are recorded. It is not known how garlic protects but it may relate to blocking formation of cancer causing compounds stopping their ability to form tumors or even inhibiting the growth of tumor cells. Prof. Michael Wargovich, University of Texas conducted studies on garlic. His group studied the effect of two major purified compounds of garlic dialyl sulphide, which is soluble in oil, and S-allyl cysteine that is water-soluble .He tested these compounds on two models and found that the tumors could be reduced between 50 and 70%. His results had shown that the administration of well-tolerated garlic products might confer important protection from cancer.

**Garlic as an antibiotic:** Garlic is the only herbal drug that can kill infecting bacteria and protect the body from the poisons that are causing infection. It is known that the most sensitive bacterium to garlic is the deadly 'Bacillus anthracis', which produces the poison anthrox. Even Louis pasteur acknowledged garlic to be as effective as penicillin and later studies showed similar activity to a more modern antibiotic- chloramphenicol. It is also reported that the vapor from freshly cut garlic can kill bacteria at a distance of 20 cms. Mycobacterium tuberculosis (T.B) is sensitive to several of the compounds in garlic.

**Garlic and cholesterol:** There are several studies that confirm that garlic can reduce cholesterol. It is a potent antioxidant good for cardiovascular health. Garlic can reduce LDL or bad cholesterol and is a good blood-thinning agent to avoid blood clots that lead to heart attack or stroke. A 12% reduction in total cholesterol was shown over a placebo and this reduction was normally evident after only 4 weeks treatment. (Silagy C.S, Neil HAW, 1994, The Jr. of the Royal College of Physicians Vol 28 No.1: 39-45)

**Garlic and pregnancy:** Taking garlic during pregnancy can cut the risk preclampsia (raised blood pressure and protein retained in the urine). Studies reveal that garlic may help to boost the birth weight of babies destined to be small. The research was carried out by Dr. D. Sooranna, Ms.J.Hirani and Dr. I.Das in the academic dept. of Osteritics & Gynecology at the Chelsea & Westminster Hospital in London, UK.

**Garlic & Impotence:** Garlic improves blood circulation. An enzyme called "nitric oxide synthase" (NOS) is primarily responsible for the mechanism of erection. Studies have recently shown that garlic in certain farms can stimulate the production of NOS particularly in individuals who have low levels of enzymes. The study clearly gives that folklore is now being proven correct.

**Folk medicine claims of Chittoor DT. Andhra pradesh:**

**Anti-partum treatment:** Paste made from the bulbs is fried using cow's ghee and given to the patient who is having labor pains.

**Cuts & wounds:** The bulb is ground along with capsicum seeds and applied on the affected part and bandaged.

**Ear ache:** Squeezed bulbs are boiled in gingelly oil and filtered. Two to three drops of the oil is instilled in the ear.

**Epilepsy:** Yellow yolk of the boiled eggs (5-10), roasted and oil is squeezed. A spoonful of neem oil, garlic juice and a pinch of saffron is added to the oil that is squeezed. Half a teaspoonful of this preparation is given to the patient.and is continued until cure.

**Yanadi tribe** has another therapy that is entirely different from the village folk. 5 gms of red sulphide is soaked in cow's milk and the juice from the bulb is mixed and boiled. The resulting mixture is made into paste and tablets of green gram size. A tablet is given two times a day for about forty days for complete cure.

**Headache due to stress:** Bulb paste is rubbed on the temples.

**Joint pain :** Bulbs cooked in milk are given daily along with cooked rice for about forty days.

**Night blindness:** Juice of the bulb is dropped in the eyes daily until cure.

**Rat bite:** Opium is applied immediately on the poisonous bite to arrest the spread of poison. Later the fried bulb is made into paste and applied on the affected part.

*Officially launched in December 2000 at Ravindra Bharati, Hyderabad by poet laureate Dr. C. Narayana Reddy*




**Selected songs from "Tuhina Kanaalu" are available in 3 audio tapes/CD's:**

Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

**Harivillu**
**Smt. S. Janaki**
**B.V. Balasai**

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

*http://www.pranavamusic.com*

*Contact: (304) 267-8382 / e-mail: eyyunni@yahoo.com*

OFFICE HOURS BY APPOINTMENT

**SRINIVAS S. VASIREDDI, M.D.**

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

**Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P**
(Female Doctor)
**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***
Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## ఆరున్నొక్క ఉత్తమ రచనల పోటీ

(ఏడు రోదన శబ్దం కదా, అందువలన ఆరున్నొక్క అని అవస్థ పడుతున్నాం)

'చిత్రభాను' నామ సంవత్సర ఉగాది, ఏప్రిల్ 13, 2002 సందర్భంగా, కథానిక, కవిత, వ్యాస పోటీలలో ఎంపికైన వాటికి ప్రథమ బహుమతి $116, ద్వితీయ బహుమతి $58 ఇవ్వబడుతుంది.

<u>ఇవి మాకు చేరవలసిన ఆఖరు తేదీ, ఏప్రిల్ 13, 2002..</u>

**ముఖ్య అంశాలు**

౧. తెలుగులో కథానికలు, వ్యాసాలు పదిపేజీలు, గేయాలు నాలుగు పేజీలకు వ్రాతపతిలో మించకూడదు. ౨. ఉత్తర అమెరికా నివాసులైన రచయితల అముద్రిత, స్వీయరచనలను మాత్రమే పోటీకి అంగీకరించబడుతాయి. కలంపేరుతో వ్రాసినా, అసలు పేరు, చిరునామా, ఫోను నెంబరు, ఇ-మెయిల్ అడ్రసు మాకు తెలియపరచాలి. ౩. ఇండియాలో నివసించేవారు తప్ప, ఇతర దేశాల ప్రవాసాంధ్ర రచయితలు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చు. ౪. ఉత్తమ రచనలు అజ్ఞాత న్యాయనిర్ణేతల అభిప్రాయాలను అనుసరించి నిర్ధారించబడుతాయి. ౫. బహుమతి పొందిన రచనలు, ప్రచురణార్థమైన ఇతర రచనలు వీలుని బట్టి పుస్తకరూపేణా ప్రచురిస్తాం.

రచనలు పంపవలసిన చిరునామా,

Vanguri Foundation of America, Inc.,
P.O. Box 1948, Stafford, TX 77497.

For more information:
Pemmaraju Venugopala Rao, ***Work Phone***: (404) 727-4297, ***Fax***: (404) 727-0873, ***email***: phspvr@physics.emory.edu
Vanguri Chitten Raju, ***Work Phone***: (281) 277-0445, ***Fax***: (281) 240-4166, ***email***: rvanguri@wt.net.

## అప్పాజోస్యుల - విష్ణుభొట్ల ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

1994లో ప్రారంభమైన అజోవిభో సంస్థ తొమ్మిదోసారి 2002 వ సంవత్సరం జనవరి 3,4,5 వ తేదీలలో హైదరాబాదులోని ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలోనూ, 6వ తేదీ లలితకళాతోరణంలోనూ ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కార ప్రదానోత్సవం, రాష్ట్రస్థాయిలో నాటికపోటీలు, అజోవిభో ప్రచురణ కార్యక్రమాలు జరుపబడుతున్నాయి.

ఈ సంవత్సరం ప్రతిభామూర్తి పురస్కారం మన మాజీ ప్రధాని, శ్రీ పాములపర్తి వేంకట నరసింహారావు (పి.వి.) గారికి అందజేయడానికి నిర్ణయం జరిగింది. 20 శతాబ్దపు తెలుగువారిలో ఈయన మహోన్నతవ్యక్తి. బహుముఖ ప్రజ్ఞావంతులు, స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయస్థాయిలో పేరొందిన రచయిత, బహుభాషాకోవిదులు, న్యాయవాది, పత్రికా రచయిత, ప్రజాసేవ - సాహితీ-సాంస్కృతిక రంగాల్లో అసమాన కృషీవలుడు. అందుకే ఆయనకు ఈ 2002వ సంవత్సర పురస్కారం అందజేయబడుతున్నది.

ఈ సంవత్సరం నాటికలు 'ప్రాథమిక విద్య - ఆవశ్యకత - సామాజికి బాధ్యత' అనే అంశాన్ని నాటికలుగా మలిచి, ప్రదర్శింపజేసి, అందులో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులనివ్వావని నిర్ణయం జరిగింది. ఈ పోటీలు న్యూయార్క్‌లోని ప్రథమ్ సంస్థవారి సౌజన్యంతో నిర్వహింపబడుతున్నాయి. ఇవేగాక, శ్రీ పి.వి. సాహిత్యంపై సదస్సు, 'ప్రాథమిక విద్య - ఆవశ్యకత - సామాజికి బాధ్యత' పై సదస్సు, శ్రీ పి.వి. జీవిత విశేషాల ఛాయాచిత్ర ప్రదర్శన, కరీంనగర్ జిల్లా జానపద కళారూపాల ప్రదర్శనలను కూడా నిర్వహింపబడుతున్నాయి. అజో-విభో సంస్థ వ్యవస్థాపకులు, న్యూజెర్సీలోని యూనియన్ నివసిస్తున్న డా. అప్పాజోస్యులు సత్యనారాయణ,(తెకస జీవిత సభ్యులు, హితులు, కళాకారులు) మిషిగన్‌లోని డీట్రాయిట్‌లో నివసిస్తున్న డా. విష్ణుభొట్ల రామన్న, టెక్సస్‌లోని ఆస్టిన్‌లో నివసిస్తున్న డా. విష్ణుభొట్ల లక్ష్మన్న గారలు.

# బుద్ధుని శాపము

బొమ్మలు కూడా పగబడతాయని
బూచిగడ్డానికి ఏమి తెలుసురా
కొమ్మలు నరికిన పిప్పల వృక్షం
కోపిస్తుందని ఊహించామా
ఇసుకపర్రలో మొలిచిన గింజలు
వెర్రిమర్రిగా వ్యాపిస్తుంటే
గడ్డములోపలి పలితకేశములు
కాలనాగులై కాటేస్తుంటే
కరుణామయ నేత్రములే రగిలి
కనకాంబరములు మొదుగులైతే
కల్హారములే కపాలమాలగా
కదనగాంధారరాగము పాడెను
హింగుళ మదిలో కథాకళి
పురుషపురములో వృకావళి
చంద్రుడు విరిగిన వెన్నెల తరిగిన
వధ్యస్థలమిది కాబోలు
ఎడారిలోపల దప్పిక తీర్చే
జలముల పాములు కదలాడెన్
శాంతికపోతము తిరిగే వనిలో
లోహవిహంగము పారాడెన్
ధర్మచక్ర సత్కర్మ నిరతికి
శకుని భూమివో సన్యాసం
గగనమునిండా గరుత్మంతుడై
విమాన విహంగ విన్యాసం
చంద్రవంక ఈ వంకకు వస్తే
చీకటివర్షం కురిసింది
బాంబుల దీపావళిపండుగతో
జగమున హర్షం విరిసింది.
ఔనన్నా కాదన్నా ప్రపంచ
యుద్ధ ప్రభాతభేరీ మ్రోగెను
కంసుల హింసాకాండని విరిచి
కూకటివేళ్ళతో పెకిలించండిక
హంసను హింసించే కోనలలో
ఆదర్శం ప్రసవిస్తుందా?
కత్తి కుత్తుకలను నరికేచోట
కారుణ్యం ప్రసరిస్తుందా?
తైలభూమిలో ముసలం పుడితే
దగ్ధజ్వాలల రణారుణం
యుద్ధం వద్దని ఉష్ట్రపక్షిలా
ఇసుకనేల తల నేలదూర్చెదవు?
యుద్ధం కఠోర వాసవము
విశ్వశాంతి తుది ఆదర్శం
బొమ్మల కన్నుల రేగిన ఉప్పెన
మరో మొహంజోదారికి మార్గం
లాడెన్ గడ్డం మార్క్స్ గడ్డం
విశ్వశాంతి రెండూ అడ్డం
గడ్డంకన్నా పెద్దది బుష్
ఉగ్రవాదానికి ఇంక ఫినిష్
బొమ్మలు చెప్పిన కమ్మని కథలను
వినకుంటే అది నీ ఖర్మం
శక్తిరథంలో శాంతి ప్రతిమను
ఊరేగించుట మన ధర్మం
నరులంతా ఇక పాకశాసనులు
నాలుగు దిక్కుల గాంఢీవం
నారీనారీ సత్యభామగా
నరకునిమీదికి హుంకారం
చీకటిలేకయె వెన్నెల లేదు
యుద్ధములేక సుశాంతియె రాదు
శక్తీ శాంతీ బొమ్మా బొరుసులు
రెండుచక్రములు దాల్చిన ఇరుసులు
సిద్ధార్థుని చిరుకోపం చాలును
ఛాందస శక్తులు కథా గతం
విప్లవ రాక్షసి అరాజకంపై
శక్తి ప్రయోగం తథాగతం
పద్మపాణి శ్రీ బుద్ధుని చేతికి
యుద్ధ ఖడ్గమును ఇవ్వాలి
శాంతిబోధ వికసించాలంటే
క్షేత్రం ఎరువుగ వేయాలి
బొమ్మలు కూడా పగబడతాయని
చరిత్ర ధరిత్రిలో చాటెన్.

ఆచార్య ముదిగొండ శివప్రసాద్
Hyderabad, AP.

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# శ్రీ మహాగణాధిపతి కృతులు

శ్రీమతి ద్వారం వి.జె. లక్ష్మి, Tirupati, AP

**1. శ్రీ మహాగణపతి రవతుమాం - గౌళరాగం - తిశ్రజాతి త్రిపుటతాళం**

ప॥ శ్రీ మహాగణపతి రవతుమాం
సిద్ధి వినాయకో మాతంగముఖ ॥శ్రీ॥

అ॥ ప॥ కామ జనక విధీంద్ర సన్నుత కమలాలయ తట నివాసో

మ॥ కా॥ సా॥ కోమలతర పల్లవ పదకర గురుగుహాగ్రజ శ్శివాత్మజః॥

చ॥ సువర్ణాకర్షణ విఘ్నరాజో పాదాంబుజో గౌరవర్ణ వసన ధరో
ఫాలచంద్రో నరాది వినుత లంబోదరో కువలయాస్య విషాణ
పాశాంకుశ మోదక ప్రకాశ కరో భవజలధినావో మూల ప్రకృతి
స్వభావ స్సుఖతరో॥

మ॥ కా॥ సా॥ రవి సహస్ర సన్నిభ దేహో
కవి జన నుత మూషిక వాహో
అవనత దేవతా సమూహో
అవినాశ కైవల్య గేహో ॥శ్రీ॥

**2. శ్రీ మూలాధార చక్ర వినాయకా - శ్రీరాగం ఆదితాళం**

ప॥ మూలాధార చక్ర వినాయకామూల్య వర ప్రదాయక ॥శ్రీ॥

అ॥ ప॥ మూలాజ్ఞాన శోక వినాయక మూలకంద ముక్తి ప్రదాయక ॥

చ॥ సకలీకృత దేవాదిదేవ శబళీకఎత సర్వజ్ఞ స్వభావ
ప్రకటీకృత వైఖరీ స్వభావ పరాభవ ప్రసిద్ధ గజగ్రీవ ॥

మ॥ కా॥ సా॥ వికట షట్చత శ్వాసాధికార
విచిత్రాకార భక్తోపకార
అకళంక విభాస్వర విఘ్నేశ్వర
హర, గురుగుహ సోదర లంబోదర ॥శ్రీ॥

**3. వాతాపిగణపతిం భజేహం - హంసధ్వనిరాగం - ఆదితాళం**

ప॥ వాతాపి గణపతిం భజేహం వారణాస్యం వరప్రదం ॥శ్రీ॥

అ॥ ప॥ భూతాది సంసేవిత చరణం
భూత భౌతిక ప్రపంచ భరణం

మ॥ కా॥ సా॥ వీతరాగిణం వినుత యోగినం
విశ్వకారణం విఘ్నవారణం ॥

చ॥ పురాకుంభ సంభవ మునివర ప్రపూజితం త్రికోణ/ మధ్యగతం
మురారి ప్రముఖాద్యుపాసితం, మూలాధార క్షేత్రస్థితం
పరాది చత్వారి వాగాత్మకం ప్రణవ స్వరూప వక్రతుండం
నిరంతరం నిటల చంద్ర ఖండం నిజ వామకర విధృతేక్షు దండం

మ॥ కా॥ సా॥ కరాంబుజ పాశ బీజా పూరం
కలుష విదూరం భూతాకారం
హరాది గురుగుహ తోషిత బింబం
హంసధ్వని భూషిత హేరంబం ॥

**4. పంచమాతంగ ముఖ గణపతినా - మలహరిరాగం - రూపకతాళం**

ప॥ పంచమాతంగ ముఖ గణపతినా
పరిపాలితోహం సుముఖేన ॥శ్రీ॥

అ॥ ప॥ పంచ భూతాత్మక ప్రపంచోదయాది కరణ । వి
రించి హరి రుద్ర నుతేన, పంచవక్త్ర శివ సుతేన ॥

చ॥ వరదాభయ పాశ, సృణి, కపాల, దంత, మోదక, ము
ద్గరాక్షమాలా కరేణ, కమలాపుర విహారేణ
పురుహూతాద్యఖిల దేవ పూజిత విఘ్నేశ్వరేణ ॥

మ॥ కా॥ సా॥ వర గురుగుహ సోదరేణ సురుచిర లంబోదరేణ
కరుణాంగ గౌరతరేణ కలి మలహరణ వరేణ ॥

**5. హస్తివదనాయ నమస్తుభ్యం - నవరోజు రాగం - మిశ్రజాతి ఏకతాళం**

ప॥ హస్తివదనాయ నమస్తుభ్యం
హాటకమయ మంటపే సింహాసనస్థితాయ ॥

అ॥ ప॥ హస్తి కృత్తి వసన ధరార్చిత, మ
హా గణపాయ, తత్వరూపాయ, స
మస్త భక్తానుగ్రహాయ, మాయాలింగిత విగ్రహాయ ॥

చ॥ కమలోత్పల, పాశ, శంఖ, చక్రేక్షు, కార్ముక, వ్రీహ్యగ
గదా నిజ విషాణ, మాతులుంగ, రత్నకలశ, ధరణ
కరాంబుజాయ, పదపంకజాయ, విమలాయ,
విశ్వోత్పత్తి స్థితిలయాయ, కరుణాలయాయ ॥

మ॥ కా॥ సా॥ హిమాద్రి తనయానన పంకజ హిరణ్యగర్భాం సుమనసే।
ఉమారమణ కుమార గురుగుహ సమాన సరోజాసే,
మహాసే ॥

**6. శ్రీ గణేశాత్పరం నహిరేరే - ఆర్ద్రదేశి రాగం - మిశ్రఝంపెతాళం**

ప॥ శ్రీ గణేశాత్పరం నహిరేరే ॥
శివాది షట్త్రిశత్తత్వ స్వరూపిణి ॥శ్రీ॥

అ॥ ప॥ వాగాది పంచక వ్యాపార రహిత హృదయాగార సంస్థితాత్
యోగిరాజార్చితాత్ ॥

చ॥ మాతంగ వదనాత్, ఉమా రుద్ర దర్శితాత్,
భూత భౌతిక విశ్వపూజిత కళేబరాత్ ।
శ్వేతార్క సుమధరాత్, స్వేతర వివర్జితాత్,
పీతాంబరావృతాత్, బ్రహ్మాద్యుపాసితాత్ ॥
భూతాది నుత పదాంభోజాత్, శివాత్మజాత్,
శీతాంశుధర పరమశివ గురుగుహాగ్రజాత్ ॥పరం నహిరేరే ॥

**7. వల్లభానాయకస్య భక్తోభవామి - బేగడరాగం - రూపకతాళం**

ప॥ వల్లభనాయకస్య భక్తోభవామి

మ॥ కా॥ సా॥ వాంఛితార్థదాయకస్య వరమూషిక వాహనస్య ॥

సమష్టి చరణం ॥ పల్లవపద మృదుతరస్య పాశాంకుశాది ధరస్య
మల్లికాబ్జ చంపకాదిహారస్య మణిమాలస్య ॥

మ॥ కా॥ సా॥ వల్లీ వివాహకారణస్య గురుగుహ పూజితస్య
కాళీ కళామాలినీ కమలాక్షీ సన్నుతస్య ॥

**8. ఉచ్ఛిష్ట గణపతౌ భక్తిం కృత్వా - కాశీరామక్రియరాగం - ఆదితాళం**

ప॥ ఉచ్ఛిష్ట గణపతౌ భక్తిం కృత్వా । ఉన్నత పదవీం వ్రజరేరే ॥

అ॥ ప॥ సచ్ఛబ్దవాచాస్వరూపిణి । సఫలీకృత బ్రహ్మ స్వరూపిణి ॥

మ॥ కా॥ సా॥ చిచ్ఛక్తి స్ఫూర్తి స్వరూపిణి । చిదానంద నాథ స్వరూపిణి

చ॥ నారీయోని ముకాస్వాదనే । నగ్న రామాక్రియామోదనే ।
భేరీ, వీణావాదనే । భేదా జ్ఞాన ధ్వాంతసూదనే ॥

మ॥ కా॥ సా॥ శౌరినుతే, నత గురుగుహమదనే ।
సూరి జనయుత శ్రీపుర సదనే ।
దూరీకృత మహాదురితకదనే ।
గౌరీశనందనే, గజవదనే ॥

**9. మహాగణపతే పాలయాశుమాం - నటనారాయణి రాగం - ఆదితాళం**

ప॥ మహాగణపతే పాలయాశుమాం । మా యావయ వల్లభాపతే ॥

సమష్టి చరణం॥
మహా నటనారాయణీ నందన । మానితదేవ, దేవకీనందన ॥

మ॥ కా॥ సా॥ మహేశ్వర గురుగుహ భక్తచందన ।
మాతంగ వదనేంద్రాది వందన ॥మహాగణపతే॥

**10. గణేశకుమార పాహిమాం - జంఝూటి రాగం - ఏకతాళం**

ప॥ గణేశ కుమార పాహిమాం గజముఖ ॥

॥సమష్టి చరణం ॥ మనోరథ సిద్ధిదాయక ఆగమ పదాదినుతభవ,
శ్రీగురుగుహహిత॥

**11. వినాయక విఘ్ననాశక - వేగవాహిని రాగం - రూపకతాళం**

ప॥ వినాయక విఘ్ననాశక, మాం। తారయ, దయానిధే ॥

॥సమష్టి చరణం॥ అనాథరక్షక, ఆరూఢమూషిక శివగురుగుహ
విధిపూజిత

ఆశ్రితజన పరిపాలక దేవరాజపురతోషిత వేగవాహినీ వందిత ॥

మ॥కా॥సా॥ రవి శశి వహ్నినేత్ర రతి పతి సన్నుత శుభగా
పవనాత్మజానందకర రామమిత్ర వరపవిత్ర

**12. శ్రీ గణనాథం భజరే - ఈశమనోహరి రాగం - రూపకతాళం**

ప॥ శ్రీ గణనాథం భజరే చిత్తపరాశక్తియుతం ॥

అ॥ ప॥ నాగయ జ్ఞ సూత్రధరం
నాదలయానందకరం ॥శ్రీ

చ॥ ఆగమాది సన్నుతం । అఖిలదేవ పూజితం ।
యోగిశాలి భావితం । యోగిశాయి సేవితం ॥

మ॥కా॥సా॥ రాగద్వేషాదిరహిత । రమణీయ హృదయ విదితం
శ్రీ గురుగుహ సన్ముదితం । చిమ్మాల కమలస్థితం ॥శ్రీ॥

**13. శ్వేతగణపతిం - రాగచూడామణి రాగం - తిశ్రజాతి త్రిపుటతాళం**

ప॥ శ్వేతగణపతిం వామదేవ ప్రతిపాద్యమనాద్యం ॥

॥సమష్టి చరణం॥ భూత గణాది సంసేవితం బుధ గురుగుహ
సంభావితం

మ॥కా॥సా॥ మాతంగ ముఖం వల్లభాసమేత విరాగ చూడామణిం ॥

**14. గణనాయకం భజే హం - రుద్రప్రియరాగం - ఆదితాళం**

ప॥ గణనాయకం భజే హం
భజే కమలేశ/నుతం కామరిపు సుతం ॥

అ॥ ప॥ అణిమాది సిద్ధిదాయకం సుముఖం ॥

చ॥ వాణీ రమణానందం వరదం వదనే ద్విరదం వరబాల
గురుగుహం॥

**15. సిద్ధివినాయకం అనిశం చింతయామ్యహం - చామరం రాగం - రూపకతాళం**

ప॥ సిద్ధి వినాయకం అనిశం చింతయామ్యహం ప్ర
సిద్ధ గణనాయకం విశిష్టార్థ దాయకం వర ॥

అ॥ ప॥ సిద్ధ యక్ష కిన్నరాది సేవితం అఖిల జగత్ప్ర
సిద్ధ మూల పంకజ మధ్యస్థం మోదకహస్తం ॥

చ॥ భాద్రపద మాస చతుర్థ్యాం బ్రాహ్మణాది పూజితం
పాశాంకుశ ధరం ఛత్ర చామర పరివిరాజితం
రౌహిణేయానుజార్చితం ఈహనావర్జితం

మ॥కా॥సా॥ అద్రిరాజ సుతాత్మజం అనంత గురుగుహాగ్రజ
భద్రప్రద పదాంబుజం భాసమాన చతుర్భుజం ॥

**16. గజాననయుతం గణేశ్వరం - వేగవాహినీరాగం - ఆదితాళం**

ప॥ గజాననయుతం గణేశ్వరం భజామి సతతం సురేశ్వరం

॥సమష్టి చరణం॥ అజేంద్ర పూజిత విఘ్నేశ్వరం గణాది సన్నుత
పద్మకరం

మ॥కా॥సా॥ కుంజర భంజన చతురతర కరం
గురుగుహాగ్రజం ప్రణవాకారం ॥

**17. మహాగణపతిం వందే - తోడిరాగం - రూపకతాళం**

ప॥ మహాగణపతిం వందే । మాధవాద్యమర బృందం॥

అ॥ ప॥ అహంతాది రహితం శక్తి వినుతం ఆనందదం తం
ఏకదంతం ॥

చ॥ త్రిపుర వధార్థం శివేన త్రయంబకేనార్చితం ।
ఉపనిషత్ప్రతిపాదితం ఉమామహేశ్వర సుతం ।
కపిల విశిష్ఠాది/నుత కంజజాదిభి రీడితం ।
కపిలం కృష్ణ పూజితం కరివదన సుశోభితం ।

మ॥కా॥సా॥ సుపర్ణ వాహ సేవితం ।
సుర గురుగుహ భావితం ।
కపిత్థామ్ర పనస జంబూ కదలీఫల భక్షితం ॥మహా॥

**18. ఏకదంతం భజే హం - బిలహరిరాగం - త్రిపుటతాళం**

ప॥ ఏకదంతం భజే హం ఏకానేక ఫలప్రదం ॥

అ॥ ప॥ పాకశాసనారాధితం పామర పండితాది నుతపదం॥

చ॥ కైలాసనాథ కుమారం కార్తికేయ మనోహరం
హాలాస్య క్షేత్ర వేగవతీ తట విహారం హరిం ॥

మ॥కా॥సా॥ కోలాహల గురుగుహ సహితం
కోటిమార లావణ్య హితం
మాలా కంకణాది ధరణం
మాషా వల్లభాంబా రమణం ॥

**19. మహాగణపతిం మనసా స్మరామి - నాటరాగం - చతురశ్ర ఏకతాళం**

ప॥ మహాగణపతిం మనసా స్మరామి
వశిష్ఠ వామ దేవాది వందిత ॥మహా॥

॥సమష్టి చరణం॥ మహాదేవసుతం గురుగుహనుతం
మారకోటి ప్రకాశం శాంతం ॥

మ॥కా॥సా॥ మహాకావ్య నాటకాది ప్రియం
మూషిక వాహన మోదక ప్రియం ॥

**20. రక్తగణపతిం భజే హం - మోహన రాగం - ఆదితాళం**

ప॥ రక్తగణపతిం భజేహం రత్నసింహాసనపతిం సురపతిం॥

అ॥ ప॥ రక్తాంబరధరం రాగద్వేషాది హరం
పార్వతీ ప్రియకరం మోహనకర ॥

చ॥ పరశురామ క్షేత్ర ప్రభావం
పాయసాన్న హోమాది విభావం ॥

మ॥ కా॥ సా॥ సకల కార్యార్థ స్థితం వామదేవాది పూజితం పరం
వారిజభవ వందిత వల్లభేశం గురుగుహ నుతం
పరమశివసుతం

**21. వామాంక స్థితయా వల్లభయాశ్లిష్టం - అఠాణారాగం - ఖండజాతి ఏకతాళం**

ప॥ వామాంక స్థితయా వల్లభయాశ్లిష్టం
వారణ వదనం దేవం వందే హం ॥

అ॥ ప॥ వామన స్వరూపం వరదం సచాపం
చామర చరణం శశిశేఖర తనయం ॥

చ॥ అష్టాంగయోగ వర హఠాణవాది
వ్యాసాది తపోధన సేవిత గణనాథం
సృష్ట్యాది కారణం శిష్టభక్త భరణం
ఇష్టఫలద చరణం శిష్ట హృద్విహరణం ॥

**22. గజరాజేన సంరక్షితోహం - ఆరభిరాగం - తిశ్రజాతి త్రిపుటతాళం**

ప॥ గణరాజేన సంరక్షితోహం మణిమండిత చారు నిటలేన
గుణిజన నుత పల్లవ పదేన ॥

॥సమష్టి చరణం॥ అణిమాద్యష్ట సిద్ధి ప్రదేన
మాణిక్య మకుటాది ధరేణ
మంత్రిణీ పూజిత సుముఖేన
మహిత గురుగుహ వందితేన ॥

మ॥కా॥సా॥ దినకర కోటి ప్రకాశేన వినతాశ్రిత మందారేణ ।
వును పూజిత పాశాంకుశేన కానన స్థిత బ్రహ్మచర్యేణ ॥

**23. లంబోదరాయ నమస్తే - వరాళిరాగం - ఖండజాతి ఏకతాళం**

ప॥ లంబోదరాయ నమస్తే కుంభజ పూజితాయ
ఇభవదన వరదాయ॥

॥సమష్టి చరణం॥ అభయ ప్రదాయ అంబుజ సన్నుతాయ
సాంబశివాత్మజాయ జంబూ కదళీ ఫలహార
భక్షితాయ గురుగుహాగ్రజాయ ॥

**24. కరికలభ ముఖం డుంఠి గణేశం - సావేరిరాగం - రూపకతాళం**

ప॥ కరికలభ ముఖం డుంఠి గణేశం భజ రేరే చిత్త
కావేరీ తటస్థితం సావేరీ రాగ నుతం ॥

అ॥ ప॥ హరిహయాది సకల దేవతారాధిత పదాంబుజం ।
గిరిజా తనుజం విజిత మనసిజం గురుగుహాగ్రజం

చ॥ మూలాధార చక్ర దళ పంకజ మధ్యస్థం
మోదక హస్తం మునిజన హృత్కమలస్థం
బాలచంద్ర సుముఖం కరుణాసాంద్ర
పాశాంకుశధరం పద్మకరం సుందరం ॥

మ॥కా॥సా॥ నీలగ్రీవ కుమారం నీరద శుభాకారం
పాలిత భక్తం ధీరం అపారం వారం వారం ॥

**25. గజాధీశాదన్యం నజానేహం - నాటకురంజిరాగం - తిశ్రజాతి త్రిపుటతాళం**

ప॥ గజాధీశాదన్యం నజానేహం గురుస్వరూపావతారిణో ॥

సమష్టి చరణం ॥ నిజానందానుభవ నిత్యవిద్యాప్రబోధినో
నిర్మల హృదయస్థిత నిర్గుణ రసరూపిణో

మ॥కా॥సా॥ అజపాహంస నటనాది నిజ భజన తృప్త గురుగుహ
రూపిణో ॥

**26. గణపతే మహామతే - కళ్యాణిరాగం - రూపకతాళం**

ప॥ గణపతే మహామతే గౌరీకుమార మాంపాహి ॥

అ॥ ప॥ అణిమాద్యష్టైశ్వర్యప్రద
గురుగుహ పూజితవరం ॥

చ॥ సోమ సూర్యాగ్ని నేత్ర సదాశివానంద పుత్ర
వామదేవాది వక్త్ర వారిజ గంభీర గాత్ర
హిమాద్రీశ సుతామోద హిరణ్మయ పీఠస్థిత
పామర పండిత నుతపద పంకజాసనారాధిత ॥

# ఈ తెలంగాణా కోటి యుద్ధాల వీణ

చరిత్ర నాడూ, నేడూ, రేపూ పాలకుల చేతి మైనపు బొమ్మే. వారు ఏర్పరచిన ముక్కూ, మొహమే మనకు కనిపిస్తాయి. పాలకుల స్వార్థంకోసం పాతిపెట్టిన వాస్తవాలు వెలికి రావడం కష్టం, అందుకే ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలూ ఇరుకు గదుల్లో కూర్చుని రాసింది మాత్రమే చరిత్ర కారాదు. విదేశాలలో ప్రజలు చెప్పిందీ, నిజాయితీగల రచయితలు వ్రాసిందీ చరిత్ర కావాలి. ఇందుకు ప్రభుత్వాలు పూనుకోవు. ప్రజలు నడుం కట్టాలి. 1947 ఆగస్టు 15కు పూర్వం భారతదేశం స్రాంతం ఒక్కటేననడం - కాంగ్రెసువారూ అహింస ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్ట మనడం - నల్లని అబద్ధానికి తెల్లని సున్నం రాయడం మాత్రమే. అప్పటికి 1. బ్రిటిషు వారిచే పరిపాలింపబడిన బ్రిటిషు భారతం, 2. మూడింట ఒక వంతుండిన 500 సంస్థానాలతో కూడిన దేశీయ భారతం, 3. ఫ్రెంచి, పోర్చుగీసు భారతం ఉండినాయి. మనం ఇవ్వాల్టి భారత స్వాతంత్ర్య సమరం అంటున్నది మూడింట రెండు వంతులుండిన బ్రిటిష్ భారతముది మాత్రమే. దేశీయ భారతంలో నీచాతినీచ, నికృష్ట పరిస్థితులను కాంగ్రెసు కన్నెత్తి చూడలేదు. కళ్ళు మూసుకొని మేం దేశీయ సంస్థానాల్లో జోక్యం కలిగించుకోం అని మిన్నకున్నది.

మహాత్ముడు సహితం అక్కడి బానిసత్వాన్నీ హింసనూ, నికృష్ట పరిపాలననూ పట్టించుకోలేదు. 500 పైగా ఉండిన దేశీయ సంస్థానాల్లో భారతదేశానికి కిరీట ప్రాయమైన కాశ్మీరం - నడిబొడ్డువంటి హైదరాబాదు సంస్థానంలో ప్రజా ఉద్యమాలు కాంగ్రెస్‌తో నిమిత్తంలేకుండా వచ్చాయి. కాశ్మీరంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించకనాటి రాజకీయ పార్టీలు చేసిన హిమాలయమంతటి తప్పిదమే ఇవ్వాళ స్వతంత్ర భారతాన్ని అర్ధ శతాబ్దంగా ముప్పుతిప్పలు పెడుతున్నది. ఈ రావణ కాష్టం ఆరే జాడ కనిపించడంలేదు. సమస్య లేదుకదా అని హైదరాబాదు సంస్థాన ప్రజలు జరిపిన మహోత్తమ ప్రజాపోరాటాలను, వాటి ప్రాధాన్యతను పాతిపెట్టచూస్తున్న - చరిత్ర ఎరుగని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పుట్టుగుడ్డితనం భారత జాతి సమైక్యతకు గొడ్డలి పెట్టు కాకుండా చూడాలి. ఇది దివాంధులకు హెచ్చరిక కాకపోవచ్చు కాని స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం జరిపిన యోధునిగా నా ఆవేదన ! ఆరాటం !! తపన !!! హైదరాబాదు సంస్థానం వైశాల్యంలో ఇంగ్లండు, స్కాట్‌లాండు కలిసినంతటిది. ఇది నామమాత్రపు బ్రిటిషు పెత్తనంగల సర్వతంత్ర స్వతంత్ర రాజ్యం. తుంగభద్రకు ఆనకట్ట కట్టడమంటే బ్రిటీషు వాళ్ళకే నేల చెక్క ఇవ్వడానికి నిరాకరించగలిగిన సర్వసత్తాకత నిజాం నవాబులది. హైదరాబాదుకు స్వంత కరెన్సీ, స్వంత కష్టమ్స్, స్వంత పోస్టు వగైరాలన్నీ ఉండేవి. దీనిలో బ్రిటీషువారి జోక్యాన్ని సహితం నిజాములు సహించలేరు. 1724 నుండి 1948 వరకు రెండు శతాబ్దాలకు పైగా 7 గురు ఆసఫ్జాహీ నవాబులు పాలించారు. వీరిలో వంచన ద్వారా రాజ్యాన్ని స్థాపించిన తొలి నిజాం ఖమ్రుద్దీన్, తన అతి చాకచక్యంతో రాజ్యాన్ని పోగొట్టుకున్న ఉస్మాన్ తప్ప తక్కిన అయిదుగురూ చవటలు. ఆ చవటల కాలంలోనే బ్రిటీషువారు ఇప్పుడు మనం అంటున్న సర్కారు ప్రాంతాలన్నీ, రాయలసీమను కాజేశారు. మనం ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం అంటున్నామే – 1857లో జరిగిన ప్రభువుల తిరుగుబాటువలన లాభపడింది 500 పైగా సంస్థానాధీశులే ! అప్పటినుండి బ్రిటిషు ప్రభుత్వం వాటిని కబళించడం మానింది. వారు నరరూప రాక్షసులైనా బ్రిటిషు ప్రభుత్వం కన్నెత్తి చూడలేదు. అట్లా మిగిలినదే నిజాములకు తెలుగు, మహారాష్ట్ర, కన్నడ ప్రాంతాలతో కూడిన హైదరాబాదు సంస్థానం. వాస్తవ వారసుడు కాకున్నా కుట్రపన్ని ఏడవ నిజాం మీర్ ఉస్మానలీఖానును 1911లో గద్దెనెక్కించిన వాడు అప్పటి ప్రధాని మహారాజా కిషన్ పర్షాద్. ఉస్మాన్ సమర్థుడు. పరిపాలనా దక్షుడు. దురాశా పూరితుడు. లోభి. దురహంకారి. మూర్ఖ నియంత. తన అధికారాన్ని దక్కించుకోవడానికి మతాన్నీ, భాషనూ పాశవికంగా వాడుకున్న మత దురహంకారి. ఒక జాతి భాషనూ, సంస్కృతినీ, నాగరకతనూ, చరిత్రనూ తుడిచిపెట్ట సంకల్పించిన కసాయి ! ఉస్మాన్ రాజ్యానికి రాగానే ఒక ప్రమాదకరం అయిన మత సిద్ధాంతాన్ని ఆశ్రయించాడు. అది అనుల్‌మాలిక్ నివాసం ! అంటే సంస్థానంలోని ప్రతి ముస్లిమూ ప్రభువే అని అర్థం. బ్రిటిషు భారతంలో ప్రతి ఇంగ్లీషువాడు 'దొర' అనే సిద్ధాంతానికి అనుకరణే 'అనుల్ మాలిక్' నినాదం. వాస్తవంగా ఉస్మాన్‌కు ముస్లిముల మీద అభిమానం ఉందా అంటే పూజ్యం. అతడు తన ప్రజను - ఏ మతస్తులైనా - నమ్మలేదు. కిషన్ పర్షాద్ తరువాత అయిన ప్రధానుల్లో ఒక్కడూ హైదరాబాదు ముస్లిం లేడు.

అందరూ బయటివారే ! ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా బయట ముస్లిములను నింపాడు. లక్నో నుంచి వచ్చిన వారి వీధులే హైదరాబాదులో వెలిశాయి. అప్పుడు ఉస్మాన్ 'అనుల్‌మాలిక్' అని మురిపించిన సాధారణ ముస్లిములు తమకు ప్రభుత్వోద్యోగాలు కావాలని ఉద్యమం లేవదీశారు. అప్పుడు ఉస్మాన్ ముల్కీ నిబంధనలను ప్రవేశపెట్టాడు. 'ముల్కీ' అంటే దేశీయుడు. ఆ విధంగా తన రాజ్య ముస్లిములను ఉద్యమించేట్లు చేశాడు ఘనుడు ! ఉస్మాన్ అవలంబించిన మరొక ప్రమాదకర చర్య మతాంతరీకరణ. మతాంతరీకరణ ద్వారా హైదరాబాదును ముస్లిం రాజ్యం చేసి తన పదవి నిలుపుకొందామనుకున్నాడు. ఇందుకోసం బడ్జెటులో నిధులు ఏర్పరచి ప్రత్యేక శాఖను కల్పించాడు. మతాంతరీకరణ కోసం నిజాం బహదుర్‌ఖాన్ను చేరదీశాడు. అతడు సాధారణ మహ్మదీ ముస్లిం. మంచి వాక్పటిమ, జనాకర్షణ కలవాడు. అతనికి బహదూర్ యార్‌జంగ్ అని బిరుదు ఇచ్చి మతాంతరీకరణకు రాజ్యం మీద వదిలాడు. ఈ మతాంతరీకరణను ఎదుర్కోవడానికి హైదరాబాదులో 'ఆర్య సమాజం' వెలిసింది. బ్రిటిషిండియాలో అనేక రాష్ట్రాలనుంచి వచ్చిన ఆర్య సమాజీయులు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొని, ఒక్కొక్కసారి సాయుధులైన నిజాం మతాంతరీకరణను విజయవంతంగా ఎదుర్కోవడమే కాక - మతాంతరీకరించిన వారిని మళ్లీ హిందువుల్లో చేర్చారు. అంతటి ఆర్య సమాజం ఉద్యమం లేకుండా ఉంటే హైదరాబాద్ సంస్థానం ఏమై ఉండేదో ! అందుకే ఆ తరం నాయకులు ఏ పార్టీ వారైనా - ఈ వ్యాసరచయిత సహితంగా తొలుత ఆర్య సమాజ ప్రభావితులే ! వాస్తవంగా నిజాంకు ఇస్లాం మీద విశ్వాసం ఉందాంటే బహదుర్‌ఖాన్ తన అదుపు తప్పి ముస్లిం నేతగా ఎదుగుతున్నాడని గ్రహించే దారుల్ ఇస్లాంలో బహదుర్‌యార్ జంగ్‌కు విషప్రయోగం చేయించి హతమార్చాడు !

ఉస్మాన్ చేసిన మరొక ద్రోహం మైనారిటీ ప్రజల మాతృభాష అయిన ఉర్దూను రాజభాషగా ప్రకటించి ఉస్మానియా యూనివర్సిటీని ఉర్దూ యూనివర్సిటీని చేయటం ! విచిత్రం ఏమంటే నామమాత్రంగా ఏర్పరచిన తెలుగు శాఖకు భావకవి రాయప్రోలు సుబ్బారావుగారు శాఖాధ్యక్షులు కావడం, అప్పుడు నిజాంకు విశ్వాస పాత్రులైన రా.కా.సి ముగ్గురు బ్రిటిషాంధ్రం వారే ! నిజాము తన ప్రజలను నమ్మడు! ప్రజలంటే

భయం !! అతడు జన్మజన్మాల బూజు? నిజాం అంతటితో ఊరుకోలేదు. తెలంగాణాలోని తెలుగు వీధి బడులను నిషేధించాడు. తెలుగుమీడియం స్కూలు స్థాపించనివ్వలేదు. గ్రంథాలయాలు పెట్టుకోనివ్వలేదు. తెలుగు వేష భాషలను, సంస్కృతినీ తుడిచిపెట్టడానికి కంకణం కట్టుకున్నాడు. కస్తీనిషాన్ ఆర్పన్ ద్వారా ప్రజలు సమావేశాలు జరుపుకోవడాన్ని నిషేధించాడు. ఇంతటి దుర్భర పరిస్థితులు నెలకొన్న బ్రిటిషాంధ్రులు కాని, అఖిల భారత కాంగ్రెస్ కానీ, పెదవి కదపలేదు. మహాత్ముడు మూడుసార్లు సంస్థానానికి వచ్చినప్పుడు 'రాజకీయాలు మాట్లాడనని, నిజాముకు మాట ఇచ్చాడు. నిలుపుకున్నారు. కవి కోకిల, జాతీయనాయకురాలు, మహాత్మునకు సన్నిహిత సరోజినీనాయుడు హైదరాబాద్ నివాసియే. ఆమె రాజకీయాలు హైదరాబాదు సంస్థానం ఆవలనే ! హైదరాబాదుకు వస్తే ఆమె కవయిత్రి మాత్రమే. అంతేకాదు ఆమెకు అప్పటి హైదరాబాదు ప్రధాని సర్ అక్బర్ హైదరీతోగల పరియచం దృష్ట్యా మహాత్మునితో చెప్పి కాంగ్రెసువారు నిజాంసంస్థానంలో చేస్తున్న సత్యాగ్రహాన్ని విరమింపచేసిందంటారు ! నిజాం ఆంధ్రులు 1. నిజాం ప్రభుత్వం నుంచి 2 అనుల్ మాలిక్‌లైన తురుష్కుల నుంచి, 3. బ్రిటిషాంధ్రుల నుండి, 4. నిజాం రాజ్యంలోని మహారాష్ట్రులనుంచి అవమానాలు భరించి, సహించి ఎదుర్కోవాల్సి వచ్చేది.

బ్రిటిషాంధ్రులు - అందరు కాదు - నిజామాంధ్రులను తమ సోదరులుగా గాని, తమతో సములుగా గాని గుర్తించలేదు. వారు నిజామాంధ్రులను తురుష్కాంధ్రులు అన్నారు. ఒకానొక బ్రిటిషాంధ్ర శేఖరుడు తెలంగాణాలో తెలుగు వచ్చిన వారున్నారా ! అని ఎగతాళి చేశాడు. సురవరం ప్రతాపరెడ్డిగారు ఆ ఎగతాళిని ఛాలెంజ్‌గా తీసుకున్నారు. మూడువందల యాభైనాలుగు మంది తెలంగాణా కవుల కవితలు సేకరించి గోల్కొండ కవుల సంచిక ప్రచురించారు. 11.11.1922న మహారాష్ట్రుడగు నార్వే పండితుని అధ్యక్షతన హైదరాబాద్ వివేకవర్ధని పాఠశాలలో నిజాం రాష్ట్ర సంఘ సంస్కరణ మహాసభ సమావేశం జరిగింది. అధ్యక్షులు కొంత మరాఠీలోనూ - కొంత ఆంగ్లంలోనూ ప్రసంగించారు. సభలోనే మాడపాటివంటి ఆంధ్రులను గుర్తించనేలేదు. ఆలంపల్లి వేంకట రామారావుగారు తెలుగులో ఉపన్యాసం ప్రారంభించగా మహారాష్ట్రులు చప్పట్లు కొట్టి గెలిచేశారు. అవమానం భరించలేక తెలుగువారు అసమ్మతి సూచకంగా సభనుంచి బయటికి వచ్చారు. 12.11.1922న ట్రూప్ బజారులోని టేకుమూల రంగారావుగారి ఇంట్లో పదకొండుమంది సమావేశమై నిజాం రాష్ట్రాంధ్ర జనసంఘం స్థాపించుకున్నారు. రాజాబహద్దూర్ వేంకటరామరెడ్డిగారు అధ్యక్షులుగాను, మాడపాటి హనుమంతరావుగారు కార్యదర్శి అయినారు.

విచిత్రం ఏమంటే సరిగ్గా ఇటువంటి పరిస్థితుల్లోనే బ్రిటిషాంధ్రంలో ఆంధ్ర మహాసభ ఏర్పడింది. రైలులో ప్రయాణిస్తున్న ఒక తమిళుడు తనముందున్న తెలుగువారితో 'తెలుగువారు మొద్దులు, మూర్ఖులు, వారికి బుర్రలు లేవు వంటి అనేక తిట్లు తిట్టాడు.

దాన్ని పురస్కరించుకొని 1911 లో హిందు దినపత్రికలో ఆరు వ్యాసాలు వచ్చాయి. వానిలో తమిళులు తెలుగువారిని ఎట్లా అణగద్రొక్కుతున్నదీ వివరించాయి. 'దేశాభిమాని, కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక మరికొన్ని వ్యాసాలను ప్రచురించాయి. ఇవి తెలుగు వారిలో చైతన్యం కలిగించాయి. 26-5-1913న బాపట్లలో జరిగిన సభలో ఆంధ్ర మహాసభ ఏర్పడి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని తీర్మానించింది. ఆంధ్ర జన సంఘం తెలంగాణాలోని తెలుగువారికి ఎంతో ఉత్సాహం, స్ఫూర్తి కలిగించాయి. తమ కొరకు ఒక సంస్థ ఏర్పడేందుకు తెలుగులు ఉత్తేజితులయినారు. గ్రంథాలయాలు స్థాపించారు. అయితే ఇది రాజకీయాలకు దూరంగా ఉండే, నిజాం నవాబుకు విధేయంగాఉండే భాషా సంస్కృతుల సభ మాత్రమేనని నిర్వాహకులు విన్నవించుకున్నారు. అయినా నిజాం సర్కారు ఆంధ్ర జనసంఘాన్ని నమ్మలేదు. అడుగడుగునా అవాంతరాలు కలిగించింది. గ్రంథాలయాలు మూయించింది. కార్యకర్తలను నిర్బంధించింది. మొదటి మహాసభ హైదరాబాదులోను, రెండవది నల్లగొండలోను, మూడవది మధిరలోను జరిగి తెలుగువారిలో సంఘీభావం, చైతన్యం కలిగించాయి. ప్రభుత్వం సహించలేకపోయింది. సూర్యాపేటలో జరుపతలపెట్టిన 4వ మహాసభలకు అనంత అవరోధాలు కలిగించింది. సభ జరుపుకోవడానికి మంత్రి మండలి నుండి అనుమతి పొందాలని హుకుంజారీ చేసింది. దానికి వ్యతిరేకంగా అమరవాది వెంకట నర్సయ్యగారు నల్లగొండ కోర్టులో వ్యాజ్యం వేయగా సర్కారువారి హుకుంకు తిరుగులేదన్నారు. ఆంధ్ర జనసంఘంతో ప్రభావితులై సబ్బు వెంకటరామ నరసింహారావుగారు నల్లగొండ నుంచి 'నీలగిరి' పత్రికనూ, వద్దిరాజు సోదరులు ఇనుగుర్తి నుంచి తెలుగు పత్రికనూ వెలువరించారు. సురవరంవారి సంపాదకత్వాన గోలకొండ పత్రిక, తొలి సంచిక 10.5.1926న వెలువడింది. ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు త్రాగించి షరతులు పెట్టి రెండేళ్ళ తరువాత సర్కారువారు దయతలచి అనుమతించగా 1928లో సూర్యాపేటలో నాలుగవ సభలు జరిగాయి. తదనంతరం విస్తృత ప్రాతిపదిక మీద 1930లో నిజాం రాష్ట్రాంధ్ర మహాసభ ఏర్పడింది. 3-5 మార్చి 1930న జోగిపేటలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభకు సురవరం ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించి సంఘసంస్కరణ తీర్మానాలు చేసి అభ్యుదయ పథంలో సాగడం సనాతనులకు నచ్చకపోయింది. దేవరకొండలో 1931లో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభకు బూర్గులవారు అధ్యక్షత వహించారు. ఈ సభలో మరొక అడుగు ముందుకు వేసి గస్తీనిషాన్ తిర్పన్ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. రాజకీయ తీర్మానం చేసినందుకు సర్కారు మొదలు బెదిరించింది. తదుపరి కినుక వహించింది. ఖమ్మంమెట్టులో 1932న తలపెట్టదలచిన సభలకు, 'దుస్సాధ్యమైన షరతులు విధించి 1934లో అనుమతించింది. ముందునుంచి అనుమతించినట్లే అనుమతించి ఖమ్మంలోని సనాతనులను ఎగదోసి వారితో బహిష్కరణలు, సహాయ నిరాకరణలు చేయించింది. ఇందుకొరకు నిజాం సర్కారు గుంటూరులోని కాశీకృష్ణాచార్యులను ఆశ్రయించిందంటారు. తన పదవిని నిలుపుకోవడానికి నిజాం ఏమతాన్నయినా ఆశ్రయించడానికి సిద్ధమే !

అలుగుటయే యెరుంగని అజాతశత్రువు మాడపాటి హనుమంతరావుగారు మండిపడి 'నన్ను తమరు అరెస్టుచేసి తగిన చర్య గైకొనవచ్చును' అనేంతవరకు తెచ్చారు సర్కారు బలం కలిగించిన ఖమ్మం సనాతనులు, అధికారులు !

1938లో హైదరాబాదు స్టేటు కాంగ్రెస్ స్థాపించడానికి జరుగుతున్న ఏర్పాట్లకే బెదిరి, ఏర్పడని కాంగ్రెస్‌నే నిషేధించిన దగాకోరు. బడాచోరు నిజాం. 1938లో బ్రిటిషిండియాలోని రాష్ట్రాల్లో 1935 చట్టం ప్రకారం ప్రజాప్రభుత్వాలు ఏర్పడ్డాయనే విషయం తెలిసికున్నప్పుడు నాటికి రాజకీయ పార్టీనే అనుమతించిన ముసలి నక్క నిజాం నాజీ నియంత ధోరణి అర్థంచేసుకోవచ్చు. 1939-40లో నిజాం రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అవతరించింది. రావి - బద్దం - దేవులపల్లి - సర్వదేవభట్ల - మఖ్దూం - గౌడ్ క్రాంతి పథగాములు. కమ్యూనిస్టులది విశాల వేదిక. విప్లవాల చరిత్ర.

పోరాటాల పథకం. వారి ప్రజలు సామాన్యులు - రైతు కూలీలు, వారు ప్రజల నుంచి వచ్చారు. శ్రామిక సిద్ధాంతాల నుంచి వచ్చారు. వారు ఉప్పెనలా ఆంధ్రమహాసభలో ప్రవేశించారు. అప్పటి పాత నాయకత్వాన్ని అదరగొట్టారు. మల్కాపురంలో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభలో వృద్ధ నాయకత్వం యువ కమ్యూనిస్టులను విశ్వసించనపుడు మాడపాటివారు ఇలా అన్నారు : 'ఈ దేశమునందు నవీన భావములు వ్యాపించుచున్నవి. ఇది తప్పదు. దేశములోని విద్యాధికులలో ముఖ్యముగా యువజనులందు దేశ సేవాసక్తియు, ఆత్మగౌరవ భావమునూ ప్రబలుచున్నవి. ఇట్టి సేవాసక్తిని అనుమాన దృష్టితో చూడగూడదు. వీరి ఉత్సాహమును హెచ్చించి వారితో పనిగొనుట ఉత్తమ రాజనీతియగును. వీరియందు ద్రోహబుద్ధి లేదని నేను ఘంటాపథంగా చెప్పగలను. "తెలంగాణా గ్రామాలు భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు నగ్న రూపాలు, దేశముఖ్‌లు, దేశ్ పాండ్యాలు, పోలీసు పటేళ్ళు, మాలీ పటేళ్ళు ఒక్కొక్కడు గ్రామ నియంత. భూమి సొంతం చేతపట్టుకున్న దేశముఖ్‌లు దొరలు. వాళ్ళ గడీలు కోటలు. వారి అధికారానికి అడ్డూ, అదుపూ లేదు. గ్రామ ప్రజలకు సంబంధించినంతవరకు దొరలే ప్రభువులు. వేరే ప్రభుత్వం ఉందని వారికి తెలియదు. పెట్టినా కొట్టినా దొరే. గ్రామం సొంతం దొర కొరకే ! దొరకోరిన ఆడది దొర పక్కకు చేరాలె. దొరకోరిన వస్తువు గడీకి చేరాలి. దొరకు నచ్చిందేదీగడీలో తప్ప ఉండరాదు. దొరకు ప్రాణం తీసే అధికారం ఉంది. తరతరాలుగా గ్రామ ప్రజల ఈ దాస్యాన్ని, ఈ బానిసత్వాన్ని, ఈ వెట్టిని, ఈ నిలువు దోపిడీని పట్టించుకున్న సంస్థ - నాయకుడు లేదు. ఆంధ్ర మహాసభ సహితం దొర గడీల్లోనే ఉండేది. మల్కాపురం సభతో ఆంధ్ర మహాసభ - కమ్యూనిస్టు పార్టీలు ప్రజాపరం అయినాయి. దొరలను, వారి దౌర్జన్యాలను నిరంకుశత్వాన్ని ఎదిరించాయి. ప్రజా ఆంధ్ర మహాసభను తమ సంస్థగా భావించి దానికి 'సంగం' అని పేరు పెట్టుకున్నారు. తరతరాల కరువులతో బరువులతో క్రుంగిన రైతన్న, కూలన్న తానూమనిషినని గుర్తించాడు. దొరదోపిడీని గుర్తించారు. సంగంలో తానుంటే దొరను కూల్చవచ్చునని గుర్తించాడు.

గ్రామాల్లో ఒక చైతన్య జ్వాల రగిలింది.

దొరతనపు కోటగోడలు బీటలు వారసాగాయి.

దొరలు తాము అన్నింటికీ దొరలంకాదు అని గుర్తించసాగారు.

విసునూరు దొరకు నలభైవేల ఎకరాల భూమి ఉంది. జనగాం తాలూకు పాలకుర్తి, గ్రామంలో చాకల ఐలమ్మకు బారెడు నేల చెక్క ఉంది. అంతవరకు బాగానే ఉంది. ఆమె సంగంలో చేరింది. అదే విసునూరు దొరగుండెలో మంట పెట్టింది. ఐలమ్మకు పంట దక్కనీయకుంటే కాళ్ళకాడ పడుంటుంది అనుకున్నాడు. పడే ఉన్నది కదా ఇన్నాళ్ళు ! దానికేం కావరం సంగంలో చేరింది ! దొర నూరుగురు గూండాలను ఐలమ్మ పొలం మీదికి తోలిండు. ఐలమ్మ ఏమన్న వంటరిదా ? సంగం దొరపంపిన గూండాల మీద పడ్డది. గూండాలు ఓడిపోయిన్రు. కాళ్ళకు బుద్ధి చెప్పిన్రు. విసునూర్లో పడేదంకా ఊపిరన్న తీసుకోలే.

ప్రజ గునపాలు, రోకళ్ళు, దుడ్డుకర్రలు, రాళ్ళు వడిసెలతో వెంబడించింది. గ్రామాలు గ్రామాలు కదిలాయి. విసునూరు చేరారు. జనసాగరం దొర గడీ ముందునుంచి సాగుతున్నది.

దొర గుండాలు గడి మీద నుంచి తుపాకులు కాల్చిన్రు.

దొడ్డి కొమరయ్య పానాలు తీసిన్రు.

ప్రజ రెచ్చిపోయింది. గడీని ముట్టడించింది. దొరపానాలు బిక్కు బిక్కుమంటుండగా పోలీసు బలగం వచ్చింది. రక్షించింది.

'అమర జీవివి నీవు కొమరయ్యా

అందుకో జోహర్లు జోహర్లు కొమరయ్య

నిన్ను గన్నట్టి ఈ తెలుగు గడ్డను మేము

స్వాతంత్ర్యముగజేసి శాంతించెదమెగాని

నీపేరు నిలుపకనె కొమరయ్యా

నిదరైన బోమయ్య !'

తెలంగాణంలో ప్రజలు సింహాలై - పులులై - జ్వాలలై - కీలలై విజృంభించారు. 1945లో ఖమ్మంలో జరిగిన 12వ ఆంధ్ర మహాసభ తరువాత కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చింది. ఆంధ్ర మహాసభకూ నిజాం ప్రభుత్వానికి బహిరంగ యుద్ధం ప్రారంభం అయింది. ప్రజాశక్తికి బెదిరి దొరలు గడీలను ఆస్తులనూ వదులుకొని ప్రాణరక్షణ కోసం పట్నం చేరుకున్నారు. ప్రజలు దొరల భూములను పంచుకున్నారు. గడీలను నేలమట్టం చేశారు. దున్నేవానిదే భూమి అయింది. ప్రభుత్వం మిలటరీని దింపించింది. గ్రామ ప్రజలను హింసించింది. కాల్చి చంపింది.

మానభంగాలు చేసింది. ఆ గ్రామాలను పర్యటించిన - అనంతర కాలంలో గవర్నరు అయిన పద్మాజానాయుడు ఇలా అన్నారు.

'అధికారుల రాక్షస చర్యలకు అనేక గ్రామాలు బలి అయినాయి. పోలీసుల దారుణాలు అమానుషంగా ఉన్నాయి. వాటిని ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. వారు తమ సర్వస్వం గ్రామాల్లో వదలి వలసపోతున్నారు. పోలీసులు స్త్రీలను మానభంగం చేయడంలో నాజీలను తలదన్నారు. ఒక పదహారేళ్ళ పసిదాన్ని మానభంగం చేయబోయారు. అడ్డుతగిలిన భర్త తలకు తుపాకి పెట్టి భర్తముందే మానభంగం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన తెలంగాణా సాయుధ పోరాటం మూడువేల గ్రామాలను విముక్తం చేసింది. పది లక్షల ఎకరాల భూమి పేద రైతులకు పంచింది. గ్రామ స్వరాజ్యం స్థాపించింది. భారతదేశపు పోరాటాలన్నిటిలో ప్రజావిజయం కలిగింది తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి మాత్రమే !

ఈ పద్ధతి పార్టీ సాయుధ పోరాటం విరమించుకున్న 1951 వరకూ సాగింది. తరువాత మళ్ళీ దొరలు దిగారు. ఇదినా జనపదం నవలలో వివరించాను.

అర్ధరాత్రి అరుణోదయం

15 ఆగస్టు 1947 అర్ధరాత్రి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఎర్రకోట మీద యూనియన్ జాక్ పతాకాన్ని దింపారు. అశోక చక్రంగల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. భారతజాతి కన్నకలలు ఫలించాయి. త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరింది. బ్రిటిషు భారతం సంబరాలు జరుపుకుంది. మూడింట ఒక వంతు ఉండిన 500 పైగా దేశీయ సంస్థానాల ప్రజలకు స్వాతంత్ర్యం రాలేదు. వారు ఇంకా బానిసత్వంలోనే మగ్గుతున్నారు. ఇంగ్లీషు వాళ్ళు వెళ్ళిపోతూ ఒక చిక్కుముడి పెట్టిపోయారు.

భారత ప్రభుత్వాన్ని చిక్కులో పెట్టి పోయారు. 500 పైగాఉన్న సంస్థానాల ప్రభులకు స్వాతంత్ర్యం ఇచ్చారు. వారు చేరదలచుకుంటే భారతదేశం లేదా పాకిస్తాన్‌లో చేరవచ్చు లేదా స్వతంత్రంగా ఉండవచ్చు. నిజాం నవాబు తాను భారతదేశంలో చేరనన్నాడు. తాను సర్వతంత్ర

స్వతంత్రుణ్ణి అన్నాడు. అజాద్ హైదరాబాద్ ప్రకటించాడు. చార్మినార్ మీద పసుపుపచ్చని ఆసఫ్జాహీ పతాకాన్ని ఎగురవేశాడు ! 12.6.1947నే అజాద్ హైదరాబాదును గురించి ఫర్మాన్ జారీ చేశాడు ! అధికారాన్నీ ఆస్తినీ ఎవ్వడూ స్వచ్ఛందంగా వదులుకోడు. సాధ్యమైనంతవరకు రక్షించుకునే ప్రయత్నం చేస్తాడు. ఓడిపోతానని తెలిసినపుడు వెర్రివాడవుతాడు. చేతికి అందిన రాతినల్లా విసురుతాడు. ఉస్మాన్ సరిగ్గా అలాంటి పనే చేశాడు.

ఉస్మాన్ తన పదవిని కాపాడుకోవడానికి మతాన్ని ఆయుధంగా వాడుకున్నాడు. పూర్వం బహదూర్‌యార్ జంగ్‌ను వలె ఇప్పుడు 'ఖాసిం రజ్వీని' చేరదీశాడు. ఇత్తెహాదుల్ ముసల్మీన్ను రజ్వీకి అప్పగించాడు. నీవు ఏమైనా చేయి నా పదవిని రక్షించు అని వేడుకున్నాడు. రజ్వీవద్ద బహదుర్‌వంటి హుందాతనం లేదు. రజ్వీ క్రూరుడు. మత దురహంకారి, బహదుర్‌ను మించిన వక్త. వేలమంది అతని ఉపన్యాసం గంటలు తరబడి విని తన ప్రాణాలు అర్పించడానికి సిద్ధం అయ్యేవారు. 'మన కరవాలాలు బందరు సముద్రంలో కడుగుతాం, ఆసఫ్జాహీ ఝండాలాల్ ఖిలాపర్ లహెరా యెగా వంటి నినాదాలతో ప్రజలను ఉసిగొల్పేవాడు. రజ్వీ సుమారు లక్షమంది రక్తపిపాసువులు - మత దురహంకారులూ, అన్యమత ద్వేషులు రజాకార్ సేనను సిద్ధంచేసి గ్రామాలమీదికి విడిచాడు. వారు పురాణాల్లో రాక్షసుల్లా హత్యలు, దోపిళ్ళు, గృహదహనాలు, మానభంగాలు చేశారు ! వారిని - ప్రజాశక్తి తప్ప - అడ్డుకునే ప్రభుత్వ యంత్రాంగం కరవైంది. ప్రజల ప్రాణమానాల రక్షణకు రాజ్యం వదలిపోయారు. నిజాం అంతటితో ఊరుకోలేదు. భారత విభజనవల్ల నిర్వాసితులైన ముస్లింలను తన రాజ్యానికి రప్పించి వారికి ఆశ్రయం కల్పించారు. అలా వచ్చిన వారు ఫుట్‌పాత్‌మీద చవకగా బిర్యానీ అమ్మగా ఎగబడి తిన్నారు. ఇంతకూ అది గాడిద మాంసమని తేలింది. చాకళ్ళు మొత్తుకున్నారు. తెల్లవారి ఉర్దూ పత్రికల్లో పతాక శీర్షిక.

**'గధేకి బిర్యానీ - ధోబియోంకి పరేషానీ'**

హైదరాబాదు ప్రధాని చిత్తారీ నవాబు ఢిల్లీలో ఏదో ఒప్పందం చేసుకొని వచ్చాడని అతని మీసాలు పట్టుకొని నోరు తెరిపించి నోట్లో ఉమ్మేసేంత సాహసం చేశారు రజాకార్లు ! నవాబు కిమ్మనలేదు. లాయక్ ఆలీని కొత్త ప్రధానిగా తెచ్చుకున్నాడు.

(ఈ వ్యాసం 'ఆంధ్రభూమి' దినపత్రికలో గత సంవత్సరం ప్రచురింపబడింది. ఆ పత్రిక సంపాదకులు శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రిగారి సౌజన్యంతో పునర్ముద్రింపబడింది. వచ్చే సంచికలో శేషభాగం పూర్తవుతుంది. ........ కి.ర.)

---

## చావు నా చేతిలో లేదు

నే చనిపోయేవరకు ఇక్కడే
ఉండిపోతానేమో!
పుట్టిన కాని దేశంలో!!
పరాయి దేశంలో!!!
చావంటే భయం లేదు -
వయసు భయాన్ని తీర్చింది.
ఇక్కడే చచ్చిపోవాలని లేదు
చావు నా చేతిలో లేదు.

పద్మశ్రీ ఎస్.వి. రామారావు
Chicago, IL

# పడతి - పతాక

ఊరు వాడల యందిట యుర్విపైన
ఉత్సవమ్ముల జరుపగ యువిదకపుడు
ఉరుకు వేయుచు వచ్చెను ఉల్లమందు
పద్యమాలిక యొక్కటి పరిమళించి

అదిగో ! అల్లదిగో ! పతాకమెగిరెన్ ఆకాశవీధిన్ పయిన్
ఇదిగో ! యీకడ రాలెనీయవనిపై యింపార పూరేకులున్
కదలాడన్ హరితంబు, శ్వేతములు ఆ కాషాయమున్ తోడుగా
మదిలో పొంగెను ఏవొ భావములిటన్ మాధుర్యమున్ జిమ్ముచున్

ఏబదేండ్లుగ యీ భువి నెగురుచుండె
మూడు వన్నెల జెండాలు మురిసిపోయి
భారతీయుల స్వేచ్ఛకు బలిమి యిచ్చి
ధర్మచక్రము మెరియగ తరణివోలె.

గాలిలోనది రెపరెప కదలియాడ
పాడదలచితి పాటను... పలుకురాదె !
కంటి నీరట వడివడి కారి పోయె
మగువ గుండెలు నీరుగ మారి పోయి.

చిన్నబోవుచు నిలువగ జెలియయపుడు
పైన సాగెడి పులుగులు పడతి జూచి
గాన మాధురి చూపగ గగన మందు
నవ్వు లొలుకుచు కలిపెను నాతి గళము

వందనమ్ముల జేయుచు వడిగ మదిని
ఇంతి యడిగెను తల్లిని యీయ వరము

ఆడ నీయవె జెండాను అనవరతము
మూడు రంగులతోనది మురిపెమొలికి
దేశ దేశములందున తేజరిల్లి
ఖ్యాతి బొందగ పుడమిని ఘనతకెక్కి''

ప్రేమ నిండిన తల్లియు ప్రీతి జాజి
మల్లె పూలను రాల్చెనో మగువ కనగ
మేఘమాలలు పైనట మింటి నుండి
రాల్చ సాగెను చినుకులు రమణి మీద

వలువలన్నియు తడిసియు వర్షమందు
కలువ భామగ విరియుచు కలికి యపుడు
నలువ రాణిని తలచుచు నగవుతోడ
కలము తీసెను వడి వడి కవిత కూర్చ

మత్త గజముగ సాగిన మాటలన్ని
చివర చివరకు అయ్యెను చివురు మేసి
తీపి చూపుచు సాగిన తేట గీతి.
కలము పోకడ తెలియగ కలికి తరమె !

సుప్రభ
Morristown, NJ


A passion is forever
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com
DIAMOND
GIA
GRADUATE
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy

# రేపు




సీయస్సీ మురళి
Claremont, CA


సుధ, జ్యోతి నీలంపరికిణీలు, తెల్లజాకెట్లు తొడుక్కుని గేటు దగ్గర నిలబడ్డారు. వాళ్ళభుజాల మీదనించి అందమైన పుస్తకాల సంచులు వేళ్ళాడుతున్నాయి. వాళ్ళ వెనకే రెండు టిఫిన్ కారియర్లు పట్టుకుని సులోచన వచ్చింది.

"రాజులు ఇంకా రాలేదు, చూడమ్మా!" అని ఫిర్యాదు చేసింది జ్యోతి.

"వస్తాడుండవే. పాపం, అంత దూరం నుండి రావద్దేమిటి" అంది సుధ.

పిల్లలిద్దరి మాటలూ వినిపించుకోకుండా రోడ్డు చివరికి చూస్తోంది సులోచన.

రాజులు రిక్షా కనిపించలేదు. గడియారం చూసింది. పావు తక్కువ పది.

ఓ అయిదు నిమిషాలు చూడండే. అప్పటికీ రాకపోతే ఈ రోజుకి...."

"బడి మానెయ్యమంటావా, అమ్మా?" అంది సుధ.

"అబ్బ, నే మాననబ్బా. ఇవాళ మా పరిమళ కొత్తపలక చూపిస్తానంది. వాళ్ళ మామయ్య జర్మనీ నించి పంపించాట్ట. ఎందరు రాసినా, చెరిపితే శుభ్రంగా అయిపోతుందిట. ఉమ్ము పెట్టి తుడవనక్కర్లేదట..." అంటూ లొడలొడ మొదలు పెట్టింది జ్యోతి.

"ఉమ్ము పెట్టి తుడుపుతా రేమిటి? అబ్బ! ఛీ" అంది సుధ.

"మా ఇష్టమబ్బా" అని జ్యోతి అందుకుంది.

"అప్పటికీ రాకపోతే మరో రిక్షా ఎక్కి వెళుదురుగాని...." అని తన మాట పూర్తిచేసింది సులోచన.

"నాకసలే కడుపు నొప్పిగా ఉంటేనూ" అంటూంది సుధ.

ఇంతలో, "అదిగో, రాజులు రిక్షా వచ్చేస్తోంది" అంటూ అరిచింది జ్యోతి.

సుధ నీళ్ళు కారిపోయింది. "కడుపు నెప్పి బడికెళితేనే తగ్గుతుంది, సుధా!" అని నవ్వింది సులోచన.

"నువ్వేం చెప్పనక్కర్లేదు పో." ఉడుక్కుంది సుధ.

గలగలలాడుతూ వచ్చి ఆగింది రాజులు రిక్షా.

"నువ్వు ఆలస్యం చేశావని అమ్మాయిగోర్లు విసుక్కుంటున్నారు, రాజులూ!" అంది సులోచన నవ్వుతూ.

"ఏ అమ్మాయిగోరండీ? జోతమ్మ గోరేనా? సుదమ్మగోరు నే నొచ్చానని యిసుక్కుంటారండి" అన్నాడు రాజులు సుధ బుగ్గ గిల్లి.

"నా బుగ్గమీద ఎవరూ ఏం గిల్లక్కర్లేదు" అంది సుధ.

గొల్లున నవ్వాడు రాజులు.

రాజులు వయస్సు అరవైకి తక్కువ ఉండదు. తలమీద మాసిన తెల్ల తలపాగా. గుబురుగా ఉన్న నెరిసిన మీసాలు. నెరిసిన కనుబొమ్మలు. పైపళ్ళు చాలా మటుకు ఊడిపోయాయి. మోకాళ్ళ వరకు గోచీపోసి కట్టిన పంచె. పరకా గుడ్డతో చంకలవరకూ కుట్టిన బనీను. నడుం దగ్గర లోపలివైపు ఆ బనీనుకో జేబు. ప్రత్యేకించి మాసి ఉంది ఆ ప్రాంతం. కుడిచేతిమీద చిన్నప్పు డెప్పుడు వేయించుకున్నాడో ఓ పచ్చబొమ్మ. సంజీవి పర్వతం మోస్తున్న హనుమంతుడి బొమ్మ అది. ఎడంచేతి దండమీద తావీదు ఒకటి నల్లటి తాడుతో బిగించాడు. ఒళ్ళంతా ముడతలు పడలేదు గానీ పెద్ద బలంగా లేడు రాజులు.

సుధ, జ్యోతి రిక్షా ఎక్కలేదు. గేటుదగ్గిరే నించుని రిక్షాలో కూర్చున్న—ఓ అయిదేళ్ళుంటాయేమో - కుర్రాడి వేపు కొత్తగా, అనుమానంగా చూస్తున్నారు.

నవ్వడం , ఆపి ఆ కుర్రాడి కేసి చూపిస్తూ అన్నాడు రాజులు:

"ఈ అబ్బయ్‌గోరి మూలానే నమ్మా ఇవాళ ఆలీశ మయింది."

"ఎవరబ్బాయి, రాజులూ? కొత్తగా వచ్చినట్టున్నాడే" అంది సులోచన ఆ కుర్రాడికేసి చూస్తూ. గోధుమరంగులో ఉన్నాడు కుర్రాడు. నల్లటిజుట్టు చక్కగా పాపిడి తీసి దువ్వి ఉంది. జ్యోతుల్లాగా, విశ్వాసంతో, పెంకితనంతో మెరుస్తున్న నల్లని, గుండ్రని కళ్ళు. నీటుగా నీలం నిక్కరు మీద తెల్ల చొక్కా వేసుకున్నాడు. తెల్లని మేజోళ్ళు మోకాళ్ళ వరకూ ఉన్నాయి. ఎరుపు రంగు బూట్లు చక్కగా నిగనిగ మెరుస్తున్నాయి.

సులోచన కళ్ళలో కళ్ళు కలిపి చనువుగా, పొగరుగా నవ్వాడు.

"ఎవరు, రాజులూ, ఈ కుర్రాడు! మాంచి గడుసువాళ్ళా ఉన్నాడే! ఎంత ధైర్యంగా నవ్వుతున్నాడో చూడు" అంది సులోచన ముచ్చట పడుతూ.

"అమ్మా, చూడే! మా కేసి చెయ్యి ఎలా ఊపుతున్నాడో!" అంది జ్యోతి, ముందరి బెరుకు మాని రిక్షా వైపు నడుస్తూ. సుధ మాత్రం కదలలేదు.

"ఆడేనామ్మా? అబ్బో. మా సెడ్డ గడుసులేండి. ఆరి నాన్నగారేమో—అదేదో పెద్ద ఉద్యోగమేనండి. అవతల ఈదికి రెండీదులు ఆవలుంటారండి. అమ్మగోరి పేరేమో సిన్నదొరసానండి. అవతల ఈదిలో ఆరి నెరగనివోరే లేరండి. మా సెడ్డ మంచోరండి. ఇక నీ అయ్యగోరి పేరేమిటని అడగరేటండి. రామ్‌చెంద్ నెహ్రూ గాంధి అంటండి...."

"హాస్యాలాడుతున్నావ్ రాజులూ, నువ్వు. చిన్నదొరసాని ఏమిటి? అదేం పేరు?" అంది సులోచన నవ్వి.

"నా కేం తెలీదండి. ఆ బాబుగోరినే అడగండి కావాలంటే. ఆమెగోరికి పొద్దున్న, సాయంత్రం ఒక్క ఛనం తీరదండి. ఇంటో పని ఎపుడు సేస్తారని అడగమాకండి. ఉదయాన లెగిస్తే ఆరింటి కెల్లా ఈరింటి కెల్లా. ఆరికీ ఈరికీ బోలెడంత సాయం సేస్తారండి. ఇక నీ అబ్బాయిగోరు లేరండీ .... ఈరు పెద్ద వోరై సేరామచెందురుడిలా గాంధీ మహాత్ముడులా, మరి నెహ్రూ బాబుగోర్లా పెద్దోరై పోవాలని ఆరి తాతగారికి మా సెడ్డ కోరిక లెండి. ఆయ్‌నే ఎట్టారండి ఈరికీ పేరు. ఈరి తాతగోరు పెద్దోరై పోయారండి. తల నెరిసిపోయింది అయినా గట్టి పిడుగులాగుంటారండి. ఈ రిచ్చా లేదండి దీన్ని సులాగ్గా లాగెయ్యగలరండి...."

"నువ్వు మాత్రం ముసిలాడివి కాదా, రాజులూ! నువ్వులాగటం లేదూ రిక్షా?" అంది సులోచన సానుభూతిగా.

"అమ్మమ్మమ్మమ్మమ్మ. నాదేం ఉందండమ్మగోరూ. కూలిపని సేసుకునేందుకు పుట్టానండి నేను. ఈరికే ఆరి సతువు గురించి సెప్పానండి. ఆరికేం? మారాజులు కారండీ ఆరు. ఈ అబ్బయ్‌గోరు పెద్దయి బోల్డు సంపాదించి. రెపు ఆరిని నెత్తిమీద పెట్టుకుని తిరగరంటండి .... ఆరికి

నాకూసాపత్యం ఉండదండి" అంటూ సుధని రెండు చేతులతోనూఎత్తుకుని రిక్షాలో కూర్చోపెట్టాడు రాజులు.

వెళ్ళబోతున్నవాడల్లా ఆగి, "అమ్మగోరూ! ఈ అయ్యగోరు సూడండి అని ఏదో అనబోయాడు రాజులు...."

"అబ్బ! మాకు లేటయిపోతుందే చూడమ్మా" అని విసుక్కుంది జ్యోతి.

"అమ్మమ్మ. ఇదుగో, ఎల్లిపోతాం, తల్లీ!" అని రిక్షా ఎక్కి తొక్కుతూ వెళ్ళిపోయాడు. రాజులు.

రిక్షా వెళ్ళినవంకే చూస్తూ నిలబడింది సులోచన. రిక్షా సందు చివర మలుపు తిరిగాక నవ్వుకుంటూ లోపలికి వెళ్ళింది.

"రామ్‌చంద్ నెహ్రూ గాంధీ!" ఆ పేరు తలుచుకుంటేనే ఆమెకు నవ్వు వస్తుంది 'చిన్నప్పుడు ఈ తాత ఎవరో ముచ్చటపడి పెట్టాడు గాని పెద్దయితే వాడా పేరు ఉంచుకుంటాడేమిటి! ఉంచుకుంటే, తోటి వాళ్ళందరూ వాణ్ణి గేలిచేసి ఏడిపించరూ? అయినా ఎంత అర్థం ఉంది ఆ పేరులో! ఎంత ఆశ! రేపు వాడి జీవితం ఎంతో అర్థవంతంగా, మనోహరంగా ఉండాలనే కాంక్ష!"

ఆ కుర్రాడు చిలిపిగా నవ్వి పలకరించిన పద్ధతే సులోచనకి చాలా ముచ్చటగా అనిపించింది.

అలాంటి కుర్రవెధవ తనకూ ఒకడుంటే....ఆ తరువాత సులోచన తేలిగ్గా ఆలోచించలేకపోయింది. ఆమెకు మళ్ళీ ఆ అదృష్టంలేదని తెలుసు. మరో కాన్పు మృత్యువవుతుందని డాక్టరు చెప్పిన విషయం. సాయంత్రం దాకాఅదేఆలోచన మెదిలింది సులోచన మనసులో.అయిదుగంట లయేసరికల్లా సందు చివరికి చూస్తూ వీథిలో నిలబడింది. అలా నిలబడడం ఆమెకు మామూలు కాదు. ఆ కుర్రాణ్ణి చూడాలని తనెందుకింత తహతహలాడుతున్నానా అని ఆశ్చర్యపడింది — సులోచన. తనలో ఇలాంటి బలహీనత ఏమిటని విసుక్కుంది. అయినా, అక్కడ నిలబడకుండా ఉండలేకపోయింది.

రాజులు రయ్యిన రిక్షాతో వచ్చి ఆగాడు.

"రామూ? రేపు వస్తావా?" అని అడిగారు కిందికి దిగిన జ్యోతి, సుధ. అప్పటికే ముగ్గురూ పెద్ద స్నేహితులైపోయారు.

"వస్తాను!" అని తల వూపాడు వాడు.

"పోనీ బాబుని ఇక్కడే ఉంచి వెళ్ళకూడదా రాజులూ! వీళ్ళతో ఆడుకుంటాడేమో!" అని, సులోచన వెంటనే, "అయినా వాళ్ళమ్మ ఎదురుచూస్తుంటారేమో, తీసుకెళ్ళు" అంది బలవంతంగా నవ్వుతూ.

"ఆవిడగోరికంత తీరికెక్కడ, తల్లీ? ఈయన్ని మళ్ళీ వచ్చి నేనే తీసుకుపోతాన్లెండి" అన్నాడు రాజులు.

"వాళ్ళ తాతగారు ఏమన్నా అనరూ?"

"ఆరితో నే చెబుతా గదండి. ఈరిని కాస్తంతసేపు ఇక్కడే ఆడనియ్యండి."

పిల్లల్ని ముగ్గుర్నీ తీసుకుని ఇంట్లోకివెళ్ళింది సులోచన. ముగ్గురికీ టిఫిను పెట్టి, కాఫీ ఇచ్చింది.

శ్రీరామ్‌చంద్ నెహ్రూ గాంధీ ఏవేవో కబుర్లు చెప్పాడు. ఆ కబుర్లు వింటూ కడుపుబ్బేలా నవ్వింది సులోచన. జ్యోతి, సుధ కూడా ఆమెతోపాటు నవ్వారు. వాళ్ళు వయస్సులో శ్రీరామ్‌కంటే ఎక్కువ పెద్దవాళ్ళు కాకపోయినా వాడిలా మాట్లాడరు. చిన్నప్పటినించి ఒక క్రమంలో పెంచింది సులోచన. వాళ్ళలో వాళ్ళు గిల్లికజ్జాలు పెట్టుకుని గోల చేసినా, పెద్దవాళ్ళ ముందు ఎప్పుడో తప్ప తక్కువగా మాట్లాడతారు మామూలుగా. కానీ వీడికి మాత్రం ఏ బెరుకూ లేదు. లొడలొడ మాట్లాడాడు. పైగా, మాటల్లో అదో రకమైన యాస. సరిగా వచ్చీరాని మాటలు. సులోచనని 'మీరు' అనలేదు. 'నువ్వు' అన్నాడు. "నీ జట్టుంటాను, రోజూ టిఫిను పెడతావా?" అని అడిగాడు. "నీకు చీకట్లో భయం వేస్తే నే సాయం వస్తా" నన్నాడు. జ్యోతి, సుధ మంచివాళ్ళని యోగ్యతా పత్రాలు యిచ్చాడు. గంటసేపూ సులోచన వాడి నంటిపెట్టుకునే వుంది. గంట తరవాత రాజులు వచ్చినప్పుడు 'అయ్యో!' అనుకుంది.

రాజులు చెమటలు కక్కుతూ వచ్చాడు. వగర్చుకుంటూ రాజుల్ని చూస్తూనే రిక్షా ఎక్కి కూర్చున్నాడు శ్రీరామ్.

"ఆరి తాతగారికి ఆరిని చూడాలని అర్జంటుగా అనిపించిందంటండి. ఎంటనే ఎల్లి తీసుకురమ్మన్నారు. మనం లగెత్తుకొచ్చాం!" అన్నాడు రాజులు.

రాజులు నవ్వుతున్నా, సులోచనకు జాలివేసింది అతని మీద.

"ఎందుకు రాజులూ, అంత శ్రమపడతావ్? నువ్వేం కుర్రాణ్ణను కుంటున్నావా? శరీరాన్ని అంత రాపిడి పెడితే రేపు నువ్వేం అయిపోతావో ఆలోచించావా?"

జాలిగా నవ్వాడు రాజులు.

"నాదేం ఉంది తల్లీ! ఈ కట్ట రేపో మాపో ఎల్లాగా రాలిపోయేదే. పోయే ముందు ఈ దేవుళ్ళకి సేవలు సెయ్యనియ్యండమ్మా" అని పిల్లలవంక చూపించాడు రాజులు. "రేపు యీ నౌరగారు పెద్దయి, పెద్ద ఉద్యోగం చేసేప్పుడు ఈ రాజులు గురించి అనుకోరంటమ్మా — 'రాజులు అలా రిక్షా ఎక్కించుకెళ్ళబట్టే నేనింతవాణ్ణయ్యాను' అని. ఏం అయ్యగోరూ! తమరు రేపు పెద్ద ఉద్యోగం చెయ్యరూ?" అని కుర్రాడి బుగ్గలు గిల్లాడు రాజులు. వాడికి ఈ ప్రసంగం అర్థంకాకపోయినా కులాసాగానే నవ్వాడు.

చందూ.... అదే, ఆ నవ్వే నన్నంతగా ఆకర్షించింది. ఇంతవరకూ ఇదో కథలా వ్రాశాను కదూ! కానీ ఇది కథ కాదు. కథలా అనిపించే గతం. ఈ కథని ఈనాడు నీకెందుకు వ్రాస్తున్నానో ఊహించే వుంటావు. ఆ శ్రీరామ్‌చంద్ నెహ్రూ గాంధీయే నువ్వు. నువ్వే. చందూ! మరి నువ్వు నాకు కొడుకువెలా అయ్యావ్? నీకు నేను అమ్మనెలా అయ్యాను? నీలో తెలుసుకోవాలనే ఆసక్తి కలుగుతూందా? కానీ.... ఈ ఉత్తరాన్ని కథలాగానే సాగిస్తాను. శ్రీరామ్ రోజూ జ్యోతి, సుధలతో పాటే రిక్షా దిగేవాడు. సులోచనకి వాడంటే మమకారం రోజు రోజుకీ ఎక్కువవుతూ వచ్చింది. వాడుండే ఆ గంటసేపు వాడితోపాటు చిన్నపిల్లలా ఆడుకునేది.

"ఈ పిల్లలు దీపాల్లాంటివాళ్ళు,రాజులూ వీళ్ళున్నచోట వెలుగు" అనేది సులోచన. రాజులు బోసినవ్వు ఆమెకు ఎంతో సంతృప్తి ఇచ్చేది.

"ఈళ్ళుకాదు, తల్లీ, దీపాలు. దీపాలు మనం. ఈ దీపాలకి పానం ఇచ్చే సమురు ఈళ్ళు" అనేవాడు రాజులు.

"మనం ముసిలాళ్ళ మయ్యిపోయాక రేపు మనల్ని సల్లగా సూసే దేవుళ్ళు ఈళ్ళు."

"నువ్వింకా ముసిలివాడివి కాలేదా, రాజులూ?" అనేది సులోచన.

"ఏదమ్మా? ఈ అయ్యగోరు పెద్దోడవందే నేనెట్టా ముసిలాడయేది? నే ముసిలాడయేపోతే ఈర్ని రిచ్చాలో ఎవరు తీసుకువెళ్ళేది, ఈర్ని పెద్దోర్ని చేసేదీ? ఈరు పెద్దోరైనాక...." అంటూ ఒక రంగు రంగుల వెలుగు చిత్రం గీసేవాడు రాజులు.

"రాజులూ! నీది వయసులో నువ్వు ఏం చేసుంటావ్?" అంది ఓ రోజున సులోచన నవ్వుతూ.

"ఏం చేసుంటాను, తల్లీ? సేపలు పట్టానో, మట్టిలోనో, నీల్లలోనో పొర్లతా ఉండేటోణ్ణి. నేను నయంకాదు, తల్లీ! నా వయసు కుర్రోళ్ళు శానామంది ముష్టి అడుక్కుంటూ, ఊరంతా తిరిగేటోరు పాటలు పాడతా. ఆళ్ళే నెమ్మది నెమ్మదిగా సిన్న దొంగతనాలు సేసేటోళ్ళు. ఆళ్ళలో కొందరు పెద్దోళ్ళయి గజదొంగలయినారు. మరికొందరు ముష్టోళ్ళుగానే వుండిపోయారు. నిజం సెప్పమంటావా,తల్లీ! మా అయ్యా మా అమ్మ కూడా అదే పని సేసేటోరు. నే పుట్టిందెక్కడనో సెప్పనా!

పేవ్‌మెంటుందమ్మా. అక్కడ. నా కదే బతుకవాలిసింది. కాని, నాకు చిన్నప్పుడు బిచ్చం అడగడం చేతనయ్యేది కాదు. రోజంతా తిరిగినా ఓ అర్థణా డబ్బులు దొరికితే గొప్పే. ఓ రోజున ఒకాయన నన్ను పిల్చి కారు తుడిస్తే, పావలా యిస్తానన్నాడు! ఓ గంట కష్టపడగానే పావలా దొరికింది! ఆ తరువాత బస్ డిపో దగ్గిర క్లీనర్‌గా కొంతకాలం పని చేశానమ్మా. కొంతకాలం బియ్యం బస్తాలు కూడా మోశాను. ఆ తరువాతే రిక్షా లాగే పనికి దిగింది. మొదట్లో ఈ సైకిల్ రిచ్చా లేదవమ్మా? పరిగెట్టి లాగే బళ్ళేగా అవన్నీ. దాన్నించి మళ్ళీ జట్కాబండి నడిపేటోణ్ణి కొంతకాలం. ఆకిరికి ఈ సైకిల్ బండి దగ్గిర కొచ్చాను. ఏం తల్లీ. నా బ్రతుకులో కూడా చిన్న ఉద్యోగంలోంచి పెద్ద ఉద్యోగంలోకే వచ్చాను" అని ఫెళ్లున నవ్వాడు రాజులు.

రాజులు మాటల్లో తన బ్రతుకు బరువూ, నికృష్టం అయిందనే బాధ ఉందో లేదో సులోచన కేనాడు సరిగా అర్థం కాలేదు.

అతని జీవితంలో ఏపాటి సుఖమూ ఎరగడన్నది తెలుస్తూనేవుంది. కాని, అతని మనస్సులో ఆనందం మాత్రం లేకుండా పోలేదు.

రాజులు గమ్మత్తయిన మనిషి. నవ్వునీ, బాధనీ కలిపి మాట్లాడేవాడు. తరాల తరబడి దర్రిద్రం అనుభవించినవాళ్ళలో అటువంటి విషాద హాస్యానికే చోటు అనిపించేది సులోచనకి. కానీ రాజులు నిజమైన అంతరంగం ముందు ముందు బోధపడింది ఆమెకు.

"రాజులూ! నీ చిన్నప్పుడు నీకు కూడా ఎవరైనా చదువుచెప్పించి ఉంటే...."

"ఎవరైనా సదువ్ సెప్పించుంటే, హైకోర్టు జడ్జీనై, చంద మామలాంటి పెళ్ళాన్ని తెచ్చుకొని నక్షత్రాల్లాంటి పిల్లలికి తండ్రినై, మయసబలాంటి బవనం కట్టేవోణ్ణి. నేం సచ్చిపోయినప్పుడు ఊరంతా సంతర్పణ చేయించేవోణ్ణి. ఏమంటావు, తల్లీ?" అనేవాడు రాజులు పెద్దగా నవ్వుతూ.

అలా రాజులూ, శ్రీరాం కూడా సులోచన జీవితంలో భాగం అయిపోయారు.

"రాజులూ, వీళ్ళమ్మగారిని ఓసారి చూడాలి" అంది ఓ రోజున సులోచన.

"ఏం చూస్తారు తల్లీ? ఆడదానికి తీరికేదీ? అసలు ఈరిని ఎవ రయినా పెంచేనుకుంటే ఆరు సుకపడిపోతారు" అన్నాడు రాజులు.

శ్రీరాం సులోచనకు ఎంత దగ్గిరయ్యాడో, వాడిని గురించిన తాపత్రయం కూడా అంత ఎక్కువయింది ఆమెకు.

చందూ! అలా పది నెలలు గడిచిపోయాయి. ఓ రోజున ఏమైందో తెలుసా....

ఆ రోజు పిల్లల బడికి వేసంగి సెలవులిచ్చే రోజు. పరీక్షలయి పోయి వారంరోజులయింది. పిల్లల ఫలితాలు చెప్పే రోజు కూడా అదే. వాళ్ళ బడిలో ఆనవాయితీ ప్రకారం తల్లో, తండ్రో ఆ ఫలితం తెలుసుకునేందుకు బడికి వెళ్లాలి.

ఆ రోజు పొద్దున్నే వచ్చి మామూలుగా పిల్లల్ని బడికి తీసుకు వెళ్ళాడు రాజులు.

"ఈరోజైనా శ్రీరాం వాళ్ళమ్మ వస్తారా, రాజులూ?" అని అడిగింది సులోచన.

"ఏమోనమ్మా, అరిష్టం. నేను పన్నెండు గంటలకొచ్చి మిమ్మల్ని తీసుకెళ్తానా, తల్లీ!" అన్నాడు రాజులు.

"సరేలే, రాజులూ! పోనీ, వాళ్ళ తాతగారినయినా రమ్మనరాదా, రాజులూ!" అనడిగింది సులోచన.

"ముసలాయన, ఆయనేం వస్తారు, తల్లీ?" నవ్వాడు రాజులు.

రాజులు పన్నెండు గంటలకి వచ్చాడు ఖాళీ రిక్షాతో.

ఎండ మండుతూంది. అతని ఒళ్ళంతా చెమటతో తడిసిపోయింది. అయినా ఎందుకో చాలా హుషారుగా ఉన్నాడు.

అప్పుడే గమనించింది సులోచన. రాజులు చాలా బలహీనంగా కనిపించాడు.

"రాజులూ! ఈ పూట రిక్షా తొక్కొద్దు నువ్వు. చాలా అలిసిపోయి ఉన్నావు" అంది సులోచన.

"ఓస్, అదేం లేదమ్మా. ఈ రాజులు గుండెలో బలం ఉండగా, ఒళ్ళు అలిసినా బయంలేదు, తల్లీ."

"పోనీ, కాస్త మజ్జిగదాహం పుచ్చుకో" అని బ్రతిమాలింది సులోచన. కాదనలేకపోయాడు రాజులు.

సులోచనని తీసుకెళ్ళి బడిదగ్గిర దిగబెట్టాడు. మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళాడు. ఎందుకో గంభీరంగా నవ్వుతూన్నాడు.

సుధ, శ్రీరాం ఒకటోక్లాసు పాసయ్యారు. జ్యోతి మూడులోకి వచ్చింది.

శ్రీరాం కార్డు కూడా సులోచనకే ఇచ్చింది టీచరు.

ఆ కార్డు చదివి సులోచన ఆశ్చర్యపోయింది.

కుర్రవాని పేరు: శ్రీరాంచంద్. తండ్రిపేరు లేదు. తల్లి పేరు: లేదు.

"సంరక్షకుని పేరు : రాజులు...." అని వుంది.

రాజులు కోసం బయటికి వచ్చింది సులోచన.

దూరాన రాజులు రిక్షా తొక్కుకుంటూ వస్తున్నాడు. 'ఇలా ఎందుకు చేశాడో అడగాలి' అనుకుంది కోపంగా సులోచన.

కుడివైపు నుంచి ఓ లారీ దూసుకుంటూ వచ్చింది. ఎడంవైపుకు తిప్పబోయి ఓడిపోయాడు రాజులు.

అంతా కనురెప్పపాటులో జరిగి పోయింది. రిక్షా మీదకి వచ్చేసింది లారీ.

రాజులు రోడ్డు మీదకి ఉరకబోయి బోర్లా పడిపోయాడు. గుండె ఆగిపోయింది. రాజులు చచ్చి పోయాడు.

సులోచనకి దుఃఖం ఆగలేదు.

సుధ, జ్యోతితో పాటు శ్రీరామ్‌ని కూడా ఇంటికి తీసుకు వచ్చింది సులోచన.

అది, చందూ.... రాజులు చెబుతూండే శ్రీరామ్‌చంద్ నెహ్రూ గాంధీవే నువ్వు. రాజులు నీకు తాత. మీ అమ్మ అంట్లుతోమేది. మీనాన్న ఏదోకార్ఖానాలో పనిచేసే వాడట. వాళ్ళిద్దరూ నీ రెండవ ఏటనే కలరాకు బలి అయిపోయారు. రాజులు కూడా పోవడంతో నువ్వు మావాడివయ్యావు. మీ నాన్న గారు అదే ఆయన.... నా మాట తీసెయ్యలేదు. నువ్వు నా ముద్దుల తండ్రివయ్యావు రాజులుగమ్మత్తు మనిషి. ఓనిమిషం బాధతో, ఓ నిమిషం ఆనందంతో ఉండేవాడు. ఒకప్పుడు రెండూ కలిపేసేవాడు. ఒకసారి మామూలుగా మాట్లాడేవాడు మరోక్షణం యాసగా మాట్లాడేవాడు. తను బ్రతికి ఉన్నంత కాలం నువ్వెవరో నాకు తెలియకుండా చాలా జాగ్రత్త పడ్డాడు. నిన్ను మరో ప్రపంచంలోకి ప్రవేశపెట్టడానికి ఎంతగానో తాపత్రయ పడ్డాడు. తన తండ్రి ముష్టివాడు. తను రిక్షా లాగేవాడు తన కొడుకు కార్ఖానాలో మెకానిక్. తన మనమడు పెద్ద చదువు చదివి, పెద్ద ఉద్యోగం చెయ్యాలనే తపన రాజులుకి. అందుకే నిన్ను బళ్ళో వేశాడు.

చందూ.... నిన్ను దర్రిద్రం నుంచి దూరంగా ఉంచాలని తను మరింత దర్రిద్రంలోకి జారిపోయాడు. నీ రేపటి సుఖం కోసం తన రోజులెన్నో ధారపోశాడు. నిన్ను గొప్పింటి వాడుగా మా యింట్లో పరిచయం

(మిగతా 29 వ పేజీలో)

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

## DR. RAVI CHENNAPRAGADA
## &
## DR. SUJATHA SHANKAR

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# చిరస్మరణీయుడు, స్వరస్మరణీయుడు, తెరస్మరణీయుడు ఆత్రేయ

(తెలుగు చలనచిత్రగీతాలలో తెలుగు మాటలలోని మార్దవాన్ని, తెలుగు జాతి విన్నాణాన్ని, తెలుగువారి ఆప్యాయత, ఆత్మీయత, ఆర్ద్రతలను చిన్ని చిన్ని మాటలలో పెద్ద పెద్ద అర్థాలను కుదించి అందించన ఘనత ఆత్రేయ అనే పేరుతో వ్రాసిన శ్రీ కిళాంబి వేంకట నరసింహాచార్యులవారిది. వారు పరమపదించినా వారి గీతాలలో వారి వ్యక్తిత్వం ద్యోతకమోతుంది. ఆయన స్మృత్యర్థం నాలుగు సంవత్సరాల క్రితం ఆంధ్రజ్యోతిలో శ్రీ రాజా చే వ్రాయబడ్డ ఈ చిన్ని వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం. .. కి.ర.)

తెలుగు సినీ సాహిత్య చరిత్రలో భావాన్ని ప్రేక్షకుడి మనసుకి సూటిగా తాకేట్టు చేయడంలో ఆత్రేయ స్థానం అనితర సాధ్యం. భాష చేత భావాలకు ఆయన ఎప్పుడూ వెట్టి చాకిరీ చేయించుకోలేదు. అయినా పదాలు ఆయన చేతిలో అతి అందంగా అమరిపోయాయి, ఒదిగిపోయాయి. ఒదుగు, ఒడుపు, జిలుగులతో అతి చాకచక్యంగా పట్టుకోవడంలోనూ, ఆకట్టుకోవడంలోనూ ఆయన సిద్ధహస్తుడే కాదు, ప్రసిద్ధ హస్తుడు కూడా.

ముఖ్యంగా మనిషి, మనసు, మమత, దేవుడు, విధి మీద రకరకాల ప్రయోగాలతో ఆత్రేయ రాసినన్ని పాటలు మరొకరు రాయలేదు. మచ్చుకి-

పశువుల కన్నా పక్షుల కన్నా మనిషిని మిన్నగ చేశాడు
బుద్ధిని ఇచ్చి హృదయాన్నిచ్చి భూమే నీదని పంపాడు
బుద్ధికి హృదయం లేక హృదయానికి బుద్ధే రాక
నరుడే ఈలోకం నరకం చేశాడు.

(దేవుడనేవాడున్నాడా- 'దాగుడుమూతలు')

మహాత్ములైనా దురాత్ములైనా మనుజుల పేరనే మనలేరయ్యా
అందరికీ నీ అభయం కలదని అనుకోమందువా దేవా

(వెలుగుచూపవయ్యా- 'వాగ్దానం')

మనిషికి దైవానికి ఏనాటి నుంచో వైరము
వీడి కరికవాడు తీర్చడు వాడి దారికి వీడు వెళ్ళడు

(మనసులేని దేవుడు- 'ప్రేమలు-పెళ్ళిళ్ళు')

ఒకడి ఆకలికి అంబలి నీళ్ళు ఒకరికి పాలూపళ్ళు
భలేభలేరా దగాల దేవుడ బాగా పంచేవు
కోతికి బాబనిపించేవు ఓ బ్రహ్మయ్యా
నీ లీలలే దడబిడ ఎడపెడ నీ గడాబిడా మా కెడాపెడా

(ఓబుచ్చిబాబు- 'నాటకాలరాయుడు')

ఇక మనుషుల తత్వాల గురించి:

తాము నవ్వుతూ నవ్విస్తారు కొందరు అందరినీ
తామేడుస్తూ ఏడ్పించుతారెందరో కొందరినీ

(దేవుడనే వాడున్నాడా- 'దాగుడుమూతలు')

మాటలలో చిక్కువడి మనసు నలిగిపోతుంది
మనసులేని మాటలనే మనం నమ్ముతున్నది
పలుకలేని ప్రతిగుండే బాధతో నిండినది
ఒలికే ప్రతి కన్నీటికి చుక్క వెచ్చగా ఉంటుంది

(బ్రతుకు పూలబాట కాదు- 'భార్యాబిడ్డలు')

ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయి (నేను పుట్టాను- 'ప్రేమ్‌నగర్')

మంచివాడికి, చెడ్డవాడికి తేడా ఒకటే బాబూ
మంచివాడు మనసున అనుకుంటాడు
చెడ్డవాడు చేస్తే చూస్తాడు

(మనిషి మనిషికి తేడా ఉంది- 'పాపకోసం')

ఇక మనసు గురించి ఆత్రేయ మథనపడ్డంతగా మరొకరు కనిపించరు మనకి ఒకటా.. రెండా... ఎన్నో... ఎన్నెన్నో... ఒక్క క్షణం మనసుక మాటలు తడితే జలజలా జాలువారిపోతాయి ఆయన పాటలు.

ఒకరికిస్తే మరలిరాదు, ఓడిపోతే మరచిపోదు
గాయమైతే మాసిపోదు, పగిలిపోతే అతుకుపడదు.

(మనసుగతి ఇంతే- 'ప్రేమ్‌నగర్')

ఊహల ఉయ్యాలవే మనసా, మాయల దయ్యానివే
లేనిది కోరేవు, ఉన్నది వదిలేవు
ఒక పొరపాటుకు యుగములు పొగిలేవు

(మౌనమే నీ భాష- 'గుప్పెడుమనసు')

వలచుట తెలిసిన నా మనసునకు
మరచుట మాత్రము తెలియనిదా
మనసిచ్చినదే నిజమైతే
మన్నించుటయే ఋజువు కదా

(నీసుఖమే నే కోరుతున్నా- 'మురళీకృష్ణ')

కన్ను నీదని, వేలు నీదని పొడుచుకుంటే రాదా రక్తం
రక్తమెంతగా ధారపోసినా దొరుకుతుందా మళ్ళీ హృదయం

(మనసులేని బ్రతుకొక నకరం- 'సెక్రటరీ')

వయసు కోతి వంటిదీ మనసు కొమ్మ వంటిదీ
ఊపేసి పోతుంది మొదటిదీ, ఆ ఊపు మరువనంటుందీ రెండవది

(వయసు కోతి వంటిదీ- 'అగ్నిపూలు')

తనువుకు ప్రాణం కావలా- మనిషికి మనసే కావలా
ఎవరి ప్రేమకు నోచనివాడు కన్నీరేరా నీకు కావలా

(ఎవరికి ఎవరు కావలా- 'ఇంటికిదీపంఇల్లాలే')

మనిషికి మనిషికి మమత కూడదా
మనసు తెలుసుకొను మనసే లేదా

(ఎవరో జ్వాలను రగిలించారు- 'డాక్టర్‌చక్రవర్తి')

మనసు మూగదే కానీ బాసుంటది దానికి
చెవులుండే మనసుకే ఇనిపిస్తుందా ఇదీ

(ముద్దబంతిపూవులో- 'మూగమనసులు')

మడిసితోటి ఏలాకోలం ఆడుకుంటే బాగుంటాది
మనసుతోటి ఆడకు మావా ఇరిగిపోతే అతకదు మల్లా

(మానూ మాకును కాను- 'మూగమనసులు')

వయసు పెరిగినా మనిషి ఎదిగినా
మనసు ముదరనంత వరకు మాసిపోదు పసితనం

(వయసు పెరిగా- 'ప్రాణమిత్రులు')

ఒడ్డున పెరిగే గడ్డిపోచకు హృదయం ఎందుకు ఉండకూడదు
ఉందని ఎందుకు ఒప్పకోరాదూ
మోడు కూడా చిగురించాలని మూగమనసు కోరే కోర్కెను
మోసం ద్రోహం అనడం అన్యాయం

(అటుఇటుకాని- 'ఇదికథకాదు')

విధి, సమాజం, ఖర్మ, బలహీనతలు వీటి పోకడమీద ఆత్రేయ ఎన్నో విసుర్లు విసిరాడు. ఒక్కోసారి విరుచుకుపడ్డాడు. మరోసారి విజ్ఞత తెలియజెప్పాడు. బాధ్యత గుర్తుచేశాడు. ఎలా అంటే-

కదువుకాలే కష్టజీవులు ఒడలు విరిచీ
గనులూ తొలిచీ చెమట చలువను చేర్చి
రాళ్ళను తీర్చినారు తెలుసుకో.

(కారులో షికారుకెళ్ళే- 'తోడికోడళ్ళు')

అనుకున్నామని జరగవు అన్నీ, అనుకోలేదని ఆగవు కొన్ని
జరిగేవన్నీ మంచికని అనుకోవడమే మనిషి

(నీ సుఖమే నేను కోరుతున్నా- 'మురళీకృష్ణ')

ఇరవైలో అరవై వయసు ఎవరికైనా వచ్చేనా?

(సిగలోకి విరులిచ్చి- 'సుమంగళి')

కళాజీవితం లక్కు ఒక ట్రిక్కు
ఒకరికి లక్కు ఒకరికి ట్రిక్కు

(ఓబుచ్చిబాబు- 'నాటకాలరాయుడు')

తప్పనాది కాదంటే లోకమొప్పుతుందా
నిప్పులాంటి సీతనైన తప్పు చెప్పకుందా

(రాయిని ఆడది చేసిన- 'త్రిశూలం')

ఈ పుణ్యభూమిలో పుట్టడం మనతప్పా
ఆవేశం ఆపుకోని అమ్మానాన్నదే తప్పా

(సాపాటు ఎటూ లేదు- 'ఆకలిరాజ్యం')

పిచ్చిపిచ్చిపిచ్చి రకరకాల పిచ్చి
ఏ పిచ్చీ లేదనుకుంటే అది అచ్చమైన పిచ్చీ

(పిచ్చిపచ్చిపచ్చీ- 'విచిత్రవివాహం')

రాతి అందాలన్నీ నాతిలో చెక్కి
తీరని కోర్కెలే తీర్చుకున్నాడేమో

(ఆనాటి మానవుడు- 'సుమంగళి')

ప్రేమనేది ఉన్నదా అది మానవులకే ఉన్నదా
హృదయముంటే తప్పదా అది బ్రతుకు కన్నా గొప్పదా

(మనసులేని దేవుడు- 'ప్రేమలు-పెళ్ళిళ్ళు')

కర్మను నమ్మినవారెవరూ కలిమిని స్థిరమనుకోరు, కళ్ళు మూసుకోరు
కావాలని నిప్పతాకితే చేయి కాలక మానదు
అలా కాలినందుకు ఖర్మే అంటే గాయమేమీ మానదు

(కనబడని చెయ్యి ఏదో- 'తాశీల్దారుగారమ్మాయి')

ప్రేమ, పెళ్ళి, రెండు హృదయాలు పరస్పర స్పందనపై ఆత్రేయ అందించిన అనుభూతి తల్చుకున్నప్పడల్లా మనసు అట్టడుగు అంచులని స్పృశిస్తుంది.

నీ వలపు వాన కురిసి కురిసి తడిపి పోనీ
తడియారని హృదిలో నను మొలకలెత్తనీ

(తెల్లవారనీకు ఈ రేయినీ- 'ఆత్మబలం')

జగతిని ఉన్నది మనమిద్దరమే అనుకొని హత్తుకుపోతుంటే

(చిటపటచినుకులు- 'ఆత్మబలం')

పెమిదను తెచ్చి ఒత్తిని యేసి చమురును పోసి చెమనూపేనా
ఇంతాచేసి ఎలిగించేందుకు ఎనకా ముందూ లాడేవా

(మానూ మాకును కాను- 'మూగమనసులు')

పెళ్ళి దేవుడు ముడివేసేది ప్రేమ మనుషులు తలపోసేది
ప్రేమకు పెళ్ళి లక్ష్యంకాదు, పెళ్ళికి ప్రేమ సాక్ష్యంకాదు.

నన్నిడిచి నువ్వెళితే నీ వెంట నేనుంట
నిన్నిడిచి నే వెళితే నువ్వ బ్రతకలేవంట
ఇది నీగొప్పా నాగొప్పా కాదు పిల్లోడా
ప్రేమంటే అంతేరా పిచ్చివాడా
(ఎక్కడికిపోతావు చిన్నవాడా– 'ఆత్మబలం')

ఇక పడుచుదనం, కుర్రతనం మీద ఆత్రేయ పంచకళ్యాణి గుర్రంలా ఎంతగా కదమతొక్కిందీ, ఎంతగా పడుచుచూపిందీ, ఎంత మందిని వెర్రెక్కించిందీ చెప్పాలంటే ఉదాహరణలు కోకొల్లలు.

దోరవయసు అలవికాని భారమయింది
ఆ బరువు మోయలేక నడుము పలచబడింది
(మిడిసిపడకు అత్తకూతురా– 'ఆస్తిపరులు')

బిగదీయకు బిగదీయకు పైట కొంగును
ఎంత బిగదీస్తే బిగువులన్నీ బైటపడేను
(ఓహోహో పయ్యారి– 'సుపుత్రుడు')

పడుచుపిల్ల పయ్యెదలా పలుచని వెలుగే పరిచినదీ
కొండల కోనల మ: లువుల్లో కొత్తవంపులే చూపినదీ
(ఈ ఉదయం నా హృదయం- 'కన్నెమనసులు')

ఎవరో చెపితే విన్నాను విన్నది
నీతో అన్నాను నాకూ ఇంతే
తెలిసినదీ నీకే తెలియును
మిగిలినదీ
(ఎన్నోరాత్రులు వస్తాయి- తోడూనీడా')

తేటి ఎగిరిపోతుంది పువ్వు
మిగిలిపోతుంది
తేనె ఉన్న సంగతి తేటి గురుతు చేస్తుంది
(ఇదేనన్నమాట– కొడుకుకోడలు)

ఇది చదువుల్లో ఎక్కడా చెప్పలేదే
చెప్పందీ చేసినా తప్పకాదే
(వద్దనటే పిల్లా– 'బ్రతుకే ఒకపండుగ')

పడుచుదనం పందెమెత్తి వలపు జూదం ఆడుకోవాలి
నాకు నువ్వు నీకు నేను రోజురోజూ ఓడిపోవాలి
(నెచ్చనెచ్చనీ నీ ఒడిలో– 'శభాష్‌పదినా')

నీలోని మగసిరితోటి నాలోని సొగసుల పోటీ
వేయించి నేనే ఓడి, పోనీ పొమ్మంటే
నేనోడి నీవే గెలిచి నీ గెలుపు నాదని తలచి
రాగాలే రంజిలు రోజే రాదే తమ్మంటే
(రేకంటి పూవుల వంటి– 'మంచిచెడు')

మొదట మొదట కళ్ళతోటి మొదలు పెట్టిలడాయి
హృదయమంత పాకుతుంది హుషారైన హాయి
కలకాలం ఉండదు ఈ పడుచు బడాయి
తొలినాడే చల్లబడి పోవునమ్మాయి
(గిల్లికజ్జాలు తెచ్చుకునే– 'ఆత్మబలం')

భగ్నప్రేమకు ఆత్రేయ తన పాటలతో నేసిన పీటలు ఆయన ఓ కవిగా ఎంతగా రోదిస్తాడో, శోధిస్తాడో తెలియజేస్తాయి.

కదిలే శిలగా మారిపోతిని కథగానైనా మిగలనైతిని
(నాలుగు కళ్ళు రెండైనాయి– 'ఆత్మబలం')

కనులున్నవి కన్నీటికి కొలనుల గుటకా
వలపున్నది విఫలమై విలపించుటకా
(బంగరునావా బ్రతుకు– 'వాగ్దానం')

తొలికోడి కూతల్లె నినిపించి తొలిపొద్దు
వెలుగల్లే కనిపించి
తొలిజన్మ ఋణమేదో అనిపించి తెరవని
తలుపులు తెలిపించి
ఎందుకు వచ్చావో ఎందుకు వెళ్ళావో
నాకేమో తెలియదు
నీకైనా తెలుసునా
(ఎందుకువచ్చావో– 'మనసు–మాంగల్యం')

అగ్గి వంటి వలపంటించి హాయిగా ఉందా
మనకోసు
మనసు మంచి మనసుకి పాకి అరనిగాయం
చేస్తుంది
రాయికన్నా రాయిని నీవు కసాయివి నీవు
(హృదయం లేని ప్రియురాలా– 'కన్నెమనసులు')

నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి
ఏ కన్నీటివెనకాల ఏముందో తెలుసునా
(ముద్దబంతి పూవులో– 'మూగమనసులు')

చావుపుటుక లేనిదమ్మ నేస్తమన్నదీ
జనమ జనమకది మరీ గట్టిపడతదీ
(పాడుతాతీయగా చల్లగా– 'మూగమనసులు')

మాటలతో, పదాలతో ఆత్రేయ ఎప్పుడూ గిమ్మిక్కులు చేయలేదు. అయినా, సందర్భశుద్ధితో అవే ఆయన సృష్టించిన పాటలలో పోటీ పడుతూ తిష్టవేశాయి, ఆయన ప్రతిష్టను మరింతగా పెంచాయి.

అందుకే నేనది పొందినది అందనిదైనా
అందనిది
పొందిన పిదపే తెలిసినదీ నేనెందుకు నీకు
అందినది
(అందరికీ తెలియనిదీ– 'ఆస్తిపరులు')

సరిగమ నానికి సగమని తలపోయు
మురిపాలె మన జంట స్వరమైనవి
(ఏరాగమూ ఇది ఏ తాళమూ– 'అమరదీపం')

వచ్చింది ఎందుకో తెలిసుంటే వెళ్ళవు
వెళ్ళేది తెలిసుంటే అసలొచ్చి ఉండవు
(ఎందుకు వచ్చావో– 'మనసు–మాంగల్యం')

ఇదిలా ఉండగా 'తొలికోడి కూసింది' చిత్రంలో 'పోలీసు వెంకటసామి నీకు పూజారయ్యాడు' పాటలో పూర్తిగా పోలీసు భాషనే ఉపయోగించారాయన. ఉదహరించాలంటే పాట మొత్తాన్ని రాయాల్సిందే. అలాగే 'అదృష్టవంతులు' సినిమాలో 'నమ్మరే నేను మారానంటే నమ్మరే' పాటలో సాహిత్యం అంతా ఓ డైలాగు చెప్పినట్టే ఉంటుంది.

డైలాగంటే గుర్తొచ్చింది... ఎన్నో చిత్రాలలో ఆయన ప్రాణం పోసిన సంభాషణలు తల్చుకుంటే ఒళ్ళు పులకరిస్తుంది. భాషకు ఇంతబలం ఉందా అని అనిపిస్తుంది.

"ఎవ్వరికీ ఇవ్వనంత వరకే హృదయం విశాలంగా ఉంటుంది
ఒకసారి ఇచ్చాక ఇరుకై పోతుంది ఇంకెవ్వరికీ చోటివ్వనంటుంది"
"నినబాబు నెడిపోయాడేమోగాని పెద్దవాడు మాత్రం కాదమ్మా"
"మనిషి తాను అనుకున్నట్టు బ్రతకనూ లేడు
ఇతరులు అనుకున్నట్టు చావనూ లేడు"
"నీటన్నిటినీ భరించాలంటే అసలు మనిషి మీద
ప్రేమ ఉండాలి"
('ప్రేమ్‌నగర్')

"సామాన్యుడికి అందుబాటులో లేని కళ పంకుచితమై నసిపోతుంది"
('జయభేరి')

"చావు ఎంతమందినో విడదీస్తుంది
కాని కొంతమందిని కలుపుతుంది"
('మూగమనసులు')

"కన్నీరే మనిషిని బ్రతికించగలిగితే
అమృతం లాగే అదీ కరువైపోయేది"
"చంద్రుడు క్షీణిస్తున్నాడని వెన్నెల వేరే చోట వెతుక్కుంటుందా?"
"కవిత్వం వేరు, జీవితం వేరు. విలువలు తెలుసుకుంటే జీవితమే ఓ మహాకావ్యం అవుతుంది"
('వెలుగునీడలు')

ఇలా రాసుకుంటూ పోతే భావావేశం కన్నా 'స్థలాభావావేశం' ఎక్కువ ప్రాముఖ్యత వహిస్తుంది. కనుక ఇక్కడికి ఆ పార్టు ఆపి ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్ళి ఆత్రేయగారి 'వ్యక్తిగత జీవితం' గురించి తెలుసుకుందాం.

సూళ్ళూరుపేట మంగళంపాటులో 1921వ సంవత్సరం మే ఏడవ తేదీన జన్మించారాయన. మే ఏడవ తేదీ విశ్వకవి రవీంద్రనాథ్ తాగూర్ జన్మదినం. 'నిజమా?' అని అడిగితే 'అవును... కావాలనే ఆ తేదీ చూసుకు మరీ పుట్టాను' అంటుండేవాడయన సరదాగా.

చిన్నప్పుడు చదువు మీదకన్నా, నాటకాలమీదనే ఎక్కువ శ్రద్ధ చూపించేవాడు. ఓసారి ఓ నాటకంలో మీసాలు నీరిగించుకుని నటించాడని ఇంటికి వచ్చాక గోమూత్రం తాగించి ప్రాయశ్చిత్త సంస్కారం చేశారు. అంత సంప్రదాయబద్ధమైన కుటుంబం ఆయనది. ఆత్రేయ అసలు పేరు కిళాంబి వెంకట నరసింహాచార్యులు. గోత్రనామం ఆత్రేయ కనుక ఆ పేరునే తన పేరుగా ధరించారు.

ఓసారి ఓ మిత్రుడు ఆయనకి తను రాసిన కందపద్యాలు తెచ్చి చూడమన్నాడు. ఆత్రేయకు అర్థంకాలేదు. 'ఏం చేయాలి' అని అడగాడు మేనమామని. ఆయన కంద పద్య లక్షణాలున్న ఓ పుస్తకాన్ని ఆత్రేయకి ఇచ్చి, చదివి నంటపట్టించుకోమన్నాడు. ఆత్రేయ ఆ లక్షణాలన్నీ ఆకళింపు చేసుకుని– 'నువ్వు చేసిన తప్పులు ఇవీ' అని ఆ మిత్రుడికి అతని తప్పుల్ని కందపద్యంలోనే రాసి చూపించాడు.

ఇది తెలుసుకున్న ఆత్రేయ మేనమామ "ఒరే...నువ్వు స్కూల్ ఫైనల్ పాసైతే నీకు సైకిల్, రిస్ట్‌వాచీ కొనిస్తాను" అన్నాడు. అంతే..!వెంటనే మిత్రుల దగ్గరికెళ్ళి పాఠ్య పుస్తకాలన్నీ కాపీ చేశారు ఆత్రేయ. అలా రాస్తుండగానే సగం పాఠాలు ఆయనకి కంఠోపాఠంగా వచ్చేశాయి. స్కూల్ ఫైనల్ పాసై మేనమామ ఇచ్చిన రిస్ట్‌వాచీ పెట్టుకుని సైకిలెక్కి ఊరంతా గర్వంగా తిరిగారు.

అయినా సరే "నాలెను వేరే ఉంది" అని ఎప్పుడూ అనుకునేవాడు మనసులో. ఒకసారి రాజన్ అనే మిత్రుడి సాయంతో ఇంట్లోని వెండిగ్లాసు దొంగిలించి మద్రాసు బండెక్కాడు.

అక్కడ పడరాని అగచాట్లు పడ్డాడు. సబ్బులు అమ్మేవాడు. ఉన్ననాడు భోజనం. లేనినాడు కుళాయి నీళ్ళు. రాత్రిళ్ళు మద్రాసులోని మన్రో విగ్రహం దగ్గర పడుకునేవాడు. ఓసారి ఓ పావలా ఎక్కువ ఉందనిపిస్తే ఓ నోట్‌బుక్ కొని వీధిదీపం కింద కూర్చొని 'గౌతమబుద్ధ' అనే నాటకం రాసి యాభై రూపాయలకు అమ్మాడు. ఆ రోజుల్లోనే సినీనటుడు రమణారెడ్డితో పరిచయం ఏర్పడింది. టిఫెనుకి, భోజనానికి పావలా, బేడా రమణారెడ్డే ఇచ్చేవాడు ఆత్రేయకి.

ఇలా ఉండగా 'తెనాలి రామకృష్ణ' సినిమాలో వేషం ఉంది వేస్తావా అని అన్నాడో పరిచయస్తుడు. సరేనని వెళ్ళి అక్కడ పడేసిన గుడ్డలు, బకెట్‌లో నేసుకోవలసిన రంగునీళ్ళు చూసి నచ్చక వెనక్కి వచ్చేశాడు.

ఆ తర్వాత 'షావుకారు' చిత్రంలో డైలాగులు రాయడానికి కుదిరాడు. కానీ ఆరోగ్యం సహకరించక ఆయనే ఒద్దనుకున్నాడు. కొన్నాళ్ళకి 'మనోహర' చిత్రంలో డైలాగ్ అసిస్టెంట్‌గా మాట సాయం చేశాడు. ఎట్టకేలకి 'దీక్ష' చిత్రంలో 'పోరాబాబు పో' పాట రాసే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ఇక ఆయన చేతికి విశ్రాంతే లేకుండా పోయింది.

కొన్ని వందల, వేల పాటలు, మాటలు రాసిన ఆత్రేయ దర్శకుడిగా 'వాగ్దానం' చిత్రానికి దర్శకత్వం వహించాడు. నటుడిగా 'కోడెనాగు' చిత్రంలో నటించాడు. ఆత్రేయ మంచి హ్యూమనిస్టే కాదు, చక్కని హ్యూమరిస్ట్ కూడా!

ఓసారి ఓ సినిమా హాల్లోంచి బైటికి వస్తున్న ఆత్రేయను చూసి ఆశ్చర్యపోతూ 'ఆత్రేయగారూ మీరు సినిమా చూశారా?'

అని అడిగాడో పాత్రికేయ మిత్రుడు. అంత చెత్త సినిమా అది. దానికి ఆత్రేయ 'లేదు నాయనా.. భరించా' అన్నాడు తడుముకోకుండా.

మరోసారి ఆత్రేయగారు తన అడ్రసు ఇంకో పాత్రికేయ మిత్రుడికి రాసి ఇచ్చేరు. అది చూసి అతను "అరె... ఇది నటీ లగారు ఉండే వీధే కదండీ.. ఆవిడ మీ ఇంటికి దగ్గరేనా?" అని అడిగాడు. "అవును.. ఇది వరకు ఆవిడ మా పక్కింటి అమ్మాయి, ఇప్పుడు ఎదురింటి అమ్మాయి" జవాబిచ్చారు ఆత్రేయ చమత్కారంగా.

"అంటే.. ఆవిడ మారేరా... మీరు మారేరా?" తిరిగి ప్రశ్నించాడు మిత్రుడు.

"మారేదెప్పుడూ ఆడవాళ్ళే... ఊ...ఊ...ఊ మ్మగవాళ్ళు మారరు" అని అన్నాడు ఆత్రేయ అక్కినేని నాగేశ్వరరావుగారిని ఇమిటేట్ చేస్తూ.

ఆత్రేయ అంటే చంద్రుడు అని అర్థం. అది తెలియని ఒకాయన 'ఆత్రేయ అంటే ఏమిటండీ?' అని అడిగాడు. దానికి ఆత్రేయ సమాధానం– 'రాత్రేయుడు'

ఆత్రేయ 'వాగ్దానం' చిత్రాన్ని డైరెక్ట్ చేసే రోజుల్లో ఈసారి సెట్‌లో అక్కినేని నాగేశ్వరరావుగారితో సహా అందరూ రెడీ అయి కూర్చున్నారు. ఆత్రేయగారు మాత్రం ఎక్కడా అయిపులేరు. ఆఖరికి అక్కినేని అటూ ఇటూ తిరిగి ఆత్రేయని పట్టుకున్నారు. ఎవరికీ కనిపించకుండా ఓ మూల కూర్చుని అప్పుడు చిత్రీకరించవలసిన డైలాగులు రాసేసుకుంటున్నాడాయన.

"ఏంటండీ ఇది... ఏంటీ పని?" అని మందలించారు అక్కినేని.

"అదికాదు నాగేశ్వరరావుగారూ... అందరికీ లేటుగా ఇచ్చి నా సినిమాకి నేను ముందుగా డైలాగులు రాసేసుకుంటే 'స్వార్థం' అని ప్రొడ్యూసర్లు తిట్టుకోరూ... ఆ పార్షియాలిటీ లేకుండా జాగ్రత్త పడుతున్నానండీ" అన్నాడాయన వస్తున్న నవ్వుని అదుపుచేసి సీరియస్‌నెస్ మొహం మీదకు తెచ్చేసుకుంటూ.

ఆత్రేయగారు రాసుకునే టైము తెల్లవారు జామున మూడు లేక నాలుగు గంటలకి. రాసిన వాటిని తెలుగులో టైపు చెయ్య డానికి ఓ అసిస్టెంట్‌ని పెట్టుకున్నాడు. ఈయన రాసి పంపిస్తూనే ఉన్నాడు. పక్క గదిలోంచి టైపు శబ్దం అస్సలు వినిపించడం లేదు.

'ఏం టైపు చేస్తున్నావ్?' అరిచారు ఆత్రేయ

'సీన్లండీ' అన్నాడతను ఉలిక్కిపడి లేచి.

'అదే ఏ సీన్లో అని..? అసలు శబ్దమే వినిపించడం లేదు'

'సైలెంట్ సీన్లండీ' అన్నాడా అసిస్టెంట్ బహు చమత్కారంగా.

ఆత్రేయతోటి సాంగత్య వైభవం అంతటిది మరి.

ఆత్రేయ రాయకుండా ప్రొడ్యూసర్లని, రాసి ప్రేక్షకులని ఏడిపిస్తారని ఓ సినీ సూక్తి. దాని గురించి ఆయనతో ప్రస్తావిస్తే "రాస్తూ నేనెంత ఏడుస్తానో ఎవడికి తెలుసు" అంటుండేవారు ఛలోక్తిగా.

అలాగే "మీరు మనసు మీదనే ఎక్కువ రాస్తారెందుకండీ?" అని అడిగితే 'మనసు మీద మనసుపడ్డా నాయనా' అంటుండేవారు నర్మగర్భంగా.

చివర్న చెప్పుకోవలసింది, కళ్ళను చెమ్మగిల్లేట్టు, మనసును గిల్లేట్టు చేసే ఓ జోకు ఆయనది ఉంది.

"నాకూ, చావుకి అస్సలు పడదు. నేనున్న దగ్గరికి అది రాదు. అదొస్తే నేనుండను" అదీ ఆత్రేయంటే!

ఆత్రేయ జీవకవి. మనిషి మనసులో మమత చావనంత వరకూ అనుక్షణం ఓ అనుభూతిగా ఆయన పుడుతూనే ఉంటాడు. అందుకే ఆత్రేయ స్మరణీయుడు, తెలుగు పాటలో భావం ఉన్నంత వరకు స్వరస్మరణీయుడు, తెలుగు తెర మీద తెలుగుదనం ఉన్నంత వరకూ తెరస్మరణీయుడు.

—రాజా

(రేపు -- 25 పేజీ తరువాయి)

చేశాడు. నిన్నలా పోషించడానికి ఎంత డబ్బయిందో? అదంతా రిక్షాలాగి సంపాదించిన డబ్బు. రక్తం పిండి. కడుపు కాల్చుకుని పోగుచేసిన డబ్బు.

చందూ!.... నీ ఉత్తరం చూశాను. ఆ ఉత్తరమే రాకపోతే నీకీ విషయాలు ఎన్నడూ చెప్పేదాన్ని కాదు. ఈ విషయాలు తెలిశాక నువ్వు నన్ను నీ తల్లిలా చూడలేవు. ఆ సంగతి తెలుసు. ఆ గుండెకోత తెలుసు. అది అనుభవించిన వాళ్ళకే అర్థమవుతుంది. చందూ! అయినా చెప్పాను.

చదువు మానేస్తానని కదూ వ్రాశావు?

చిన్ననాటి వాడు కనక నువ్వు రాజుల్ని మరిచిపోయావు. కానీ నేనెలా మరిచి పోతాను?

ఒరేయ్, నీ చిన్నప్పుడు రాజులు కలలు కని, రంగులతో గీసిన చిత్రం ఆ రేపు.... ఈ రోజున వచ్చిందిరా. దానికోసమే తన రోజులెన్నో పోగొట్టు కున్నాడురా రాజులు. చందూ, నీ ఆవేశం నాకు అర్థం కాలేదనుకోకు. అక్కడ జనాన్ని బాధలు పెడుతున్నారని, ఇక్కడ నువ్వు అల్లర్లు లేవతీద్దామను కుంటున్నావా? అక్కడ తెలంగాణాలో నలిగిపోతున్నది ఆంధ్రులు మాత్రమే కాదురా. వాళ్ళూ వీళ్ళూ అనకుండా సామాన్య జనం అందరూ దుమ్మైపోయార్రా!

ఇప్పుడు ఆంధ్రా విడిపోవాలని మీరంతా అక్కడ గొడవ మొదలు పెడితే మరికొందరు దురదృష్టవంతులు నాశనమై పోతారు.

నువ్వన్నది నిజమే. చందూ! దరిద్రం, అజ్ఞానం నగ్నంగా సంచరిస్తున్నాయి మన దేశంలో.

కానీ అల్లర్లూ హాహాకారాలు చేస్తే బాగుపడే దెవరు?

ఓ మనిషిని పేదరికంలోంచి లేవదియ్యాలంటే ఒక రోజుతో అయిపోతుందనుకుంటున్నావా? ఓ రాష్ట్రం ఒకటి వేరే సంపాదిస్తే సౌభాగ్యం మనని వెతుక్కుంటూ వస్తుందనుకుంటున్నావా? ఆవేశంతో అరిస్తే దరిద్రుడి ఆకలి తీరుతుం దనుకునేంత వెర్రివాడివా నువ్వు?

ఒక చిన్న కథ చెప్పనా, చందూ?

వెనకటి కొక రాజ్యం ఉండేది. ఆ రాజ్యాని కో రాజుగారు. ఆ రాజ్యంలో ఓ చీమల పుట్టలో ఉన్న చీమల్లో ఓ చీమకి ఓ రోజున ఓ బెల్లం ముద్ద కనపడింది. ఆ సంగతి అది పుట్టలోకి వచ్చి చెప్పింది. ఆ పుట్టలో రెండు వర్గాల చీమలున్నాయి. ఒక వర్గం పేరు ఉద్రేక వాదులు. మరో వర్గం పేరు శాంత వాదులు. వీళ్ళనే అభివృద్ధి వాదులని కూడా అనేవారు.

ఆ బెల్లం ముద్దని కొద్ది కొద్దిగా మన పుట్టకి తెచ్చుకుందాం అన్నారు శాంత వాదులు.

"కాదు. మనమే ఆ భవనాన్ని ఆక్రమించుకుందాం, అందులో ఉన్న జనాన్ని బయటికి తరిమి" అన్నాయి ఉద్రేక వాదులు.

ఉద్రేక వాదుల మాటే నెగ్గింది. కోట్ల కొలది ఉద్రేక వాదులు ఆ బెల్లం ముద్ద ఉన్న ఇంటిమీదకి దాడి చేశారు. ఇల్లంతా అయిదంగుళాల మందాన ఎక్కడ చూసినా చీమలే. చీమల సముద్రంలా ఉందది. ఆ ఇంట్లో మనుషులు ఆ చీమల్ని చంపేందుకు ప్రయత్నించి విఫలులయ్యారు. ఇంట్లో ఉండడం కష్టం అయిపోయింది వాళ్ళకి. ఇల్లు వదలి బయటికి వెళ్ళారు. గుండెలు చరుచుకున్నాయి చీమలు.

మరునాడు రాజుగారి మనుషులు వచ్చారు. గంగాళాలతో ఉడుకు నీళ్ళు తెచ్చి ఇంటి నిండా పోశారు. ఆ నీళ్ళలో ఉడికిపోయి, ఒక్క చీమ లేకుండా అన్నీ చచ్చిపోయాయి.

అంతేకాదు, రాజుగారి మనుషులు ఆ చుట్టుపట్ల ఉన్న చీమల పుట్టల్ని ఒక్కటి విడవకుండా తగలబెట్టేశారు.

అది. చందూ. కథ.

ఆలోచించు. మన రాజులు ఎదురు చూసిన రేపు దూరంలో లేదు.

ఆ రేపు చూడదలుచుకున్నావో, లేదో నీ ఇష్టం.

నా మాటకు నువ్వు విలువ ఇస్తావనే ఆశిస్తాను.

నీలాంటి వాళ్ళ రేపే ఈ దేశానికి రేపు....

ఉత్తరం పూర్తి చేసి, కాగితాలు మడిచి కవర్లో పెట్టి, లైటార్పి పడుకుంది సులోచన.

ఈ ఉత్తరం అందుకున్న సమయంలో శ్రీరామ్‌చంద్ జబ్బకు బుల్లెట్ దెబ్బ తగిలినందువల్ల హాస్పిటల్ బెడ్డుమీద ఉన్నాడు....

(ఈ కథ సీయస్సీ మురళి గారి 'వర్షంలో మనిషి' కథాసంపుటి నుండి రచయిత సౌజన్యంతో పునర్ముద్రింపబడినది.............................. కి.ర )

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# ప్రవాసాంధ్ర కానుక ఈ నవరంగ మాలిక (గేయము)

చేయెత్తి జైకొట్టు తెలుగోడా
గళమెత్తి పూరించు మామంచివాడ
జగమెరిగినవాడ చావగలవాడ
బిక్కుబిక్కున దిక్కులు చూడంగనేల.

ఒంటరి వాడవని ఊహించకోయి
విషాద యోగంబు అంటనీకోయి
సంశయంబులనెల్ల సడలింపవోయి
పడమటి సంధ్యారాగము అల్లనదె నీదోయి.

భరతమాత నీకు కొండంత పెట్టు
నూరుకోట్ల మంది నీ అండ నుండ
గోదారి కృష్ణమ్మ నీమదిలో నుండ
నీమంచి నీకెపుడు శ్రీరామ రక్ష.

నీ విద్య నీ వినయము నీకెపుడు కాపు
నీవు నేర్చిన సైన్సు నీదు యంబి బియస్సు
విషాఖ తిరుపతి హైద్రాబాదు దోయి
లేదోయి తిరుగు దానికి జగమెల్లెడల.

తెల్లదొర తనము పోయింది, దాని హద్దులు కూలె
టాగూరు-గాంధీ యుగము ఉవ్వెత్తు పొంగగా
వివేకనంద, జహ్వారు చీకటిని తోలేరు, బాటను
వేసేరు
తమసోమా జ్యోతిర్గమయంచు పదండి పైపైకి.

నాలుగు గోడల నడుమ నలిగినది చాలు
పరపాలనా సంకెళ్ళు పది శతాబ్దాలు
రానే రానే వచ్చె ఇరువదిపై నొక్కటి
వేగ వేగా తెచ్చె అమృత కిరణాలు.

చూడంగ చూడంగ భూగోళమంతయు చిన్న
ఏరిండియా డేల్టా విమాన మెంతయును మిన్న
బెజవాడ విశాఖ దూరాలు కాదోయి
ఇంటర్ నెట్టు లోన క్షణాలలో కదోయి.

ష్లషింగు గణపతి పగడాలకాంతి
హూస్టను మీనాక్షి ఇంతి పూబంతి
పిట్సుపురి నెలపైన శ్రీనివాసుండు
సుఖ శాంతుల నిచ్చు పాతాళఖండంబు.

టాకోబెల్ పిజాహట్ ఇక తప్పవోయి
మిసిసిపి మసాలా కావకాయ గోంగూర
జతకల్పవోయి
తెలుగు దడ్డకు నీవు వారధివి గదన్న
ప్రవాసాంధ్రకానుక ఈ నవరంగ మాలిక.

- పులవర్తి రామారాయకవి,
**Iselin, NJ**

(కీర్తిశేషులు రాయప్రోలు సుబ్బారావుగారి
స్మృత్యాంజలితో )


## COSMIC GRANITE & MARBLE INC.

145 Division Street, Elizabeth NJ 07201
*Tel:* (908) 289 5005 *Fax:* (908) 289 5006
*Toll Free:* 1-866- 9 COSMIC; *Website*: www.cosmicgranite.com

***!! BUY DIRECT FROM IMPORTER/ WHOLESALER FOR SUBSTANTIAL SAVINGS !!***

**VARIOUS SIZES OF TILES AND SLABS AVAILABLE IN STOCK**
***Granite *Marble *Travertine *Slate**
***Limestone *Tumbled Marble *Onyx**
***Ceramic *Porcelain**

Kitchens, Baths, Fireplaces, Countertops,Wall Panels & Tables
*Residential & Commercial projects undertaken*

***Visit our conveniently located showroom / warehouse***
*Open Monday thru Friday; Call for Saturday appointments*

# మెఱుపులు: "నూనె"మయం

-వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

"హు, నూనె మొగము" అనే చలోక్తి ఒకటి వినేవాళ్ళము (నా)చిన్నతనంలో. కేవలం "జిడ్డు" అన్న వ్యంగ్యం మాత్రమే కాదు. మఱి, నెయ్యికూడ జిడ్డేగదా, అలా అనరేం! "నూనె" కు ఒకవిధమైన చిన్నతనం ఆపాదించబడేది. పథ్యం గమనిస్తున్నవారు, ముసలివారు నూనె తిరగమూతకన్న నెయ్యి తిరగమూత శ్రేయస్కరమని తలచేవారు. ఈనాటి కొలెస్టరాల్ విజ్ఞానం ఆనాడు అంతగా వ్యాప్తి చెందలేదుగదా.

నూనె, నిజానికి, తక్కువదికాదు. నేటి పరిస్థితులలో దానికివున్న ప్రాముఖ్యం- అనేకరంగాలలో-ఇంతో అంతో కాదు. దీనికి ఇంగ్లీషులో పదం "ఆయిల్"- పెట్రోల్ మొదలయిన పదార్థాలు కూడ ఈ పద-అర్థంలోకి వస్తాయి.

రానురాను అన్ని దేశాలలోను "నూనె"కు ఆర్థికంగా, రాజకీయంగా కేంద్రస్థానం లభించింది; కొన్నింటిలో అతివిశిష్టంగాను, క్లిష్టంగాను. ఇక్కడ మనం నివసిస్తున్న అమెరికా నేపథ్యంలో ఈ విషయం చర్చించుదాము. ఇక్కడి సమస్యను మూడు ఉపశీర్షికలక్రింద పరిశీలించవచ్చును. ఆవిధంగా ఒక సమగ్రమైన అవగాహన యేర్పడుతుంది.

ఒకటి: లభ్యత. దేశానికి కావలసిన పరిమాణంలో ఎంతభాగం దేశంలో లభ్యం అవుతున్నది అన్నది మొదటి అంశం. ఇదితగ్గినకొలది సమస్యయొక్క క్లిష్టత ఎక్కువ అవుతుంది. అమెరికాలో ప్రతిరోజు వినియోగమయ్యే నూనెలో అరువది శాతము మిగతదేశాలనుండి దిగుమతి చేసుకోవలసివస్తున్నది. పదియేండ్ల వెనుక ఈశాతము 47. అనగా దినదినము విదేశ-సరఫరాలమీద ఆధారపడటం వృద్ధి అవుతున్నదన్నమాట. ఇది మూడువిధాల అపాయకరం. (ఒకటి)ఇంత అత్యవసరం అయిన వస్తువు ఇతరుల దయమీద ఆధారపడి ఉండటం ప్రశంసనీయమైన పరిస్థితికాదు. (రెండు)దిగుమతులు పెరిగినకొలది-వాటితోపాటు ఎగుమతులు పెరగకుండా-విదేశవ్యాపారతులనంలో (balance of payments) ఇబ్బందులు ఏర్పడతాయి. కేవలం విశ్లేషణాత్మకంగా చెప్పవలెనంటే, ఈ తులనం అతి-అవాంఛనీయంగా పరిణమిస్తే, డాలరువిలువ పడిపోతుందికూడ. (మూడు)ఈ దిగుమతి ఏ దేశాలనుండి వస్తుంది అన్న ప్రశ్న రేకెత్తుతుంది. డబ్బు ఎవరికి చేదు, ఎవరైనా మనకు అమ్ముతారు, అని అనుకొనటం కొంతవఱకే సమంజసం. ఇంతకుమించి, రాజకీయక్లిష్టతలు మొలకలెత్తుతాయి. ఈవిషయం వ్యాసం చివరిలో పరికించుదాము.

సరే, దేశంలోనే ఉత్పత్తి పెంచకూడదా-ఇంత పెద్దదేశం- అన్న ఊహ బయలుదేరుతుంది, సహజంగా; ఇది బయలుదేరిందికూడ. ఆర్కిటిక్‌ప్రాంతంలో ఉన్న నూనెనిధులను లేవనెత్తితే, అంటే ఆపనికి తగిన పెట్టుబడులుపెడితే, దేశంలోని నూనె సరఫరా ఎక్కువకాగలదు. నిజమే. అయితే, ఈ ఉపాయం అనుకున్నంత ఫలవంతం కాదు; సమస్యను తీర్చేటంత విపులము కాదు. ప్రపంచంలోని మొత్తం నూనె వినియోగంలో సుమారు నాలుగవవంతు అమెరికాలో తటస్థమవుతున్నది, కాని ప్రపంచంలోని మొత్తం నూనె నిధులలో సుమారు మూడు శాతము మాత్రమే ఇక్కడ ఉన్నాయని అంచనాలు వేయబడినాయి.

ఇంతేకాదు, కొందరు తలపోసిన యీవిధమైన ఉత్పత్తివృద్ధి ఆర్కిటిక్ నేషనల్ వైల్డులైఫు రెఫ్యూజ్ ప్రాంతంలో జరుగవలసిఉంటుంది. భౌతికంగా దానలాభం-నూనెరూపేణ-ఎలాఉన్నా, పర్యావరణదృష్ట్యా యిది అంత సమర్థనీయంకాదు. ఈ విషయం అమెరికాలోని రాజకీయపక్షాల అవిరళస్పర్ధలకు త్రోవతీసిందికూడ. ఒక (చిన్న) లాభం వాంఛించి, ఒక (పెద్ద) నష్టం ఆహ్వానించుకొనుట మంచిదా?

రెండు: వినియోగము. మఱి ఆచరణయోగ్యమైన విధానం అగమ్యమేనా? కాదు. అయితే, కొంతగా కళ్ళకు తగిన అద్దాలు తగిలించుకొని ఆలోకించవలసియుంటుంది. ఇది అంత బ్రహ్మాండమా, మనం ఎన్నిరకాల అద్దాలు-ఎండకు దగినవి, డ్రైవింగుకు వగైరా-వాడటంలేదు? నిజమే. కాని యీ అద్దాల తీరువేఱు, వినండి.

మనం- అంటే కారు నడిపేవారు-మన కారు ఉపయోగం అలవాట్లు మార్చుకోవాలి. డబ్బు ఉన్నదిగదా, యీమాత్రం "నూనె" పోయించుకోలేమా అన్న ధీమా ప్రధానం కాదు. నూనె వినియోగం తగ్గగల మార్గాలలో మన గమన కార్యక్రమాలు సరిదిద్దుకోవాలి. అంటే, నూనె ఖర్చు అవుతుందని ఆఫీసుకు వెళ్ళటం మానండి అని కాదు సూచన. ఒకసారి పాలపాకెటుకోసము, అరగంటలో బ్రెడ్డుకోసము కారు ట్రిప్పులు వేయటంకన్న వీలయినంతవఱకు ఇలాటి గమన-అవసరాలు, కార్యక్రమాలు ఆర్థికతాదృష్టిలో మార్చుకోవాలి. ఇంతేకాదు, ఒక్కరే కారులో ఊరేగుతూవెళ్ళేకన్న వీలయినంతవఱకు యిద్దఱుముగ్గురు సాముదాయికంగా (ఆఫీసుకు) వెడుతూ ఉండటం శ్రేయస్కరం. "ఆ, నేను మఱొక పదినిమిషాలదాక సిద్ధంకాను" అని అనుకొనే దృష్టి మార్చుకోవాలి.

ఇక కార్లు నిర్మించేవారు నూనె వినియోగం తగ్గించగల సాంకేతిక విధానాలు అవలంబించాలి. ఈవిధంగా కార్లతీరులో సాంకేతికసామర్థ్యం ఎక్కువ అయితే, ఇప్పటి తిరుగుడే ఇప్పటికన్న తక్కువ నూనె వినియోగంతో నిలుపుకోవచ్చును. గ్యాలన్‌కు 40మైళ్ళు ఆదర్శంగా పెట్టుకుని పనిచేస్తే, ఇరవైయేళ్ళలో రోజుకు 2.5మిలియన్ బారెల్స్ నూనె వినియోగంలో ఆదా కనిపిస్తుంది. ఇలాంటి చిన్నిచిన్ని ఆదాలు ప్రతివ్యక్తిపరంగాను చులకనగా కనపడినా, అందఱు వ్యక్తుల వినియోగములు కలిపితే దేశానికి ఎంతో ప్రయోజనంగదా! ఈవిధమైన "ఎఫిషెన్సీ" పెంపకంచేసే ఉత్పత్తి పరిణామాలకోసం తగురీతిని ప్రభుత్వం ప్రోత్సాహం, అవసరమయి ధనసహాయము (సబ్సిడీ) చేయాలి.

మఱొక విషయం, సాధారణంగా పెక్కురు మఱచిపోయేది. ఆటోమొబైల్‌కు తాళికట్టుకున్న అమెరికన్లకు మిగత రవాణామార్గాలు

ఉన్నాయి అని సులభంగా తోచదు. రైల్వేలు ప్రధానమైనవి. వాటిలో పెట్టుబడి ఎన్నడో పెట్టబడియే ఉంది; వాటి వినియోగ శాతం హెచ్చుచేస్తే, వాటి విద్యుత్-రవాణామార్గాన్ని ప్రోత్సహిస్తే ఎంతలాభం! "అబ్బ", "బోర్", ఆ రైలుమీద ఎవరుపోతారు, ఠపీమని కారులో నాయిష్టంవచ్చినట్లు గెంతవచ్చును" అన్న దృక్పథం ఉన్నన్నాళ్ళు ఈ సలహా రుచించదు. మిగతదేశాలతో పోల్చుకుంటే తెలుస్తుంది, పబ్లిక్‌రవాణాను మనం ఎంత తక్కువగా ఆదరిస్తున్నామో. లండన్‌లో చూడండి, ఇంగ్లండు మొత్తంమీద చూడండి, స్విట్జర్లాండులో అధ్యక్షుడే పబ్లిక్‌రవాణామీద ప్రయాణం చేస్తాడట. సరే, మిగత యూరప్‌లో ఎక్కువభాగం, రష్యా, ఇండియా, ఇతర అభివృద్ధిచెందుతున్న దేశాలు-అన్నింటిలోను పబ్లిక్‌రవాణా-రైల్వే, ప్రధానంగా-స్థానం కళ్ళకు కట్టుతుంది.

రవాణాగమనం ఆర్థికదృష్ట్యా అల్పవ్యయసాధ్యంగా ఉండవలెనన్న దృక్పథం అమెరికన్ ప్రజ ఇంకా అవలంబించవలసిన పరిణామాలలో ఒకటి. ఒకవిధంగా చూస్తే-ఇది యీ వ్యాసపరిధికి చాల దూరంగా పోవటం అవుతుంది- ఆర్థికవ్యయస్వల్పత, దుబారాతగ్గించుకొనటం అన్నవి డబ్బు సంపాదించవలెనన్నంత గట్టిగా మనస్సుకు తట్టవు అని చెప్పాలి. నాకు అనుక్షణం గుర్తువస్తుంది, నేను మొదటలో (1963) అమెరికా వచ్చినప్పుడు నామిత్రుడొకడు సుప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్త (ఎ.సి.హార్బర్గర్) ఒకనాడు నవ్వుతూ అన్నాడు, "గమనించావా, మా దుబారా ఆర్థికములు (economics of waste)?"

మూడు: ఇక "నూనె" కు సంబంధించిన తుది అంశం- కాని ప్రాముఖ్యంలో ఈనాడు ప్రధానస్థానం గడించింది- దాని రాజకీయ స్థితిగతులు. అమెరికాలో కావలసినదానికన్న చాలతక్కువగా నూనె ఉన్నదని పైన గమనించాముగదా. ఇది ఎక్కువగా (మిడిల్‌యీస్ట్‌లో) మధ్యప్రాచ్యంలో ఉంది, అనగా సౌదీ అరేబియా, కువయిత్ మొదలగు దేశాలలో రష్యాకూడ ఒక ప్రధాన ఉత్పాదనదారు. నూనె ఎగుమతి దేశాలు (ఓపెక్) ఒక ముఠాగా చేరి మధ్య మధ్య ఎంత ఉత్పాదన చేయాలి అని నిర్ణయిస్తూ ఉంటారు. వారు అది తగ్గించినప్పుడు ధర హెచ్చుతుంది. అలా వారు చేయకుండా వారిని నయానో భయానో అడుగుదూరం మించకుండా ఉంచవలసిన అవసరం ఉంది అమెరికాకు - చాలా పెద్ద దిగుమతిదారుకు! ఈ కారణంగా అమెరికాయొక్క ప్రాచ్య - రాజకీయవిధానాలు ''నూనె" మయంగా ఉండవలసివస్తుంది. ఆ దేశాలలోని మానవీయత, పరిస్థితులు ఎలా ఉంటే మనకేంగా, వారి నూనె మనకు ప్రధానం, అన్నట్లు ఇక్కడి విదేశ రాజకీయవిధానాలు ప్రపంచించబడుతూ ఉంటాయి. బ్రహ్మదేవుడి సృష్టి రహస్యాలలో ఇదొక్కటి అన్నట్లు ఎక్కువగా నూనెవిధులు మధ్యప్రాచ్య-ముస్లిం దేశాలలో ఉన్నాయి. లిబియా మఱొక స్థానం; నైజీరియా ఒకటి. ఈ విధంగా అమెరికన్ విదేశ రాజ్యాంగవిధానము నూనె-ప్రభావితం కాక తప్పదు. ఎందుకంటే ఇక్కడ స్వయంసమృద్ధిలేదు కనుక. పైగా ఇజ్రేల్ అమెరికాకు స్నేహ ప్రదేశమని అందఱు ఎఱిగిన విషయమే. ఇజ్రేల్‌కు పాలస్టీన్‌కు పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది, యీనాటికీ.

ఈ విధంగా అమెరికన్ విదేశ రాజకీయ దృక్పథంమీద నూనె ఎక్కువ ప్రభావం చూపుతున్నది. చూశారా, నూనె యొక్క చిన్నతనం సూచించే చిన్ననాటి ఛలోక్తి యీనాటికి యెంత విరుద్ధవైవారిత్యం దాల్చిందో! అంతా ''నూనె మయం", ఈ జగమంతా ''నూనెమయం" ......... ✪

## HAPPY NEW YEAR

Happy New Year, Happy New Year
A chorus from all, far and near.
Happy New Year, Happy New Year
A new life, a new age, a new voice to hear.

Six to Sixteen to Sixty One
Smiling faces in everyone.
The New Year's Eve awaiting fun
At the stroke of midnight, a delightful one.

A moment of happiness in its own right
Greetings, wishes and gifts, heavy and light.
Children with balloons, tinted with light
Young and old at parties, festive and bright.

The sprinkling of Champagne, a watery hue
Amid the colors brings in a sight to view.
Laughter, merriment and promises anew
And a heart as pure as the morning dew.

Happy New Year, Happy New Year
A chorus from all, far and near.
Happy New Year, Happy New Year
A new life, a new age, a new voice to hear.

**- Bulusu Lakshman**
**Edison, NJ**


NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

# SRI KRISHNA DEVA RAYALU

*- Prof. P.V. Arunachalam, Vice-Chancellor, Dravidian University*

As one of the most distinguished sons of Andhras, Sri Krishna Deva Rayalu was an epoch making emperor who lived during the later part of fifteenth century and the first quarter of the sixteenth century. It is generally agreed that Sri Krishna Deva Rayalu was born around 1485 and is supposed to have died in the year 1530. Thus span of life was just 45 years only.

Thuluva Narasa Nayak had two sons. Narasa Nayak was army chief of Saluva Narasimha Rayalu. After Saluva Narasimha Raya's death, his elder son ascended the throne. Palace intrigues and political developments lead to capture of power by Thuluva Narasa Nayak. Later in the year 1503, his elder son Veera Narasimha Rayalu became the king and he died in the year 1509 resulting in the coronation of his brother Sri Krishna Deva Rayalu as the king. It is learnt that Sri Krishna Deva Rayalu ruled for 21 years.

The earlier period of his rule was fully occupied by continuous warfare. Sri Krishna Deva Rayalu was a great warrior, an intellectual and a wonderful strategist who did heroic deeds, which merit the admiration and awe not only from his contemporaries but from posterity too. His heroic adventures and political acumen resulted in building up an empire in South India comprising areas of the present Andhra Pradesh, Karnataka, Tamil Nadu and Orissa. The muslims who were slowly humbling down the native rulers were spreading their tentacles when Sri Krishna Deva Rayalu took charge of Vijayanagara kingdom. By his valor and heroic deeds Sri Krishnadevaraya won over the ruler of small kingdoms of not only native rulers but also of the enterprising Muslim settler rulers in the neighborhood. Slowly and steadily he built up the Vijayanagara Empire, which was then the biggest one in the South of India. Sri Krishna Deva Rayalu did not dare to wage a war on Sinhala land.

As he rose to the position of a great Emperor, poets started showering titles on him. He was hailed as Sriman Maha Rajadhiraja, Rajaparameshwara, Mururayaraganda, Purva Dakshina Samudhradheeswara, Sahitee Samarangana Sarwabhouma, Yavana Rajya Sthapancharya and so on.

After establishing the Empire, Sri Krishna Deva Rayalu brought peace and prosperity to his land. He constructed in Hampi, the great conference hall named as Bhuvana Vijayam. This was the venue for rich literary and cultural activities.

Sri Krishna Deva Rayalu besides being an extremely powerful warrior and a legendary figure in statecraft was an exceptionally good man of letters and a promoter of fine arts. He was a great scholar in several languages like Sanskrit, Telugu, Kannada, Tamil and so on. We are informed that Sri Krishna Deva Rayalu composed several Sanskrit Kavyas like Madalsa Charithara, Sathyavadhu Pranayam, Sakala Katha Sara Sangraham, Jnana Chintamani and Rasamanjari. He also authored a Sanskrit drama by name Jambavati Parinayam. Unfortunately all these works are lost to the posterity. The only work of his, a magnum opus which the Telugus are lucky to have is the famous Amukta Malyada, the marvelous stories of Andal, depicted as Sri Godadevi, daughter of Vishnu Chitta, the perialwar.

The five Telugu mahakavyas that were produced under the illustrious patronage of Sri Krishna Deva Rayalu are Manu Charitra by Allasani Peddana, Parijathapaharanam by Nandi Thimmana. Panduranga Mahatyam by Tenali Ramakrishna, Vasucharitra by Bhattumurthy, Kalapoornodayam of Pingali Suranna. These are the trendsetters for the later day poets in the composition of original works. Till the time of Sri Krishna Deva Rayalu, almost all the works in Telugu were only the translations from Sanskrit. We all know that Sri Mahabharatam, Sri Madbhagavatam and Sri Madramayanam were the Telugu versions of the popular Sanskrit originals. This trend changed only during Sri Krishna Deva Rayalu time. Poets started thinking of writing original works. This is a giant step forward made under the patronage of Sri Krishna Deva Rayalu.

Another special feature of Sri Krishna Deva Rayalu's patronage of Telugu literature is the promotion of group of eight eminent poets called Ashta diggajas. They were Allasani Peddana, Nandi Thimmana, Dhurjati, Ayyalaraju Rama Bhadrugu, Madayagari Mallana, Tenali Ramakrishna, Bhattumurthy, Pingali Surana. Besides these, several equally great poets like Kandukuri Rudraiah, Sarangu Thimmayya, Samkusala Nrusimha Kavi and other great poets of Tamil and Kannada adorned the Bhuvana Vijayam plaza.

In the history of India
We find several rulers, but very few
Were like Sri Krishnadevaraya
We find many a warrior, but rarely one
Like Sri Krishnadevaraya
We find several poets and king poets
But none like Sri Krishnadevaraya who was
A poet of amongst emperors and
An emperor amongst poets

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



**What is ICPC?**

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

**Matrimonials.................................** **Dec'01/Jan '02**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

**New Procudures for Advertising in Matrimonials:**
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F01081333:** Telugu brahmin parents invite correspondence from MDs, Residents, MBA, Ph.Ds aged 34-38 yrs for their pretty, fair daughter doing internal medicine residency in Chicago area.

**F01081343**: Telugu brahmin parents invite correspondence from US raised professional men ( 28-32 yrs, at least 5'9" tall )f or their pretty augher, 27 years, 5' 4" tall, doing Ph.D. in Clinical Psychology, US Citizen, email: mchimata @aol.com

**F01081353**: Parents seek alliance for their daughter, 27 yrs, 5'5", US Citizen, working as a manager for a major consulting firm, from 28 - 33 yrs well educated professional south indian brahmins, preferabley US Citizen or permanent residents.

**F01081363**: Brother invites alliance for his sister - divorcee, 36, 5' 1", fair &b good looking, has a 7yr old son. Green Card holder, HR Manager for a computer firm - from well settled Telugu brahmin, 40-45 yrs. Call Venkat at (770) 448-6900 or email: krishnakella@usa.net .

**F01101372:** Looking for a well-educated Telugu speaking Vaishanvite/Brahmin boy for 26 yr old girl, 5'5", Kaushika Gothram and pusuing Master's degree Information Systems in USA.. email: madhu_vinjamur@yahoo.com.

**M01081063:** Enquiries invited from American Raised Working Brides for american raised MBA groom, 33 yrs, 5'3" tall. Brides living or close to Atlanta, GA, Phoenix, AZ or Dallas, TX need to reply. Parents speak Kannada/Telugu. The bride need not speak any Indian languages. Call evenings at (972) 458-7275.

**M01081073:** Seeking alliance by doctor parents for our son, doing fellowship, innocent issueless divorcee (no obligations, no children), good looking 5' 9 1/2" tall, 150 lbs, from US educated Telugu girls with professional degree, Aged 24-28 yrs. Please contact (440) 258-7741.

**M10101082:** Correpspondence invited from professional women for a Telugu Brahmin attorney, 34, 5'8", US citizen, physically fit and handsome, working for a major law firm in New York City. email: banlak@aol.com

తెలుగు జ్యోతి లో ప్రచురించబడే రచనల గురించి, షత్రిక గురించి మీ అభిప్రాయాల్ని, సలహాల్ని దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయండి.

**Editor, Telugu Jyoti**
**1 Woodlake Drive,**
**Pisacataway, NJ 08854**

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From____________To____________ **(New/Renewal)**
(Month/Year) (Month/Year)

MEMBER: ____________ ____________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: ____________ ____________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: ____________ ____________
(Dr./Mr./Mrs./Ms.) Maiden Last Name Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

____________ ____________

____________ ____________

ADDRESS: ________________________
Number Street Apartment No.

________________________
City State/Zipcode

PHONE: ____________ ____________
Home (Member) Office (Member)

____________ ____________
E-Mail Office Phone (Spouse)

OCCUPATION: ____________ ____________
Member Spouse

**I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.**
**(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

**SIGNATURE:** ____________ **DATE:** ____________

**MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year**
**CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL**

**Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820**

**Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.**

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:____________

Name:________________________

**New Adress**: Street:________________________

City, State, Zip:________________________

Phone & E -Mail:________________________

**Old Address**: Street:________________________

City, State, Zip:________________________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# S. V. Tech Inc.


**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**


- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:

  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

Personal Financial Advice offered in the area of:

1. Estate Planning

2. Asset Management

3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

Member ASTA American Society of Travel Agents

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@hotmail.com**
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative